



# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 316 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శనివారం 16 ఆగస్టు 2025 | పేజీలు : 12 | వెల : 2/-





## దేశానికి రక్షణగా..
# మిషన్ సుదర్శన్ చక్ర

- వచ్చే పదేళ్లలో దేశీయ సాంకేతికతతో అభివృద్ధి చేయనున్న ఈ వ్యవస్థ కీలక ప్రదేశాలను కాపాడనుంది
- ప్రతి పౌరుడు దీని కింద సురక్షితంగా ఉన్నట్లు భావిస్తారని ప్రధాని భరోసా
- ప్రస్తుత కాలంలో దేశంలోని కీలకమైన మౌలిక వసతులను ముప్పు నుంచి రక్షించాల్సిన అవసరం ఉంది
- దేశంలో సాంకేతికత అభివృద్ధి విదేశాలపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గిస్తోంది
- మహాభారతంలోని శ్రీ కృష్ణుడి స్ఫూర్తితో ఈ నిర్ణయం
- జీఎస్టీలో కొత్త తరం సంస్కరణలు.. త్వరలో మేడ్ ఇన్ ఇండియా చిప్‌లు

4లో

## కూటమి ప్రభుత్వానిది
# ఆల్‌టైం రికార్డు



- అభివృద్ధిలో మేటి.. సంక్షేమంలో సరిసాటి
- ఏడాది పాలనలో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాం
- స్వాతంత్ర్య దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- వచ్చే ఏడాదికి వంశధార, వెలిగొండ ప్రాజెక్టులు పూర్తి
- పోలవరం ప్రాజెక్టు పనుల్ని 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేస్తాం
- హంద్రీనీవా ప్రధాన కాలువ వెడల్పు పనులను వంద రోజుల్లో పూర్తి చేసి రికార్డు సృష్టించాం

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

'కూటమి ప్రభుత్వంలో సంక్షేమానికి సాటి లేదు. అభివృద్ధికి అడ్డులేదు. సుపరిపాలనకు పోటీ లేదు. ఇది రికార్డు. ఇదే ఆల్ టైం రికార్డు' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అభివర్ణించారు. వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని విధ్వంసం చేసిందని, ఏపీ బ్రాండ్‌ను సర్వనాశనం చేసిందని మండిపడ్డారు. తవ్వేకొద్దీ వాళ్లు చేసిన అప్పులు, అక్రమాలు బయటపడుతు న్నాయన్నారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన 79వ స్వాతంత్ర్య దినోత్సవంలో సీఎం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు. వివిధ ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శనను తిలకించారు. అనంతరం ప్రసంగించారు. బీసీ రిజర్వేషన్‌ను తిరిగి 34 శాతానికి పెంచడానికి కృషి స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 34 శాతానికి పెంచడానికి కృషి చేస్తున్నాం. ఎస్సీల సంక్షేమానికి గత బడ్జెట్‌లో రూ.20,281 కోట్లు కేటాయించాం. ఎస్సీ వర్గీకరణతో దశాబ్దాల ఆకాంక్ష నెరవేర్చాం. ఏజెన్సీ ప్రాంతాల్లో కొత్తగా ఐదు మల్టీస్పెషాలిటీ హాస్పిటళ్లు నిర్మిస్తున్నాం. రూ.వెయ్యి కోట్లతో రహదారుల నిర్మాణం చేపట్టాం. నిర్మాణం పూర్తయిన మూడు లక్షల ఇళ్లను త్వరలో లబ్ధిదారులకు అందజేస్తాం. వచ్చే ఏడాదికి వంశధార, వెలిగొండ ప్రాజెక్టులు పూర్తి పోలవరం ప్రాజెక్టు పనుల్ని 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేస్తాం. దీనికి - మిగతా2లో

## స్త్రీశక్తితో మహిళలకు
# ఆర్థిక స్వాతంత్ర్యం



- ఉచిత బస్సు పథకం ప్రారంభం
- అన్నగా కానుక ఇస్తున్నా
- సూపర్ సిక్స్ సూపర్ హిట్
- ముసుముందు బస్సుల్లో మహిళా డ్రైవర్లు
- 'ప్రతి మహిళ, యువతి ఉద్యోగాలకు రూపాయి ఖర్చులేకుండా బస్సుల్లో వెళ్లొచ్చు.
- ఉపాధి పనులకు, కూలిపనులకు వెళ్లేవారు ఉచితంగా ప్రయాణించవచ్చు'
- ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**


స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఉచిత బస్సు ప్రయాణ కార్యక్రమాన్ని ప్రారంభించి.. మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించామని సీఎం చంద్రబాబు చెప్పారు. ప్రతి ఆడబిడ్డ రాష్ట్రంలో ఏ ప్రాంతానికైనా స్వేచ్ఛగా వెళ్లే అధికారమిచ్చామన్నారు. సూపర్ సిక్స్ అని నాడు చెబితే నమ్మలేదని, ఈరోజు సూపర్‌హిట్ అయిందని గర్వంగా చెబుతున్నా అని పేర్కొన్నారు. 'ప్రతి మహిళ, యువతి ఉద్యోగాలకు రూపాయి ఖర్చులేకుండా బస్సుల్లో వెళ్లొచ్చు. ఉపాధి పనులకు, కూలిపనులకు వెళ్లేవారు ఉచితంగా ప్రయాణించవచ్చు' అని అన్నారు. సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌లు శుక్రవారం ఉండవల్లి నుంచి - మిగతా2లో



## హైకోర్టు కంటే సుప్రీంకోర్టు ఎక్కువ కాదు
# తక్కువ కాదు

- సుప్రీంకోర్టు, హైకోర్టు రాజ్యాంగ బద్ధమైన వ్యవస్థలు
- ఇవి రెండూ ఒకదానికొకటి ఎక్కువ కాదు, తక్కువ కాదు
- స్పష్టం చేసిన సీజేఐ బీఆర్ గవాయ్
- సుప్రీంకోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాదులను, హైకోర్టు న్యాయమూర్తుల పదవి కోసం పరిగణించాలని విజ్ఞప్తి

## కిశ్త్‌వాడ్‌లో 60కు చేరిన మృతులు



- 69 మంది ఇప్పటికీ గల్లంతు
- బాధితులను ఆదుకుంటాం: ప్రధాని
- రెండోరోజూ యుద్ధప్రాతిపదికన గాలింపు చర్యలు
- మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం



## లోటు నుంచి అధిక వర్షపాతం

ఈ 'నైరుతి'లో తొలిసారి వానలు ఆశాజనకం

## స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో
# పాలన కొనసాగిస్తున్నాం

కాకినాడలో జాతీయ జెండాను ఎగురవేసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

స్వాతంత్ర్య వేడుకలకు భార్య అన్నా లెజినోవాతో కలిసి పవన్ హాజరు



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

బ్రిటిష్ వారు ప్రజల్ని విభజించి ఎలా పాలించారో, గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలోనూ అలాంటి పాలనే కొనసాగిందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్? అన్నారు. 2019 నుంచి 2024 వరకు ఉన్న కాలాన్ని చీకటి రోజులుగా ఆయన అభివర్ణించారు. కాకినాడ పోలీస్ పరేడ్?లో నిర్వహించిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండా ఎగరవేశారు. కాకినాడలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు భార్య అన్నా లెజినోవాతో కలిసి పవన్ హాజరయ్యారు. ఎంతోమంది మహానుభావుల త్యాగఫలమే స్వాతంత్ర్యం అని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసి మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని పవన్ తెలిపారు. - మిగతా2లో



## నాగాలాండ్ గవర్నర్
# గణేశన్ కన్నుమూత

- ఆగస్టు 8వ తేదీన తలకు తగిలిన గాయంతో ఆస్పత్రిలో చేరిక
- గణేశన్ భౌతికకాయాన్ని రాజకీయ నాయకులు, బంధువులు సందర్శనార్థం నేడు ఆయన ఇంటివద్ద ఉంచనున్నారు.
- బీజేపీకి జాతీయ స్థాయిలో వైస్ ప్రెసిడెంట్‌గా కూడా సేవలందించారు.

# కూటమి ప్రభుత్వానిది ఆల్‌టైం రికార్డు

-మొదటిపేజీ తరువాయి

కేంద్రం రూ.12,157 కోట్ల నిధులిచ్చింది.

హంద్రీనీవా ప్రధాన కాలువ వెడల్పు పనులను వంద రోజుల్లో పూర్తి చేసి రికార్డు సృష్టించాం. వచ్చే ఏడాది జూన్ నాటికి వంశధార, జులై కల్లా వెలిగొండ పనులు పూర్తి చేస్తాం.

17,600 రెవెన్యూ సదస్సులు నిర్వహించి.. వైకాపా ప్రభుత్వం సృష్టించిన భూ వివాదాలు పరిష్కరించాం.

2027 డిసెంబర్ నాటికి భూముల రీసర్వే పూర్తి చేస్తాం.

గ్రామీణ ప్రాంతాల్లో 4 వేల కి.మీ సీసీ రోడ్లు, 250 కి.మీ. బీటీ రోడ్లు నిర్మించాం. పైలట్ ప్రాజెక్ట్ కింద 500 'మ్యాజిక్ డ్రైన్స్' నిర్మాణం చేపడతాం.

నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా శిక్షణ పొందిన 74,834 మందికి ఉద్యోగాలొచ్చాయి.

175 నియోజకవర్గాల్లోనూ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణం చేపట్టాం.

త్వరలోనే యోగాధ్యయన పరిషత్ ఏర్పాటు చేస్తాం.

50 కి.మీ.కి ఒక పోర్టు, హార్బర్

అమరావతిలో 74 మౌలిక వసతుల ప్రాజెక్టులు, రహదారి నిర్మాణ పనులు చేస్తున్నాం. 2028కల్లా రాజధాని పనులు పూర్తవుతాయి.

త్వరలో 'లాజిస్టిక్స్ కార్పొరేషన్' తీసుకువస్తాం. ప్రతి 50 కి.మీ.కి ఒక పోర్టు, హార్బర్, కొత్తగా 6 ఎయిర్ పోర్టులు నిర్మిస్తున్నాం.

పునరుత్పాదక విద్యుత్తు ఉత్పత్తి రంగంలో 7.5 లక్షలు, 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'లో ఆమోదం తెలిపిన 113 ప్రాజెక్టుల ద్వారా 5.56 లక్షల ఉద్యోగాలొస్తాయి.

1.5 కోట్ల టన్నుల ఇసుక ఉచితంగా

1.5 కోట్ల టన్నుల ఇసుక ఉచితంగా అందించి, భవన నిర్మాణ రంగాన్ని నిలబెట్టాం.

విశాఖ ఉక్కు కర్మాగారాన్ని పరిరక్షించాం. రైల్వేజోన్ సాధించాం.

6 వేలకు పైగా ఆలయాల్లో ధూపదీప నైవేద్యాలకు రూ.10 వేల చొప్పున అందిస్తున్నాం.

పీ4తో 10.38 లక్షల బంగారు కుటుంబాల్ని గుర్తించాం. వారికి మార్గదర్శులుగా సాయం చేసేందుకు 1.15 లక్షల మంది ముందుకొచ్చారు.

మనది 'డెడ్ ఎకానమీ కాదు.. గుడ్ ఎకానమీ'. మోదీ నాయకత్వంలో 2047 నాటికి భారత్ ప్రపంచ ఆర్థిక శక్తిగా నిలవనుంది.

విజయవాడ మున్సిపల్ స్టేడియంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో నారా భువనేశ్వరి. చిత్రంలో అధికారులు కార్తికేయ మిశ్ర, రవిచంద్ర, ముకేశ్ కుమార్ మీనా, హిమాన్షు శుక్లా, రాజమౌళి, ప్రద్యుమ్న

**వరద భరించాలి.. కానీ ఆ నీటితో బాగుపడకూడదా?**

వైకాపా ప్రభుత్వ అరాచకంతో విసిగిపోయిన ప్రజలు కూటమికి చరిత్రాత్మక విజయం కట్టబెట్టారు. ప్రజల మద్దతు, మా సంకల్పం, దేవుడి దయతో విధ్వంసం నుంచి వికాసం వైపు పయనిస్తున్నాం. రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు సముద్రంలోకి వృథాగా పోతున్న గోదావరి జలాల్ని పోలవరం నుంచి బనకచర్ల మళ్లించనున్నాం. దీని వల్ల ఏ రాష్ట్ర నీటి ప్రయోజనాలకూ నష్టం వాటిల్లదు. వరదలు వచ్చినప్పుడు ఎగువ రాష్ట్రాలు నీటిని విడుదల చేస్తే దిగువ రాష్ట్రంగా ఆ కష్టనష్టాలు భరిస్తున్నాం. వరద భరించాలి కానీ, ఆ నీటితో ప్రయోజనం పొందకూడదంటే ఎలా?

**సూపర్ సిక్స్.. సూపర్ హిట్**

ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు సూపర్ హిట్టయ్యాయి.

అన్నదాతా సుఖీభవ ద్వారా 47 లక్షల మంది రైతులకు రూ.3,173 కోట్లు అందించాం. 64 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఇంటి వద్దే ఇస్తున్నాం.

ఒక్కో విద్యార్థికి రూ.15 వేల చొప్పున 67 లక్షల మంది తల్లుల ఖాతాల్లో 'తల్లికి వందనం' నిధులు జమ చేశాం.

దీపం–2 పథకం కింద 2 కోట్ల రాయితీ సిలిండర్లు ఇచ్చాం.

ఈ నెలాఖరుకు మెగా డీఎస్సీ నియామకాలు పూర్తి చేస్తాం.

# స్త్రీశక్తితో మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం

-మొదటిపేజీ తరువాయి

విజయవాడ బస్టాండ్ వరకు మహిళలతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణించి వచ్చి బస్టాండ్ ఆవరణలో స్త్రీశక్తి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు.

**రూపాయి కూడా చెల్లించే పనిలేదు**

'పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఎంత దూరం వెళ్లినా, జిల్లాలు మారినా, ఇబ్బంది లేకుండా ప్రయాణించేలా ఏర్పాటు చేశాం. 11,449 బస్సుల్లో, 8,458 బస్సులు స్త్రీశక్తి కోసం కేటాయించాం. బస్సులో జీరోఫేర్ టికెట్ ఇస్తారు. రూపాయి కూడా చెల్లించే పనిలేదు. అన్నగా మీకిస్తున్న కానుక ఇది. గతంలో ఆర్టీసీ బస్సుల్లో మీకు కొన్ని సీట్లు రిజర్వ్ చేశాను. ఇప్పుడు ఉచిత ప్రయాణం ఏర్పాటు చేశాను. అన్ని బస్సులు కండిషన్‌లో ఉంచి, అందుబాటులోకి తెచ్చాం. బస్సులు ఎక్కడున్నాయో సెల్‌ఫోన్‌లో రియల్‌టైమ్ ట్రాకింగ్ ద్వారా చూసుకోవచ్చు. భవిష్యత్‌లో విద్యుత్ బస్సులే కొనుగోలు చేస్తాం. మహిళలు దర్జాగా ప్రయాణించొచ్చు. వారికి ఇబ్బంది లేకుండా బస్సులు నడిపే బాధ్యత ఆర్టీసీ యాజమాన్యానిది. వాళ్లు ఫెయిలైతే నేను రోడ్డుమీదకు వస్తా. ఆ పరిస్థితి రానివ్వరనే అనుకుంటున్నా. ఆర్టీసీ ఆదాయం పెంచుకునేలా పార్శిల్ సర్వీసులు మరింత పెంచుతాం. భవనాలకు ఎక్కువ అద్దెలు వచ్చేలా చేస్తాం. గతంలో ఆర్టీసీ కండక్టర్, డ్రైవర్ పోస్టుల్లో మహిళలకు రిజర్వేషన్లు పెట్టాను. అప్పట్లో కండక్టర్లే వచ్చారు. త్వరలో డ్రైవర్లు వస్తారు. వాళ్లు విద్యుత్ బస్సులను సులువుగా నడపవచ్చు' అని సీఎం పేర్కొన్నారు. పథకం ఆరంభమైన కొత్తలో మహిళలు ఉత్సాహంగా ఉంటారని, ఆర్టీసీ సిబ్బంది ఓపిగ్గా వ్యవహరించాలని, మహిళలు కూడా డ్రైవర్, కండక్టర్లను గౌరవించాలని సూచించారు.

**నేనూ, పవన్ కల్యాణ్ బాధితులమే**

'ఆడ బిడ్డలను అవమానిస్తే.. ఇంట్లో వాళ్లు ఎలా బాధపడతారో చూశాను. నేనూ బాధితుడినే. పవన్ కల్యాణ్ కూడా ఈ బాధ అనుభవించారు. ఏ ఆడబిడ్డనైనా వ్యక్తిత్వహననం చేసి అవమానించినా, వారి జోలికి వచ్చినా.. వదిలిపెట్టే పరిస్థితి లేదు. తమాషా అనుకోవద్దు. ఇక్కడ ఎన్‌డీఏ ప్రభుత్వం ఉంది. ఎవడైనా తోక తిప్పితే కట్ అయిపోతుంది. మొన్నటి వరకు గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా ఉండేవి. ఈగల్ వ్యవస్థను పెట్టి.. గంజాయిని వీలైనంత వరకు నిర్మూలించాం. ఎవరైనా గంజాయి, డ్రగ్స్ అమ్మితే వారికి అదే చివరిరోజు' అని చంద్రబాబు హెచ్చరించారు.

**ఆటో డ్రైవర్లకు న్యాయం చేస్తాం**

'స్త్రీశక్తి పథకం నేపథ్యంలో ఆటో డ్రైవర్ల విషయం కూడా ఆలోచిస్తున్నాం. క్యాబినెట్ సబ్‌కమిటీ వేశాం. వారికి న్యాయం చేస్తాం. అలాగే ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఏ మంచి చేయాలన్నా యజ్ఞంలా రాత్రిపగలు కష్టపడి చేస్తున్నా. ఉచిత బస్సు పథకాన్ని ఫెయిల్ చేసేందుకు చాలామంది ప్రయత్నాలు చేస్తున్నారు. అన్ని వ్యవస్థలు ధ్వంసం అయిపోయాయి. అమరావతిని శ్మశానం అన్నారు. ఎడారిలా చేశారు. దానిని సుందర నగరంగా తీర్చిదిద్దుతున్నాం. రాష్ట్రాభివృద్ధికి కేంద్రం అన్నివిధాలా సహకరిస్తోంది' అని చంద్రబాబు తెలిపారు.



విజయవాడ పీఎన్‌బీఎస్‌లో స్త్రీశక్తి పథకం ప్రారంభించిన అనంతరం బస్సులో వెళ్తున్న మహిళలకు అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ

**ఆడబిడ్డల జోలికొస్తే తాటతీస్తా**

ప్రభుత్వం మంచి పనులు చేసినప్పుడు, దాన్ని ప్రచారం చేసే బాధ్యత ప్రజలే తీసుకోవాలి. మంచి భవిష్యత్‌కు నాంది పలకాలన్నా, మంచి పనులు కొనసాగాలన్నా మీదే బాధ్యత. సూపర్‌సిక్స్‌లో హామీలు ప్రకటించినప్పుడు ఇవన్నీ సాధ్యమా అని నాడు పవన్‌కల్యాణ్ అడిగారు. మనసుంటే తప్పకుండా సాధ్యమని చెప్పా. ఆడబిడ్డలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం. వైకాపా హయాంలో ఐదేళ్ల పాటు ఎవరైనా ఎప్పుడైనా నవ్వారా? ఇంట్లో అయినా ఆనందంగా ఉన్నారా? రోడ్డుపైకి వస్తే, క్షేమంగా ఇంటికెళ్తామనే భరోసా ఉండేదా? ఈరోజు ఆ బిడ్డల జోలికి ఎవరైనా వస్తే తాటతీస్తా. ఆడబిడ్డల భద్రత విషయంలో లోకేశ్ చెప్పిన అంశాలను పరిశీలించి అవసరమైతే ప్రత్యేక చట్టాలు తెస్తాం' అని చంద్రబాబు పేర్కొన్నారు.

# పాశర్లపూడిలో మళ్లీ  గ్యాస్ ఉత్పత్తి .

కాకినాడ

ఓఎన్జీసీ అంటే భారీ యంత్రాలు, భారీ వాహనాలు, ఎత్తైన రిగ్‌లు.. భూమి నుంచి ఆయిల్ , గ్యాస్ తవ్వి తీస్తాయట.. అనేంతవరకు తెలుసు. కానీ కోనసీమ ప్రాంతంలో జరిగిన ఓ ఘటనతో నేటికి అక్కడి ప్రజలను భయకంపితులను చేస్తుంది. అంతవరకు అసలు పాశర్లపూడి అనే ఊరు ఎక్కడ ఉందో తెలియని వారికి సైతం దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. కనీవినీ ఎరుగని భయాన్ని కోనసీమ ప్రాంత ప్రజలు ప్రత్యక్షంగా చవి చూశారు. ఓఎన్జీసీ పేరు చెబితేనే నేటికి వణికిపోతారు. 80 దశకంలో పుట్టిన వారిని, పెద్దలను ఎవ్వరినైనా అడిగితే ఇట్టే కళ్లల్లో భయం కనిపిస్తుంది. నాడు పాశర్లపూడిలో జరిగిన దుర్ఘటన గురించి చెబుతారు. ఓఎన్జీసీ చాలా ఆపరేషన్లు నిర్వహించినప్పటికీ  పాశర్లపూడి బ్లో అవుట్ మాత్రం ఓఎన్జీసీ చరిత్రలో అతిపెద్ద రెండో ప్రమాదంగా చెబుతారు.. అటువంటి సంచలనానికి కేంద్రంగా మారిన అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధిలోని పాశర్లపూడిలో ఇప్పుడు మళ్లీ ఓఎన్జీసీ కార్యకలాపాలు విస్తృతంగా నిర్వహిస్తుండగా గ్యాస్ నిక్షేపాల వెలికితీతలో సక్సెస్ అయినట్లు తెలుస్తోంది..కృష్ణా గోదావరి బేసిన్ పరిధిలో ఆన్‌షోర్ కార్యకలాపాలను ఓఎన్జీసీ మళ్లీ విస్తృతంగా నిర్వహిస్తోంది. గతంలో చేపట్టిన సిస్మిక్ సర్వేలో లభించిన సోర్స్ ఆధారంగా ఇందులో కొత్త ప్రాంతాల్లో చమురు, సహజవాయు నిక్షేపాల వెలికితీత కోసం రిగ్ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. పాశర్లపూడి ఓఎన్జీసీ క్షేత్రం శ్రీరామపేట సమీపంలో డ్రిల్లింగ్ నిర్వహిస్తున్న బావిలో ఆశాజనకంగా సహజ వాయువుతో కూడిన చమురు నిక్షేపాలు లభ్యమయ్యాయి. దీంతో ఉత్పత్తి పరీక్షలకు పాసర్లపూడి సెక్టార్‌లో ఓఎన్జిసి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.. గత నెల 9న డ్రిల్లింగ్ 2,860 మీటర్లకు చేరుకున్న చివరి సమయంలో ఒక్కసారిగా గ్యాస్ పైకి రావడంతో అప్రమత్తమైన సాంకేతిక సిబ్బంది గ్యాస్‌ను అదుపు చేశారు. గ్యాస్ లీకేజీ అవ్వడంతో స్థానిక ప్రజలు భయాందోళనలకు గురై నిరసనలు వ్యక్తం చేయడంతో ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, అమలాపురం ఆర్డీవో మాదవి, రెవెన్యూ అధికారులు సంబంధిత ఓఎన్జీసీ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి తాత్కాలికంగా నిలిపివేశారు. దీంతో స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు..1995 జనవరి 8న సాయంత్రం సుమారు 6:50 గంటల సమయం.. అంతా ప్రశాంతంగా ఉన్న సమయంలో ఒక్కసారిగా భారీ శబ్దంతో ఆకాశాన్ని తాకేలా అగ్ని జ్వాలలు సుమారు 100 మీటర్ల మేరకు పైకి ఎగదన్నాయి. చుట్టుపక్కల కొబ్బరి చెట్లన్నీ మాడి మసైపోయాయి. అక్కడున్నవారు ఏమయ్యారో తెలియదు. అసలు ఏం జరుగుతుందో, ఏం జరిగిందో తెలియదు. 50 కిలో మీటర్ల దూరం వరకు ఆకాశం ఎర్రగా మారింది. కాసేపటికి అధికారులు ద్వారా అసలు విషయం వెల్లడైంది. ఓఎన్జీసీ గ్యాస్ నిక్షేపాల వెలికితీత ప్రయత్నంలో ఉండగా ఒక్కసారిగా బ్లోఅవుట్ అయ్యిందని. బోడసకుర్రు గ్రామ పరిధిలో ఉండే ఆయిల్ అండ్ నాచురల్ గ్యాస్ కార్పొరేషన్ (ూఔఉఅ)కు చెందిన ఈ పాశర్లపూడి  గ్యాస్ వెల్ నంబర్ 19లో ఈ ప్రమాదం సంభవించిందని తెలిసింది.పాసర్లపూడి బ్లో అవుట్ అనేది భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన ఒక ప్రధాన పారిశ్రామిక ప్రమాదంగా చెబుతుంటారు. నాటి తూర్పు గోదావరి జిల్లాలోని అమలాపురం సమీపంలోని పాసర్లపూడి గ్రామంలో చోటుచేసుకోగా సుమారు 62–65 రోజుల పాటు అగ్నకీలలు ఎగసిపడ్డాయి.బ్లో అవుట్ సంభవించిన తర్వాత మిగిలిన పైపులు గ్యాస్ బయటికి  పంపేశాయి. డ్రిల్లింగ్ టవర్లు అగ్నిజ్వాలలకు మైనంలా కరిగిపోయాయి. చుట్టుపక్కల సామగ్రి నాశనమైంది. బ్లో అవుట్ వల్ల రోజుకు 1 మిలియన్ క్యూబిక్ మీటర్ల గ్యాస్ బయటికి వెలువడింది. మంటలు 10 కి.మీ.దూరం నుంచి కనిపించాయి. భారీ శబ్దం రెండు కిలోమీటర్ల దూరం వరకు వినిపించింది. ఉష్ణోగ్రత 50శీఅకు మించి పెరిగింది. సమీప గ్రామాల నుంచి సుమారు 6000 కుటుంబాలను ఖాళీ చేయించి రిలీఫ్ క్యాంపులను ఏర్పాటు చేశారు. చివరకు 65 రోజుల అనంతరం విదేశీ నిపుణుల సహకారంతో మంటలను అదుపు చేసి గ్యాస్ ను కంట్రోల్ చేసి క్యాప్ ఏర్పాటు చేయగలిగారు. అలాంటి ప్రాంతంలో ఇప్పుడు మళ్లీ గ్యాస్ తీసే ప్రయత్నాలు జరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది.

## లోటు నుంచి అధిక వర్షపాతం

విశాఖపట్నం

నైరుతి రుతుపవనాలు ప్రవేశించిన రెండు నెలల తర్వాత రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ ఏడాది 'నైరుతి' సాధారణం కంటే ముందుగానే వచ్చినా.. జూన్, జులైలలో చాలా జిల్లాల్లో లోటు వర్షపాతం నెలకొంది. వైఎస్సార్ కడప, అన్నమయ్య, పల్నాడు, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, శ్రీసత్యసాయి, చిత్తూరు, గుంటూరు, బాపట్ల, తిరుపతి జిల్లాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. బంగాళాఖాతంలో ఇటీవల ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో మూడు రోజులుగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వానలు ఆశాజనకంగా ఉన్నాయి. దీంతో గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఎన్టీఆర్, ప్రకాశం, కృష్ణా జిల్లాలు.. లోటు వర్షపాతం నుంచి అధిక వర్షపాతం నమోదైన జాబితాలోకి చేరాయి. అత్యధికంగా గుంటూరులో జూన్ తర్వాత ఇప్పటివరకు సగటున 40.6 శాతం అధిక వర్షపాతం నమోదైంది.

**కోస్తా జిల్లాలకు భారీ వర్ష సూచన**

అల్పపీడనం ప్రభావంతో రాబోయే నాలుగు రోజుల్లో కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. శనివారం శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తోంది. సముద్రం అలజడిగా మారిన నేపథ్యంలో మంగళవారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని అధికారులు హెచ్చరించారు. మచిలీపట్నం, కాకినాడ, గంగవరం, విశాఖపట్నం, కళింగపట్నం పోర్టులకు మూడో నంబరు హెచ్చరికలు కొనసాగిస్తున్నారు. శుక్రవారం విశాఖపట్నం, కర్నూలు,  విజయనగరం, పార్వతీపురం మన్యం, అనకాపల్లి జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా సాయంత్రం 6 గంటల వరకు విశాఖ జిల్లా పెందుర్తిలో 8.6 సెం.మీ. వర్షం కురిసింది. మరోవైపు వాయవ్య బంగాళాఖాతంలో సోమవారం తర్వాత మరో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని కొన్ని మోడళ్లు సూచిస్తున్నాయి. ఈ నెలాఖరు వరకు రుతుపవనాలు చురుగ్గా కదులుతాయని అంచనా వేస్తున్నాయి. వీటి ప్రభావంతో ఈ నెలాఖరు వరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వానలు పడతాయని అంచనా వేస్తున్నాయి.

## స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో పాలన కొనసాగిస్తున్నాం

-మొదటిపేజీ తరువాయి

'స్త్రీశక్తి' ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రారంభిస్తున్నామన్న పవన్, గత పాలకుల సమయాన్ని డార్క్ సమయంగా చెప్పవచ్చని అన్నారు. పిఠాపురాన్ని దేశంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతున్నట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి, పెట్టుబడులు రావాలన్నా శాంతిభద్రతలు బలంగా ఉండాలని పవన్ తెలిపారు. ప్రతిపక్ష నాయకులు ఓడిపోతే ఓటు చోరీ అంటున్నారని ఉపముఖ్యమంత్రి పవన్ విమర్శించారు. గెలిచినప్పుడు ఒక న్యాయం, ఓడినప్పుడు మరో న్యాయమా? అని ప్రశ్నించారు. వైఎస్సార్సీపీ పాలనలో ఎవరైనా గొంతెత్తితే దాడులు జరిగేవని మండిపడ్డారు. అవినీతికి అలవాటుపడిన వాళ్లు ఏమైనా చేస్తారన్న పవన్, వారంతా విదేశీ ద్రోహుల అజెండాలను మోస్తున్నారని ధ్వజమెత్తారు. కాకినాడ పోర్టుల నుంచి ఆయిల్, బియ్యం అక్రమ రవాణా జరగకుండా పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని చెప్పారు. బియ్యం, ఆయిల్ అని వదిలేస్తే తీరం నుంచి ఆయుధాలు, బాంబులు సరఫరా చేస్తారని, పోలీసుల అప్రమత్తంగా ఉండాలని పవన్ కల్యాణ్? హెచ్చరించారు. పోర్టు ప్రాంతం, తీరప్రాంతాల్లో గస్తీని బలంగా ఉంచుతామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలంతా స్వేచ్ఛగా ఉన్నారని ఉపముఖ్యమంత్రి పవన్ వెల్లడించారు. జెండా వందనం కార్యక్రమంలో కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు: గుంటూరు జిల్లా మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో శాసన మండలి విప్ పిడుగు హరిప్రసాద్ జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ వేడుకలలో పార్టీ నేతలు, వీర మహిళలు, జన సైనికులు పాల్గొన్నారు. ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగాలతో ఈ రోజు మనం స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటున్నామని హరి ప్రసాద్ చెప్పారు. భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా అవతరించి, ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా దూసుకుపోతుందన్నారు. దేశం కోసం సర్వస్వం త్యజించి, ప్రాణ త్యాగాలు చేసిన జాతీయ నాయకుల ఆశయాలు, ఆలోచనలే ఆలంబనగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్? జనసేన పార్టీని స్థాపించారని చెప్పారు.

## టీడీపీ పుట్టిన తర్వాత ఫస్ట్ టైమ్

కడప

పులివెందులలో వైసీపీకి డిపాజిట్ గల్లంతు.. అసలు వినడానికి ఏమాత్రం నమ్మశక్యంగా లేని ఈ పరిణామం నిజంగానే జరిగింది. పులివెందులలో పసుపు జెండా ఎగిరింది. పూల అంగళ్లలో తెలుగుదేశం సంబరం చేసింది. జగన్ ప్రెస్‌మీట్ సాక్షిగా తెలుగుదేశం విజయం నిన్ననే ఖరారు అయిపోయినా.. ఇవాళ అధికారిక ఫలితాల్లో టీడీపీ జగన్ పార్టీని చిత్తు చిత్తు చేసింది. పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ 6033 ఓట్ల మెజార్టీతో గెలుపొందింది. తెలుగుదేశం అభ్యర్థి బీటెక్ రవి భార్య, మారెడ్డి లతారెడ్డి 6716ఓట్లు పొందగా.. వైసీపీ అభ్యర్థి హేమంత్ రెడ్డి 683 ఓట్లు సాధించారు.1978 నుంచి పులివెందుల నియోజకవర్గం వైఎస్ ఫ్యామిలీ అడ్డా. 78లో వైఎస్ రాజశేఖరరెడ్డి.. రెడ్డి కాంగ్రెస్ తరపున గెలిచినప్పటి నుంచి ఇప్పటి వరకూ 12 సార్లు పులివెందులకు అసెంబ్లీ ఎన్నికలు జరిగితే అన్నిసార్లూ వైఎస్ కుటుంబ సభ్యులే గెలిచారు. వైఎస్, ఆయన భార్య విజయమ్మ, ఆయన సోదరుడు వివేకానందరెడ్డి, ఆయన కుమారుడు , మాజీ సీఎం జగన్ మోహనరెడ్డి గెలిచారు. 2019లో అక్కడ జగన్ మెజార్టీ 90వేల మార్క్‌ను కూడా దాటింది. దీనిని బట్టే ఆ కుటుంబానికి పులివెందులలో ఉన్న పట్టు అర్థం చేసుకోవచ్చు. 1983లో తెలుగుదేశం పుట్టిన దగ్గర నుంచి అక్కడ జెడ్పీ ఎన్నికల్లో టీడీపీ గెలవలేదు. 30ఏళ్లుగా పులివెందుల మండలంలో అసలు ఎన్నికలే జరగలేదు. వైసీపీ ఏకగ్రీవంగా గెలుస్తోంది. అలాంటి చోట వైసీపీని తెలుగుదేశం మట్టికరిపించింది.అసలు ఇవి ఎన్నికలే కాదు.. జరిగింది రిగ్గింగ్? అని వైఎస్సార్సీపీ ముందే రిజల్ట్ తేల్చేసింది. స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీకి అనుకూలంగా ఉండటం కొత్త విషయమేం కాదు. మంత్రాంగంలో మందుంటారు. యంత్రాంగం వాళ్ల కంట్రోల్‌లో ఉంటుంది. ఇప్పుడూ అదే జరిగింది. ఏదైనా రిజల్ట్ అనేదే ఫైనల్ కాబట్టి ఈ ఎన్నికలో వైఎస్సార్సీపీని తెలుగుదేశం చావుదెబ్బ కొట్టినట్టే.. ఫస్ట్ టైమ్ జగన్ ఇలాకాలో ఆయన పార్టీని దెబ్బతీయడం నిజంగా టీడీపీకి పొలిటికల్‌గా పెద్ద మైలేజ్.పులివెందుల ఎన్నికలను టీడీపీ చాలా సీరియస్‌గా తీసుకుంది. మరో ఏడాదిలో జెడ్పీ పదవీకాలం పూర్తవుతుంది. మామూలుగా పదవి పూర్తైతేనే స్థానిక ఎన్నికలు చంద్రబాబు అంత తొందరగా నిర్వహించరు అనే పేరుంది. అలాంటిది తప్పకుండా గెలిచి తీరతామన్న నమ్మకంతోనే? ఈ సారి వీళ్లు రంగంలోకి దిగారు. పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జ్ బీటెక్ రవి భార్య లతారెడ్డినే అభ్యర్థిగా రంగంలోకి దించారు. జమ్మలమడగు నుంచి ఆదినారాయణ రెడ్డి మొత్తం ఎన్నిక బాధ్యతను తనపై ఉంచుకుని పనిచేశారు. మంత్రి సవిత కూడా నియోజకవర్గంలోనే ఉండి గెలుపుకోసం ప్రయత్నాలు చేశారు.జగన్‌పై అగ్రెసివ్‌గా వెళ్లడం ద్వారా బీటెక్ రవి పులివెందులలో కొద్ది కొద్దిగా ఆదరణ పెంచుకుంటున్నారు. 2017 స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీటెక్ రవి.. వైఎస్ వివేకానందరెడ్డిపై గెలుపొందడం మొదటి మలుపు.. 2024లో రవి జగన్ మెజార్టీ తగ్గించడంలో సక్సెక్ అయ్యారు. 2024 ఎన్నికల్లో జగన్ మెహనరెడ్డి మెజార్టీ ఏకంగా 30వేలకు పైగా తగ్గింది. ఇప్పుడు తన భార్యను నించోబెట్టి ? తానే అభ్యర్థిగా మండలంలో తిరిగారు..వైనాట్ 175 పేరుతో కుప్పంను కూడా కొట్టేస్తామంటూ సాధారణ ఎన్నికలకు ముందు వైసీపీ చూపించిన అత్యుత్సాహం కూడా టీడీపీ శ్రేణులు ఈ ఎన్నికలను సీరియస్‌గా తీసుకోవడానికి ఓ కారణం. అప్పట్లో కుప్పంలో నాలుగు జెడ్పీటీసీలు, ఎంపీపీలు, మునిసిపాలిటీలను కూడా గెలుచుకున్న ఊపులో వైసీపీ కుప్పం అసెంబ్లీ స్థానాన్ని కొడతామని చెప్పింది. దానికి పోటీగా చంద్రబాబు పులివెందుల వచ్చి వైనాట్ పులివెందుల అన్నారు. రెండు అసెంబ్లీల్లో రిజల్ట్ మారలేదు కానీ.. కుప్పం స్థానిక

## భక్తుల సౌకర్యాలు కల్పించడంలో విఫలమైన ఆలయ అధికారులు

**మంచినీటి సరఫరా చేయని ఆలయ అధికారులు**

**ఎన్నో ఏళ్ల నుండి ఆనవాయితీగా వస్తుంది,ఆలయ సిబ్బంది అంచనా వెయ్యలేరా**

**మహిళా భక్తులు ఫైర్**

**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్ :-** సామూహిక వరలక్ష్మి వృతాల కోసం ద్రాక్షారామ శ్రీ మాణిక్యాంబా సమేత శ్రీ భీమేశ్వర స్వామి ఆలయానికి అధిక సంఖ్యలో పోటెత్తిన మహిళలు.అయితే ఇందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేయడంలో ఆలయ దేవాదాయ,ధర్మాదాయ శాఖాధికారులు విఫలమైన అంశం ఆశ్చర్యాన్నికి గురుచేసింది.ఈ కార్యక్రమానికి సుమారు రెండు కిలోమీటర్లు పొడవునా మండు టెండలో మహిళలు బారులు తీరిన వైనం.ఎండ ఎక్కువగా ఉండటం,అందులోకి ఉపవాసలుతో క్యూ లైన్ లలో ఉన్న ఊపిరాడక తీవ్ర ఇక్కట్లు పడుతూ మహిళా భక్తులు



అసౌకర్యానికి గురైయ్యారు.ఓ మహిళా భక్తురాలు సోమ్మసిల్లి పడి పోవడంతో తోటి మహిళలు వెంటనే ఆమెకు సపర్యలు చెయ్యడం వలన ఎటువంటి ప్రాణాపాయం లేదు.కనీసం మంచినీటి సరఫరా కూడా చేయని ఆలయ అధికారులుపై మహిళా భక్తులు విమర్శలు గుపించారు. భక్తుల సౌకర్యాలు కల్పించడంలో విఫలమైన ఆలయ అధికారులపై మండిపడిన మహిళా భక్తులు,ప్రతీ ఏడాది వరలక్ష్మి వృతాలకు వచ్చే మహిళలకు ఉచితంగా చీర,జాకెట్,వరలక్ష్మి రూపులు,ఇతర పూజా సామాగ్రి అందజేయడం ఆలయ అధికారులకు ఆనవాయితీగా వస్తుందిని, ఈ నేపథ్యంలో వరలక్ష్మి వృతాల్లో పాల్గొనేందుకు ఇక్కడకు వేలాదిగా మహిళలు తరలివస్తారని, అయితే ప్రస్తుత ఆలయ అధికారులు భక్తులు రద్దీ ని అంచనా వేయడం లో విఫలమయ్యారుని,ఇది ఏదో కొత్తగా ఈరోజు ఏర్పాటు అయ్యింది కాదు కదా అని ఆమాత్రం తెలియదా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు మాత్రం రెండు విడతలుగా 5 వేల మంది మహిళలు వరలక్ష్మి వృతాలు చేసుకునే విధంగా టెంట్ లు వేసి చేతులు దులుపుకున్న ఆలయ అధికారులు. పది వేల మందికి పైగా మహిళా భక్తులు ఆలయానికి చేరుకోవడంతో రద్దీ పెరగడంతో అనేక ఇబ్బందులుతో దైవ దర్శనం చేసుకున్నారు.

## స్త్రీ శక్తి- ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించిన మంత్రి సుభాష్

**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్ :-**రాష్ట్రంలో మహిళల భద్రత, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని,ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు.సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురంలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రవేశం కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ ఆర్టీసీ బస్సులో ఎక్కి మహిళా మణులతో ముచ్చటించారు.వారితో ప్రయాణం చేస్తూ కూటమి ప్రభుత్వ పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మంత్రి సుభాష్ తో మాట్లాడుతూ మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం పట్ల కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.వెంటనే మంత్రి స్పందించి మాట ఇచ్చాం, నిలబెట్టుకున్నాం ఇది సీఎం చంద్రబాబుకే సాధ్యం అని మంత్రి వెల్లడించారు.ఇప్పటికే పింఛన్లు పెంపు,దీపం పథకం కింద ఉచిత సిలిండర్లు,తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను విజయవంతంగా అమలు చేసామని గుర్తు చేశారు. మహిళా భద్రతకు,వారి సంక్షేమానికి బడ్జెట్లో రూ.4,332 కోట్లు కేటాయించి మహిళా లోకం పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్త



శుద్ధిని వెల్లడి చేశామన్నారు.అలాగే 16,437 డీఎస్సీ నియామకాలు ఈ నెలాఖరుకు పూర్తి చేస్తామని,రాష్ట్రంలో 1.50 లక్షల మంది మహిళలకు కుట్టుమిషన్ల శిక్షణా మరియు పంపిణీ చేపట్టామన్నారు. మరో 1.43 లక్షల మంది మహిళలకు రూ.1876 కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలు ఇచ్చి వారి ఆర్థిక పరిపుష్టికి చేయూత అందించామన్నారు. ప్రత్యేకంగా మహిళలకు ఉపాధి కల్పించేందుకు 24 సంస్థలతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. గత వైసీపీ వల్ల ప్రజలకు కునుకు లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసామని గుర్తు చేశారు.అలాగే రాష్ట్రంలో 204 అన్నా క్యాంటీన్ల ద్వారా 5.16 కోట్ల మందికి రూ.5 రూపాయలకే కడుపునిండా అన్నం పెడుతున్నమన్నారు. స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకానికి ఏడాదికి రూ.1,942 ఓట్లు వెచ్చించామన్నారు. ఆధార్,ఓటర్ ఐడి,రేషన్ కార్డ్ ఇలా గుర్తింపు కార్డు చూపించి ఉచితంగా ప్రయాణించ వచ్చని తెలిపారు.మహిళలతో పాటు ట్రాన్స్ జెండర్స్ కూడా ఈ పథకం ఉపయోగించుకోవచ్చు నన్నారు.పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు,సిటీ ఆర్డినరీ,ఎక్స్ ప్రెస్,మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల్లో ఉచితంగా ప్రవేశం కల్పిస్తున్నామన్నారు. 11,442 బస్సులుంటే వాటిలో 8458 బస్సులు మహిళలకు ఉచితంగా అవకాశం కల్పించామన్నారు. సుమారు 74 శాతం బస్సులు ఈ పథకం కింద ఉపయోగించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రామచంద్ర పురం ఆర్డీవో దేవరకొండ అఖిల, రామచంద్రపురం డిపో మేనేజర్ భాస్కరరావు, సీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రవికుమార్,డిప్యూటీ సూపరింటెండెంట్ చంద్రశేఖర్,మహిళా నాయకులు జాస్తి విజయలక్ష్మి,వయిట్ల గజలక్ష్మి,బళ్లా లక్ష్మి, విజయలక్ష్మి,అధిక సంఖ్యలో మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

### బస్ షెల్టర్ ప్రారంభించిన పిల్లి సూర్యప్రకాష్



**రామచంద్రపురం రూరల్ విశ్వం వాయిస్ న్యూస్ :-** రామచంద్రపురం మండలం చోడవరం గ్రామంలో రొడ్డుతూమ్ దగ్గర జుత్తుక యేసు దాస్ మినిస్ట్రీ చారిటబుల్ ట్రస్ట్ (చింతపల్లి లాకు) వారి పెద్ద కుమారులు రెవ.డా. జుత్తుక పీటర్ వరప్రసాద్ బాబు ఆధ్వర్యంలో బస్ షెల్టర్ నిర్మించి గ్రామ ప్రజలకు అంకితం చేశారు. ఈ బస్ షెల్టర్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా వైఎస్ ఆర్ సీపీ నాయకులు రామచంద్ర పురం నియోజకవర్గ ఇన్చార్జి పిల్లి సూర్య ప్రకాష్ పాల్గొన్నారు.సీనియర్ దైవ జనులు పలివెల ఎలీయా ఇరువురు చేతులు మీద ప్రార్థించి ప్రారంభించారు. ఈ సందర్బంగా సూర్యప్రకాష్ మాట్లాడుతూ వరప్రసాద్ చాలా మంచి నిర్ణయం తీసుకున్నారని, ఇలాంటి సేవా గుణం చాలా తక్కువ మందిలో ఉంటుందని అన్నారు. అలానే అందరికి ఉపయోగపడేలా బస్ షెల్టర్ ఏర్పాటు చేసి నన్ను పిలిచినందుకు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మరియు నాయకులు గ్రామ ప్రజలు మరియు జుత్తుక పాస్టర్స్ ఫెలోషిప్ సేవకులు పాల్గొన్నారు

## బి జె పి పార్టీ అధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురం లో 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా అమలాపురం ఎర్ర వంతెన వద్ద గల బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ అధ్యక్షతన జాతీయ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, హర్ ఘర్ తిరంగా కార్యక్రమ జోనల్ ఇన్చార్జి నల్లా పవన్ కుమార్ హాజరయ్యారు అధ్యక్షులు మాట్లాడుతూ జిల్లాలో ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు, ఎంతోమంది వీరుల త్యాగఫలం, ఇంకెంతో మంది ప్రాణార్పణ ఎన్నెన్నో తుపాకీల తూటాలకు ఎదురొడ్డి పోరాడి అమరులైన వీరుల హృదయాల నడుమ మనకు ఈ స్వాతంత్రం సిద్ధించిందని అన్నారు,, దేశభక్తి అనే ఒక మహత్తరమైన ఆయుధంతో భారతీయులందరూ ఈరోజు ఈ స్వాతంత్ర దినోత్సవ పండుగని జరుపుకుంటున్నారని అన్నారు,హర్ ఘర్ తిరంగా జోనల్ ఇన్చార్జ్ నల్లా పవన్ కుమార్ మాట్లాడుతూ, మన ప్రధాన మంత్రివర్యులు నరేంద్ర మోదీ ప్రతి ఇంటిపై జెండా ఆవిష్కరణ కుటుంబ సమేతంగా పిల్లలతో చేయాలని ఒక వరవడినితీసుకువచ్చి పిలుపివ్వడం ఆ పిలుపుని అందుకుని ప్రజలందరూ పాటించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు, ప్రతి ఒక్కరూ దేశభక్తిని ఎప్పుడూ చాటుతూ ఉండాలని, దేశానికి విచ్ఛిన్న శక్తులు ఎదురైనప్పుడు యుద్ధానికి సిద్ధంగా ఉండి దేశం వైపు నిలబడాలని ముఖ్యంగా విద్యార్థిని విద్యార్థులు యువకులందరూ మన స్వాతంత్ర కోసం పోరాటం సమరయోధులు గురించి, పుస్తకాల ద్వారా తెలుసుకుని, ప్రతి ఒక్కరూ ఆచరణలోకి తీసుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో అమలాపురం పట్టణ అధ్యక్షులు అయ్యల భాస్కరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శిలు చీకురుమిల్లి శ్రీనివాసరావు, సలాది వీరబాబు,బండి శ్రీనివాస్ ఇళ్ల సత్యనారాయణ, డి రామవర్మ,



చెరుకూరి గోపాలకృష్ణ, గంగన్న స్వామి, అరిగెలనాని, బొంతు శివాజి ,జయలక్ష్మి,సంసాని రత్నకుమార్ ,కవులూరి వెంకట్, సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు

## మహిళలకు నెరవేర్చిన ఉచిత బస్సు హామీ...

**ఉచిత ఆర్టీసీ బస్సు ప్రారంభోత్సవం లో ఎమ్మెల్యే వేగుళ్ళ...**

**ఉచిత ఆర్టీసీ హామీ అమలుపై మహిళా లోకం హర్షం...**

**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...** మండపేటలో మహిళల కోలాహలంతో సందడి నెలకొంది. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని ఉచితం చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్త్రీ శక్తి పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించడంతో మహిళల మోములు చిరునవ్వులతో వికసించాయి. మండపేట లో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలు పండుగ వాతవరణం లా సందడి చేశారు. కాగా మండపేట లో ఈ పథకాన్ని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ప్రారంభించారు. తొలుత ఆయన మండపేట బస్టాండ్ సెంటర్ లో కొబ్బరికాయలు కొట్టి, పచ్చ జెండా ఊపి బస్సును ప్రారంభించారు. ఆయన చే మహిళలకు ఉచిత టికెట్ లను అందజేసి వారితో కలిసి కొద్ది దూరం ప్రయాణించి వచ్చారు. అనంతరం ఆయన మీడియా తో మాట్లాడుతూ మహిళా సోదరీ మణులతో కలిసి ప్రయాణించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. 70వ దశకంలో తమది బస్సు వ్యాపారమేనని పేర్కొన్నారు. తిరిగి ఆ రోజులు గుర్తు చేసుకుంటూ బస్సులో ప్రయాణించడం చాలా ఆనందంగా ఉందన్నారు.



ముఖ్యంగా చంద్రన్న పాలన మహిళల పాలిట వరమన్నారు. ఆయన పరిపాలనలో ఎప్పుడూ మహిళలకు పెద్ద పీట వేశారన్నారు. ఎన్నికలప్పుడు రాష్ట్రమంతటా ఉచిత ప్రయాణం హామీ ఇవ్వకపోయినా ఇప్పుడు మాత్రం రాష్ట్రమంతటా పథకాన్ని అమలు చేస్తూ మహిళల హృదయాల్లో నిలిచిపోయారన్నారు. ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వని హామీలను అమలు చేస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కే దక్కుతుందన్నారు. ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలలో దాదాపు 90 శాతం హామీలు తొలి ఏడాది లోనే అమలు చేశామన్నారు. ప్రతీ మహిళకు నెలకు 1500 రూపాయలు ఇచ్చే పథకం ఒక్కటే మిగిలి ఉందన్నారు. అది కూడా ఇప్పటికే అమలు చేయాల్సి ఉందని, అయితే గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఇష్టానుసారంగా అప్పులు చేసి వెళ్ళి పోవడంతో కేవలం వడ్డీలు నిమిత్తమే ఏడాదికి 32 వేల కోట్లు చెల్లించాల్సి వస్తుందన్నారు. ఈ కారణంగానే ఒక్కో పథకం అమలు చేసుకుంటూ రావాల్సి వస్తుందన్నారు. త్వరలోనే నూరు శాతం హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేసి తీరుతుందని వేగుళ్ళ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండపేట మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్, బిజెపి సీనియర్ నాయకులు కోన సత్యనారాయణ, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ కోటిపల్లి వివి సాయి రామ్, నల్లమిల్లి వీర్రెడ్డి,టీడీపీ, జనసేన, బీజేపీ ముఖ్య నేతలు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

### అమలాపురం లయన్స్ క్లబ్ నందు ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...

**జాతీయ జెండాను ఆవిష్కరించిన క్లబ్ అధ్యక్షుడు సూదా గణపతి.**



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురంలోని లయన్స్ క్లబ్ నందు 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం అత్యంత ఘనంగా జరిగాయి. పట్టణంలోని స్థానిక కాలేజ్ రోడ్ నందుగల క్లబ్ కార్యాలయం వద్ద అధ్యక్షుడు లయన్ సూదా గణపతి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహెూన్నతుల త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతం త్ర్యమని పేర్కొన్నారు. వీరుల త్యాగంతో వచ్చిన స్వాతంత్రాన్ని కాపాడుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని వెల్లడించారు. స్వాతంత్ర్య సమర యోధులను స్మరిస్తూ వారిని స్పూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు కొనసాగా లని అయన పేర్కొన్నారు. దేశ ప్రజలకు లయన్స్ క్లబ్ అందిస్తున్న సేవలను గణపతి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి లయన్ బి వి హనుమంతరావు, కోశాధికారి లయన్ జి.నాగేశ్వరరావు, లయన్ సుగ్గ గోపాలకృష్ణ (గోపి) లయన్ వరదా శ్రీరామచంద్ర మూర్తి, లయన్ పెనుమాల చిట్టిబాబు, లయన్ చిక్కాల సతీష్, లయన్ గుమ్మళ్ళ అచ్యుత రామయ్య (తాతయ్య కాపు) లయన్ కూచిమంచి దత్తా త్రేయ లయన్ వంకాయల రాజా పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు

### ఆదిత్య స్కూల్లో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** అమలాపురం గొల్లగూడెం ఆదిత్య పాఠశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా కోటిపల్లి సత్యనారాయణ మూర్తి (రిటైర్డ్ ఎం. ఇ .ఓ )వారి చేతులు మీదుగా త్రివర్ణపతాకావిష్కరణ జరిగింది. విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో దేశభక్తిని చాటుకున్నారు.దీనిలో భాగంగా విద్యార్థులు నిర్వహించిన పిరమిడ్స్ ప్రదర్శన అందరినీ ఆకర్షించింది. చివరిగా విద్యార్థులను ఉద్దేశించి సత్యనారాయణ మూర్తి స్వాతంత్ర దినోత్సవం గురించి చక్కని సందేశాత్మక ఉపన్యాసం ఇచ్చారు. ప్రిన్సిపల్ లక్ష్మీ దేవి విద్యార్థులను ఉద్దేశించి నేటిబాలలే రేపటి పౌరులు అని వారిలో దేశభక్తి పెంపోందేలా ఉపన్యసించారు.ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ ఎన్. శేషా రెడ్డి ,డైరెక్టర్ ఎన్. శ్రుతి రెడ్డి , ప్రిన్సిపల్ కె. లక్ష్మీదేవి విద్యార్థులకు ,ఉపాధ్యాయులకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

### స్వాతంత్ర్య దినోత్సవం సందర్బంగా స్త్రీ శక్తి పథకం అమలు.



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో భాగమైన “స్త్రీ శక్తి” మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని స్థానిక ఆర్టీసీ డిపోలో ప్రారంభించిన అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ , ఆర్డీవో మాధవి , రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడు తూ ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం హామీని నిలబెట్టుకున్న ఘనత రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడి కే దక్కుతుందని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు కొనియాడారు. సుపరిపాలనలో భాగంగా ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా సీఎం చంద్రబాబు పాటిస్తున్నారన్నారు. ప్రభుత్వంపై ఎంతో భారం పడుతున్నప్పటికీ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కూటమి ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు

# ఎడిటర్ వాయిస్

## అలుపెరుగని పోరాట యోధుడు

భారత దేశంలో సర్దార్ లుగా పేరొందిన ప్రముఖులలో ఒకరు సర్దార్ వల్లభభాయి పటేల్. మరొకరు సర్దార్ గౌతు లచ్చన్న. ఒకరిది దేశస్థాయిలో, మరొకరిది రాష్ట్ర స్థాయిలో రాణించారు. సర్దార్ అంటే సేనాని. స్వాతంత్ర్యోద్యమ పోరాట వీరునిగా ఎన్నో ఉద్యమాలు నడిపిన కురువృద్ధుడు సర్దార్ గౌతు లచ్చన్న. జమీందారీ వర్గాల వ్యతిరేక పోరాట వీరునిగా ప్రజాహృదయాలలో లచ్చన్న స్థానం చెక్కు చెదరనిది. గౌతు లచ్చన్న (ఆగష్టు 16, 1909 - ఏప్రిల్ 19, 2006) సాహసానికి, కార్యదక్షతకు మెచ్చి ప్రజలిచ్చిన కితాబే సర్దార్. సర్దార్ గౌతు లచ్చన్న, వి.వి.గిరి, నేతాజి సుభాష్ చంద్రబోస్, జయంతి ధర్మతేజ, మొదలగు అనేకమంది జాతీయ నాయకులతో కలిసి భారత దేశ స్వాతంత్ర్య పోరాటాలలో పాల్గొని, అనేక పర్యాయాలు జైలుకు వెళ్ళారు. ప్రకాశం పంతులు, బెజవాడ గోపాల రెడ్డి మంత్రివర్గంలో మంత్రి పదవి నిర్వహించిన లచ్చన్న, మద్యపాన నిషేధం విషయంలో ప్రకాశం పంతులుతో విభేదించి, అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి, ప్రకాశం ప్రభుత్వ పతనానికి కారణభూతుడయ్యారు. చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు మద్దతు ప్రకటించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనకు నాటి ఉద్యమ నేత మర్రి చెన్నారెడ్డితో చేతులు కలిపారు. తెలంగాణా రాష్ట్ర అవసరాన్ని, ఔచిత్యాన్ని వివరిస్తూ పుస్తకం వ్రాశాడు. ఇందిరాగాంధి అత్యవసర పరిస్థితి విధించినప్పుడు వ్యతిరేకించి, స్వేచ్ఛ కోసం పోరాడారు. చౌదరి చరణ్ సింగ్, జయప్రకాష్ నారాయణ, మసాని లతో కలిసి పనిచేశారు. తెలుగులో మంచి ఉపన్యాసకుడుగా, రాజాజి ఉపన్యాసాల అనువాదకుడిగా, చరిత్ర ముద్ర వేయించుకున్న బడుగువర్గ పోరాట యోధుడు లచ్చన్న. సర్దార్ గౌతు లచ్చన్న. ఉత్తర కోస్తా కళింగసీమలో ఉద్దానం ప్రాంతాన (నాటి గంజాం జిల్లా) సోంపేట తాలూకాలో బారువా అనే గ్రామంలో 1909 ఆగష్టు 16 వ తేదీన ఒక సాధారణ బీద గౌడ కుటుంబములో గౌతు చిట్టయ్య, రాజమ్మ దంపతులకు జన్మించారు. బారువాలో గల ప్రాథమిక పాఠశాలలో 1916లో చేరి, పాఠశాలలో 8 వ తరగతి వరకు చదివి, ప్రక్కనే ఉన్న మందసా రాజావారి హైస్కూల్లో 9 వ తరగతిలో చేరి, పరీక్ష తప్పాడు. శ్రీకాకుళంలో ఉన్నత పాఠశాలలో చేర్పించగా, అక్కడ జగన్నాథం పంతులుగారి ఇంటిలో ఉండి చదువు సాగించారు. ఆ స్కూల్లో డ్రిల్ మాష్టారు నేమాని నరసింహమూర్తి శిక్షణలో జాతీయ భావాల్ని అలవర్చుకున్నారు. లచ్చన్నకు ఆనాటికి 21 సవంత్సరాలు. 1929-30 విద్యా సంవత్సరం మెట్రిక్యులేషన్ చదువుతుండగానే 21వ ఏట గాంధీజీ పిలుపువిని విద్యకు స్వస్తి చెప్పి స్వాతంత్ర్యోద్యమంలో దూకారు. 1930 లో మహాత్మాగాంధీ ఉప్పు సత్యాగ్రహానికి పిలుపినిచ్చారు. దీనికి ప్రభావితుడైన లచ్చన్న బారువా సమీపంలో ఉన్న సముద్రపు నీరుతో ఉప్పు తయారుచేసి ఆ డబ్బుతో ఆ ఉద్యమాన్ని నడిపారు. విదేశీ వస్తు బహిష్కరణోద్యమంలో పాల్గొని అందరూ చూస్తుండగానే తన విలువైన దుస్తులను అగ్నికి అహుతి చేశారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొంటున్నప్పుడు లచ్చన్నను అరెస్టు చేసి టెక్కలి, నరసన్నపేట సబ్ జైళ్లల్లో నలభై రోజులు ఉంచారు. కోర్టు తీర్పు మేరకు మరో నెల రోజుల శిక్షను అతను బరంపురం జైల్లో అనుభవించవలసి వచ్చింది. 1932 వ సంవత్సరంలో శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొంటున్న లచ్చన్నను రాజమండ్రి జైల్లో ఐదు మాసాలు ఉంచారు. అంటరానితనం నిర్మూలన. అంటరానితనం మీద కత్తి ఝుళిపించాడు లచ్చన్న. అతను నడిపిన హరిజన సేవా సంఘాలు, చేపట్టిన హరిజన రక్షణ యాత్రలు ప్రజలను బాగా ప్రభావితం చేశాయి. బారువా గ్రామ వీధుల్లో యువజనులను వెంట వేసుకొని భజన గీతాలు పాడుతూ వెళుతుంటే గ్రామమంతా దద్దరిల్లుతున్నట్లు కనిపించేది. సవర్ణులలో ఆశ్చర్యం, హరిజనులలో ఆశలు రేకెత్తించేవి. రాత్రి పాఠశాలలు నిర్వహించి బడుగు వర్గాల విద్యాభివృద్ధికి అతనెంతో కృషి చేశాడు. హరిజనులకు దేవాలయాలలో ప్రవేశం కలిగించారు. లచ్చన్న చేసిన ఆర్థిక సహాయంతో కుశాగ్రబుద్ధులైన ఎందరో హరిజన విద్యార్థులు ఉన్నత స్థానాల నలంకరించారు. ఆచార్య గోగినేని రంగాతో లచ్చన్న స్నేహం రాష్ట్ర రాజకీయాలలో ఒక నూతన శకాన్ని ఆరంభించింది. మహాత్మాగాంధీ, పండిట్ నెహ్రూ గురు శిష్య సంబంధం లాంటిదే రంగా- లచ్చన్నల సంబంధం. 1935లో రాష్ట్రంలో కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ శాఖ ఏర్పడినప్పుడు దానికి అతను సభ్యుడుగా ఎన్నికయ్యాడు. ఆ రోజుల్లో రైతు సంఘాలు కాంగ్రెస్ పార్టీలోని అంగాలే. 1939లో త్రిపురలో జరిగిన అఖిలభారత కాంగ్రెస్ మహాసభ, కిసాన్ సభలను ఆంధ్రలోని పలాసాలో జరపాలని తీర్మానించారు. రాహుల్ సాంకృత్యాయన్ ఈ సభలకు అధ్యక్షత వహించారు. ఈ సభలు జయప్రదం కావడానికి ప్రధానకారకుడు లచ్చన్నే. దీనితో ఆయన పేరూ, ఆయన కార్యదీక్ష దేశమంతటా తెలిసింది. లచ్చన్న అనేక కిసాన్ ఉద్యమాలు నడిపి ఆ రోజుల్లో జమీందార్ల పక్కల్లో బల్లెంగా తయరైనారు. 1942లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న లచ్చన్నను ప్రభుత్వం అతి ప్రమాదకరమైన వ్యక్తిగా గుర్తించి, ఆయనను పట్టి యిచ్చిన వారికి పదివేల రూపాయల బహుమతిని ప్రకటించింది. చివరకు ప్రభుత్వమే అతనిని బంధించి మూడేళ్ళు జైల్లో ఉంచి 1945 అక్టోబరులో విడుదల చేసింది.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# పుంభావ సరస్వతి వానమామలై



తెలుగుదేశం ఆధునికపు కవితా పోకడలకు అలవాటు పడిన కాలమది. భావకవిత్వం, అభ్యుదయ కవిత్వం, వచనకవిత్వం లాంటి ఎన్నో నూతన సాహిత్య ప్రయోగాలాతో వర్ధిల్లుతున్న కాలంలో, ప్రాచీన కవితారీతులతో ప్రజలను మెప్పించిన కవి వానమామలై. అమూల్య సాహిత్య సంపదను తెలుగువారి కందించిన అద్వితీయ కవితా విశారదుడు, వాగీశ్వరీ మంత్ర సిద్ధిని పొందిన మహనీయుడు పుంభావ సరస్వతి వానమామలై వరదాచార్య. ఒక మహాకవి పోతన చరిత్రను మరోకవి గ్రంథస్థం చేయడం విశేషమే మరి. వానమామలై (1914-1984), 1914 ఆగస్టు 16న వరంగల్ జిల్లా మడికొండ గ్రామంలో వైఖానస బ్రాహ్మణుల పండిత కుటుంబంలో జన్మించారు. రైతు కుటుంబములో జన్మించిన వరదాచార్యులు ఏడవ తరగతి వరకు మాత్రమే చదివి ఎల్... సంస్కృతాంధ్ర సాహిత్యం, తార్కికం, వేదాంతం, వ్యాకరణాలను అభ్యసించారు. సంస్కృతం, తెలుగు, ఉర్దూ, హిందీ, ద్రవిడం, మరాఠీ, ఇంగ్లీషు భాషలలో పట్టు సాధించారు. హరికథాగానంలో ప్రావీణ్యతను సంతరించుకున్నారు. ఈయన అన్నలైన వానమామలై వేంకటాచార్యులు, వానమామలై లక్ష్మణాచార్యులు, వానమామలై జగన్నాథాచార్యులు కూడా సాహిత్యకారులే. కాళోజీ, పల్లా దుర్గయ్య, ఆచార్య బిరుదురాజు రామరాజువంటి సాహితీ దిగ్గజాలు మడికొండకే చెందిన వారేకాక, ఆయన ఆత్మీయులు కూడా. ఆయన సహజ పాండిత్యాన్ని గుర్తించిన అప్పటి హైదరాబాద్ రాష్ట్ర ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు ప్రత్యేక ఉత్తర్వుల ద్వారా నిజామాబాద్ జిల్లా దోమకొండ జనతా కళాశాలలో సాంస్కృతిక కార్యక్రమ నిర్వాహకుడిగా నియమించారు. తర్వాత ఆంధ్ర సారస్వత పరిషత్తునుండి విశారద పట్టా పుచ్చుకున్నారు. విశారద పూర్తయ్యాక చెన్నూర్ ఉన్నత పాఠశాలకు బదిలీ అయ్యి 13 సంవత్సరాలు ఉపాధ్యాయుడిగా పనిచేసి 1972లో పదవీ విరమణ చేశారు. చెన్నూరులో వేదపాఠశాల నెలకొల్పారు. 1972లో అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పి.వి.నరసింహారావు శాసనమండలికి నామినేట్ చేయగా 1978 వరకు శాసనమండలి సభ్యుడిగా కొనసాగారు. 1968లో పోతన చరిత్రము గ్రంథానికి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ అవార్డు, 1971లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ విశిష్ట సభ్యత్వము, 1973లో కరీంనగర్ జిల్లా కోరుట్లలో భారతీ సాహిత్య సమితి వారిచే గండపెండేరం, స్వర్ణ కంకణం, రాత్నాభిషేకం,1976లో సంపూర్ణానంద సంస్కృత విశ్వ విద్యాలయం, వారణాసి వారిచే డి.లిట్ వాచస్పతి గౌరవ పట్టా పొందారు. అభినవ కాళిదాసు, మహాకవి శిరోమణి, ఆంధ్ర కవిత ఉత్ప్రేక్ష చక్రవర్తి, అభినవ పోతన, ఆంధ్ర కవివతంస, మధురకవి, కవి కోకిల, కవిశిరో వతంస తదితర బిరుదాంచితులైనారు. తెలంగాణ ప్రజలను జాగృతం చేసేందుకు హైదరాబాద్ రాజ్యంలో (తెలంగాణ) నిజాం నియంతృత్వ పాలనను వర్ణిస్తూ అనేక పాటలు, పద్యాలు రాశారు. పౌరాణికుడిగా ప్రదర్శనలు ఇచ్చారు. హరికథలు, పురాణాలు చెప్పారు. "పోతన చరిత్రము" వ్రాసి "అభినవ పోతన"గా వాసికెక్కిన వానమామలై తెలంగాణా కవులలో అగ్రగణ్యుడు, అపూర్వ సాహితీ దురంధరుడు.... దాశరథి కృష్ణమాచార్యులకు అతి సన్నిహితులు, ఆచార్య సి. నారాయణరెడ్డికి అత్యంత ఆప్తుడు, ఎన్నో గేయకృతులు, వ్యాసాలు, నాటకాలు, బుఱ్ఱకథలు ఎన్ని వ్రాసినా.. తెలుగు సాహిత్యంలో ఆయనకు సుస్థిర స్థానాన్ని సముపార్జించి పెట్టింది "పోతన చరిత్రము". మహాభాగవత కర్త మహాకవి బమ్మెర పోతన్న జీవిత విశేషాలను అద్వితీయ ప్రబంధంగా అందించిన ఘనత మన వరదన్నదే.

అలా తెలుగు రచయితల సంఘం ఆయనకు "అభినవ పోతన" బిరుదునిచ్చి సత్కరించింది.ఆయన వరదన్న పుట్టి పెరిగింది మడికొండలోనే అయినా స్థిరపడింది తాత ముత్తాతల ఊరైన చెన్నూరులోనే. 'వరదన్నకు చిన్ననాటనే బాల్యగురువైన కాళోజీ రంగారావు శ్రీరామ తారక మంత్రోపదేశం గావించారు. మంథెనవాసి మేనమామ తిరువరంగం గోపాలాచార్యులు వాగీశ్వరి మంత్రోపదేశం చేయగా, ఖాజీపేట సమీపంలోగల మెట్టుగుట్టపై ఎనభైరోజులు కఠోరదీక్షతో ఉపాసించి వాణీ కటాక్ష వరసిద్ధిని పొందినట్లు చెపుతారు. ఇతని శతజయంతి ఉత్సవాలు 18-8-2011 నుండి 18-8-2012 వరకు జరిగాయి. ఈ సందర్భంగా అనేక సభలు సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నూర్ లోని జగన్నాథ ఆలయానికి ఎదురుగా ఉన్న స్థలంలో ఆయన కాంస్య విగ్రహాన్ని నెలకొల్పారు. క్షయవ్యాధి పీడితుడై, ఊపిరి తిత్తులకు పది సార్లు శస్త్రచికిత్సతో ఒక ఊపిరితిత్తితోనే కడదాకా జీవించి,1984, అక్టోబరు 30నఈ లోకాన్ని వీడి వెళ్ళారు.

# సిద్ధి పొందిన తాపసి రామకృష్ణుడు



స్వామి వివేకానంద గురువు అయిన స్వామి రామకృష్ణ పరమహంస,(గదాధర్ ఛటోపాధ్యాయ) (ఫిబ్రవరి 18, 1836 – ఆగష్టు 16, 1886) విభిన్న మతాలు భగవంతుడిని చేరడానికి విభిన్న మార్గాలు అని అనుభవపూర్వకంగా మొట్ట మొదటి సారిగా ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయులు. భారతీయ జాతీయతపై రామకృష్ణ పరమహంస ప్రభావం అలేఖ్యం. హిందూ మతం లోని మూఢ నమ్మకాలు అధిక సంప్రాదాయాలను కొంతవరకు తొలగించి, హిందూ మతాన్ని ఇస్లాం, క్రైస్తవ మతాల సవాళ్లకు ధీటుగా నిలబెట్టిన మహనీయుడు రామకృష్ణుడు. అన్ని మతాల సారాన్ని ఆమూలాగ్రంగా ఆస్వాదించడం లక్ష్యంగా అవిరళ కృషి చేసి, సిద్ధి పొందిన తాపసి ఆయన. అన్ని మతాలు భగవం తుని చేరడానికి విభిన్న మార్గాలని అనుభవ రీత్యా మొదటి సారి ప్రపంచానికి చాటి చెప్పిన ఆధ్యాత్మిక గురువు. 1836 ఫిబ్రవరి 18న పశ్చిమ బెంగాల్ లోని హుగ్లీ జిల్లాలో కామార్పుకూర్ గ్రామంలో ధార్మిక పేద బ్రాహ్మణులైన క్షుదీరాం, చంద్రమణీ దేవికి జన్మించారు. బాల్యం నుండీ ప్రకృతి ఆరాధకునిగా, సాధు సజ్జన ప్రసంగాలలో ఆసక్తి కనబరుస్తూ, వారికి సేవలందించే వారు. బయట ప్రపంచంతో సంబంధాలను పక్కనపెట్టి ప్రకృతిని ఆస్వాదిస్తూ గడిపేవారు. ఉపనయనం కాగానే మొదటి భిక్ష ఒక శూద్ర యువతి వద్ద పొందుతానని మాటిచ్చి, పట్టుబట్టి, ఎందరు చెప్పినా వినక, యువతికి ఇచ్చిన మాటను నిలబెట్టుకుని, సాంప్రదాయ మార్పుకు శ్రీకారం చుట్టారు. 5 ఏళ్ళ శారదా దేవితో ఆయన పెళ్ళి కాగా, శారద... రామకృష్ణుని మొదటి శిష్యురాలుగా మారింది. తాను గురువుల వద్ద నేర్చుకున్న విద్యలన్నీ ఆమెకు నేర్పారు. ఆమె గ్రహణ శక్తికి మెచ్చి ఆమెను త్రిపుర సుందరి శక్తిగా పూజించడము మొదలు పెట్టారు. ఆమెను సాక్షాత్ కాళికాదేవిలా భావించి పూజించారు. ఆమెను కూడా తనంతటి వారిగా తీర్చిదిద్దారు. శారదా రామకృష్ణుల సంబంధము సామాన్య మానవులు అర్థము చేసుకోలేరని భావించేవారు. చాలా కాలము అమెతో గడిపిన తరువాత రామకృష్ణుడు వారి బంధము ఆధ్యాత్మికమైనదని నిర్ణయించారు. తండ్రి మరణానంతరం పెద్దన్న రాంకుమార్ కలకత్తాలో సంస్కృత పాఠశాల నడుపుతూ, పౌరోహిత్యం చేస్తున్న క్రమంలో, రాణి రాషమొణి అనే యువతి దక్షిణేశ్వర్ కాళీమాత గుడి కట్టించగా, రాంకుమార్ పూజారిగా, రామకృష్ణుడు దేవతను అలంకరించే వారు. రాంకుమార్ మరణించాక, ఆయనే పూజారిగా మారారు. గుడిలో ఉన్నది. రాతి విగ్రహమా? లేక సజీవమా తెలుసుకునేందుకు రేయిం బవళ్ళు చేసిన కఠోర ప్రార్థన ద్వారా అమ్మవారి దర్శన భాగ్యం ఆయనకు కలిగింది. మనిషికి చేసేలాగే విగ్రహానికి సేవలు చేసేవారు. స్వామి రామకృష్ణ పరమహంస తన తంత్ర సాధనలో భాగంగా వివిధ గురువుల మార్గదర్శకత్వం క్రింద వైష్ణవ భక్తి గురించి, అద్వైత వేదాంతం గురించి తెలుసుకున్నారు. అన్ని మతాల పరమ సత్యాన్ని గ్రహించారనే ప్రచారంతో అన్ని మతాల వారూ ఆయన దర్శనానికి వచ్చేవారు. అనేకమంది విదేశీయులు ఆధ్యాత్మికతకు ప్రభావితమై, రామకృష్ణుని అనుసరించారు కూడా. తోతాపురి అనే సాధువు అద్వైతాన్ని బోధించారు. భైరవీ బ్రాహ్మణి అనే ఆమె ఆయనకు భక్తిభావంలో భగవత్ సాక్షాత్కారమును ఉపదేశించారు. తద్వారా మూడు రోజులలోనే నిర్వికల్ప సమాధిని పొందిన మహనీయుడు. జ్ఞానాన్ని సంపాదించడానికి, మానవ ఉనికికి సంబంధించిన అంశాల గురించి తెలుసు కోవాలని పరితపించారు. క్రమంగా ఆయన తన జీవితానికి గల పరమార్ధాన్ని అర్థం చేసుకున్నారు. తాను ఏమి కోరుకుంటున్నాడో ఆ దిశగా అడుగులు వేసి చివరికి ఫలితం సాధించారు. బెంగాలీ గ్రామీణ కుటుంబంలో జన్మించిన రామకృష్ణ , తర్వాతి కాలంలో భగవత్, ఆత్మసాక్షాత్కారం పొంది, తర్వాత ఇస్లాం క్రైస్తవ మార్గాల సాధన ద్వారా ఫలితం పొందారు. స్వామి వివేకానంద నిజంగా భగవదనుభవం పొందిన వారిని అన్వేషిస్తూ... ఎందరినో కలిసి నిరాశకు లోనై, చివరికి రామకృష్ణులను కలిశారు. "మహాత్మా మీరు భగవంతున్ని చూసారా?" అని ప్రశ్నించి సానుకూల సమాధానం పొందారు. రామకృష్ణులు కేవలం స్పర్శతో ఆధ్యాత్మిక అనుభవాలను ప్రసాదించారు. అలా వివేకానంద ఆయన శిష్యులుగా మారారు. రామకృష్ణుడు తన ప్రత్యక్ష శిష్యులకు సన్యాసము ఇవ్వడము ద్వారా రామకృష్ణ మిషన్ ను స్వయముగా ప్రారంభించగా, స్వామీ వివేకానంద రామకృష్ణుని సందేశాలను పాశ్చాత్య దేశాలకు వ్యాపింప చేశారు. తాము చని పోయే ముందు తమ ఆధ్యాత్మిక శక్తులన్నీ వివేకానందునికి ధారవోసి, 1886 ఆగస్టు 16న మహా సమాధిని పొందారు. స్వార్థం నుండి విడివడితే భగవంతుడిని పొంద వచ్చునని నిరూపించి చూపారు.

# సెట్లో శ్రమ ... బడ్జెట్‌లో భారం

తెలుగు సినిమా పరిశ్రమలో ఇటీవలి కాలంలో సినీ కార్మికుల వేతనాల పెంపుదల అంశం మళ్లీ ప్రధాన చర్చా విషయమైంది. దాదాపు 24 విభాగాలకు పైగా చెందిన టెక్నీషియన్లు, కూలీలు, సహాయక సిబ్బంది ప్రస్తుత ద్రవ్యోల్బణ పరిస్థితుల్లో జీవన వ్యయాలకు సరిపడేలా వేతనాలు పెంచాలని గళం ఎత్తుతున్నారు. ప్రస్తుతం సెట్ కార్పెంటర్‌లు రోజుకు సగటు రూ. 1,200 నుండి రూ. 1,500 వరకు, లైటింగ్ అసిస్టెంట్లు రూ. 1,000 నుండి రూ. 1,400 వరకు, మేకప్ ఆర్టిస్టులు రూ. 1,500 వరకు, డ్రైవర్లు రూ. 1,200 వరకు, జూనియర్ ఆర్టిస్టులు రోజు రూ. 800 నుండి రూ. 1,000 వరకు వేతనం పొందుతున్నారు. అయితే పెరుగుతున్న కిరాయిలు, ఆహార ధరలు, వైద్య ఖర్చులు, పిల్లల విద్య వ్యయాలను దృష్టిలో ఉంచుకుని, ఈ వేతనాలను కనీసం 30 నుండి 50 శాతం వరకు పెంచాలని కార్మికులు కోరుతున్నారు. అంటే, సెట్ కార్పెంటర్‌ల వేతనం రూ. 1,800 నుండి రూ. 2,200కు, లైటింగ్ అసిస్టెంట్లది రూ. 1,500 నుండి రూ. 2,000కు, జూనియర్ ఆర్టిస్టులది రూ. 1,200 వరకు పెంచాలని డిమాండ్ ఉంది. ఈ సమస్యను పరిష్కరించాలన్న ఉద్దేశంతో సినీ కార్మిక సంఘాలు ఇటీవల పలు సమావేశాలు నిర్వహించి, వేతనాల పెంపు అంశాన్ని నిర్మాతల మండలికి అధికారికంగా వినిపించాయి. సమ్మెకు దిగే పరిస్థితులు రాకూడదని కోరుకుంటూ ఒక గడువు విధించి, ఆ లోగా పెంపు అమలు చేయకపోతే షూటింగ్‌లు నిలిపి వేస్తామని హెచ్చరించారు. నిర్మాతల మండలి ఈ డిమాండ్‌ను ప్రారంభంలో జాగ్రత్తగా స్వీకరించింది. ప్రస్తుత పరిస్థితుల్లో సినిమా నిర్మాణ ఖర్చులు భారీగా పెరిగాయని, డిజిటల్ ప్రమోషన్ వ్యయాలు, మల్టీప్లెక్స్ పంపిణీ శాతం, ఒటిటి పోటీ, విదేశీ చిత్రాల ప్రభావం వల్ల ఆదాయంపై ఒత్తిడి ఉందని నిర్మాతలు వాదించారు. ముఖ్యంగా తక్కువ బడ్జెట్ సినిమాల నిర్మాతలు అదనపు వేతన భారాన్ని భరించడం కష్టమని, ఇది చిన్న నిర్మాతల వెనకడుగుకు దారితీస్తుందని తెలిపారు. అయినప్పటికీ, కొందరు నిర్మాతలు కార్మికుల శ్రమకు గౌరవం ఇవ్వడం పరిశ్రమ దీర్ఘకాల ప్రగతికి మేలని అభిప్రాయ పడ్డారు. సమస్య తీవ్రతరమవడంతో రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. కార్మిక శాఖ ఆధ్వర్యంలో సినీ కార్మిక సంఘాల నేతలు, నిర్మాతల మండలి ప్రతినిధులు, మధ్యవర్తుల సమక్షంలో పలు విడతల చర్చలు జరిగాయి. ఈ చర్చల్లో వేతనాల పెంపును ఒకేసారి కాకుండా దశలవారీగా అమలు చేయాలని, అత్యవసర విభాగాలకు తక్షణ పెంపు ఇవ్వాలని, మిగిలిన విభాగాలకు వచ్చే ఆర్థిక సంవత్సరంలో పెంపు అమలు చేయాలని నిర్ణయించారు. అదేవిధంగా కార్మికుల కోసం బీమా, వైద్య సహాయం, పింఛన్ పథకాలు, పని గంటల పరిమితి, వారాంత విశ్రాంతి దినం వంటి సంక్షేమ చర్యలను కూడా పరిగణలోకి తీసుకోవాలని అంగీకరించారు. తెలుగు సినిమా చరిత్రలో ఇలాంటి వేతన వివాదాలు పలు సార్లు చోటు చేసుకున్నాయి. 1988లో, 2001లో, 2011లో జరిగిన సమ్మెలు గుర్తించదగ్గవిగా ఉన్నాయి. 1988 సమ్మె 17 రోజులు కొనసాగి, అనేక చిత్రాల విడుదల వాయిదా పడింది. 2001లో కార్మికులు 12 రోజులపాటు పని నిలిపి వేయగా, అప్పట్లో కూడా ప్రభుత్వం జోక్యం చేసుకుని వేతనాలపై రాజీ కుదిర్చింది. 2011లో 10 రోజులపాటు సమ్మె జరగగా, వేతనాలు 20 శాతం పెరిగాయి. ఈ సారి సమస్య పరిష్కార విధానం పూర్వ అనుభవాల కంటే సుస్థిరంగా ఉండాలని వర్గాలు భావిస్తున్నాయి.ప్రస్తుత పరిస్థితుల్లో దీర్ఘకాలిక పరిష్కారం తీసుకు రావాలంటే శాశ్వత విధానం అవసరం. కార్మిక సంఘాలు, నిర్మాతల మండలి, ప్రభుత్వం కలిసి కనీస వేతన ప్రమాణాలను నిర్ధారించే చట్టబద్ధ మార్గదర్శకాలు రూపొందించాలి. ద్రవ్యోల్బణ సూచికలను బట్టి వేతనాల సవరణకు ఆటోమేటిక్ విధానం ఉండాలి.

మరిన్ని వార్తా విశేషాలకై... www.viswamvoice.com




## అన్నదాన సత్రం పొడగట్లపల్లిలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు

**విశ్వం వాయిస్ న్యూస్ రావులపాలెం** స్థానిక రావులపాలెం మండలం పొడగట్లపల్లి గ్రామంలో ఈవో రాధాకృష్ణ ఆధ్వర్యంలో 79వ గణతంత్ర దినోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులకు స్వీట్లు, పెన్నులు పంచి ఈ వేడుకను ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, విద్యార్థిని విద్యార్థులు, నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఈతకోట దుర్గమ్మ ఆలయంలో భక్తులు శ్రావణ శుక్రవారం పూజలు



**విశ్వం వాయిస్ న్యూస్ రావులపాలెం** రావులపాలెం మండలం పరిధిలో ఈతకోట గ్రామంలో జాతీయ రహదారి చెంతన కొత్త సెంటర్ నందు కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం నాడు శ్రావణమాసం ప్రత్యేక పూజలతో సామూహిక వరలక్ష్మి వ్రతం నిర్వహించారు శ్రావణమాసం నాల్గొవ శుక్రవారం పురస్కరించుకుని ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మి వ్రతం పూజల్ని ఆలయ అర్చకులు ఖండవల్లి నారాయణచార్యులు (నాని).ఖండవల్లి శ్రీనివాసాచార్యులు నిర్వహించారు ముత్తైదువులు ఈ పూజలో పాల్గొని వ్రతాన్ని ఆచరించారు పూజలో 16 రకాల పూజ సామాగ్రిని ఆలయ కమిటీ వారు అందజేశారు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దుర్గాదేవి. దుర్గామాత అమ్మవార్లను దర్శించుకుని అన్న ప్రసాదం. తీర్థప్రసాదాలను స్వీకరించారు ఆలయ దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ చైర్మన్ వెలుగట్ల రామకృష్ణ. కమిటీ సభ్యులు పలు ఏర్పాట్లు చేశారు.

## గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తున్నాం....

**కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.....** పూజ్య బాపూజీ ప్రవచించిన గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. శుక్రవారం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా రావులపాలెం క్యాంప్ కార్యాలయంలోనూ, అరటి మార్కెట్ యార్డ్ వద్ద త్రివర్ణ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మువ్వన్నెల జెండాను ఎగరవేశారు. భారతదేశ స్వయం సమృద్ధి దిశగా అడుగులు వేస్తుందని, ఆర్థిక అభివృద్ధిలో ప్రపంచంలోనే మొదటి, రెండవ స్థానాల కోసం పోటీ పడుతుందని వ్యాఖ్యానించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ విలువలను కాపాడుకుంటూ మనందరం ముందడుగు వేయాలని సూచించారు. కొత్తపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. అనంతరం చిన్నారులకు ఎమ్మెల్యే స్వయంగా స్వీట్స్ పంచారు. వారితో కొద్దిసేపు ముచ్చటించారు. భావి భారత పౌరులుగా ప్రతి ఒక్కరూ గాంధీజీ, నేతాజీ, సర్దార్ వల్లభాయ్ పటేల్, అల్లూరి సీతారామరాజు,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వంటి మహనీయుల జీవిత చరిత్రలు తెలుసుకోవాలని, వారి బాటలో పయనించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఆకుల రామకృష్ణ, గుత్తుల రాంబాబు,పాలూరి సత్యానందం,కాసా సాగర్,చిన్న కె వి,కంఠంశెట్టి శ్రీనివాస్,కొప్పిశెట్టి ప్రసాద్ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## అంబాజీపేటలో ఘనంగా 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు.

**అంబాజీపేట విశ్వం వాయిస్ న్యూస్** అంబాజీపేట మండలంలో ఘనంగా 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు అంబరానంటాయి. అన్ని పంచాయతీలలో , ప్రభుత్వ కార్యాలయాల్లో విరిగా జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. అంబాజీపేట ఏఎంసిలో చైర్మన్ చిట్టూరి శ్రీనివాస్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కొర్లపాటి వెంకటేశ్వరరావు, కార్యదర్శి ఐ రమేష్, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.అన్ని ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలల్లో , కళాశాలలో త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. అంబాజీపేట ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు జెండా ఎగరవేశారు. అంబాజీపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఐ రమేష్ కు ఉత్తమ సేవా పురస్కారం లభించింది జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ కార్మిక శాఖ మంత్రి సుభాష్, జిల్లా మార్కెటింగ్ అధికారి విశాలాక్షిల సమక్షంలో ఈఅవార్డును ఆయన అందుకున్నారు. ఈ కార్యక్రమాల్లో కూటమి నాయకులతో పాటు , ప్రజాప్రతినిలో , అధికారులు వివిధ రాజకీయ నాయకుల పార్టీలు పాల్గొన్నారు.



# ఘనంగా 7 9వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్** :-79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ పరిధిలో ఘనంగా జరిగాయి.స్థానిక రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం వద్ద రెవెన్యూ డివిజనల్ అధికారిని దేవరకొండ అఖిల జాతీయ పతాక ఆవిష్కరించి,వందనం చేశారు.అనంతరం ఆర్డీఓ అఖిల మాట్లాడుతూ భారతదేశం ప్రపంచంలో నాలుగో స్థానంలో ఉందని,ప్రతి పౌరుడు తమ బాధ్యత తెలుసుకుని ప్రవర్తిస్తే మూడో స్థానాన్ని చేరుకోవచ్చని అన్నారు. అలానే ప్రతి పౌరుడికి హక్కులతో పాటుగా బాధ్యతలు ఉంటాయని, బాధ్యత కలిగిన పౌరునిగా పర్యావరణ పరిరక్షణ, సమాజ హితం,స్వచ్ఛత పరోపకారం చేసే గుణం, సమాజం పట్ల బాధ్యత కలిగి వ్యవహరించాలని విద్యార్థులకు సూచించారు. ప్రస్తుత కాలంలో టెక్నాలజీ మరియు సైన్స్ ను అదుపుచ్చుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు.అనంతరం జాతీయగీతం వందేమాతరం ఆలపించి విద్యార్థులకు పెన్నులు, మిఠాయిలు పంచారు.ఈ కార్యక్రమంలో రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ సిబ్బంది, విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# మండపేటలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

వాడా వాడా లలో జాతీయ గీతాలపన ,జండా వందనాలతో తమ దేశభక్తి చాటారు...

**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...** పురపాలక సంఘం వద్ద స్వాతంత్ర దినోత్సవ వేడుకలు... మండపేట పట్టణంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి జండా వందనాలు,జాతీయ గీతాలతో దేశభక్తి చాటారు.ఇందులో భాగంగా మండపేట పురపాలక సంఘంలో మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వేగుళ్ళ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ల మాట్లాడుతూ బ్రిటిష్ వారి బానిసత్వం నుండి మనకు స్వాతంత్రం ఇచ్చిన మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తొలుత గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం విద్యార్థులు జాతీయ గీతాన్ని ఆలపించారు, అందరికీ మిఠాయి పంచిపెట్టి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్, కమిషనర్ టీవీ రంగారావు, బిజెపి సీనియర్ నాయకులు కోన సత్యనారాయణ, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**టిడ్కో అపార్ట్మెంట్లు వద్ద పంద్రాగస్టు వేడుకలు...**

మండపేట గొల్లపుంత టిడ్కో అపార్ట్మెంట్లు వద్ద టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షులు మెకానిక్ కరీం ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్, ఏపీ ఎమ్మార్పీఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బుంగ సంజీవ్ లు పాల్గొన్నారు. జాతీయ పతకాన్ని ప్రకాష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంపిణీ చేశారు.మండపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మేడింటి సూర్య ప్రకాష్,కూటమి నాయకులు టిట్కో అపార్ట్మెంట్ వాసులు పాల్గొన్నారు.

**జడ్పీ ఉన్నత పాఠశాలలో వేడుకలు...**

మండపేట డాక్టర్ పాలడుగుల సత్యవతి చంద్రమౌళి జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వేగుళ్ల పాల్గున్నారు. ఈ సందర్భంగా అమరుల త్యాగ ఫలితమే దేశానికి స్వాతంత్రాన్ని తెచ్చిందని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు.జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ముంగర వెంకటరాజు అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి,మాజీ చైర్మన్ చుండ్రు వరప్రసాద్ తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గడి సత్యవతి, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ పాలడుగుల చంద్రమౌళి, విద్యా కమిటీ చైర్మన్ వి సత్య ప్రియలు హాజరయ్యారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. హెచ్ఎం ముంగర వెంకటరాజు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం కోసం అనేకమంది పోరాడారని పేర్కొన్నారు. వారి పోరాటాల స్ఫూర్తిని ప్రతి ఒక్కరు గ్రహించి దేశభక్తులుగా మారాలని కోరారు.మండపేట ఫ్రెండ్స్ అండ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాలడుగుల సత్యవతి చంద్రమౌళి పాఠశాలకు చెందిన ఎడ్ల రమ్యకు రూ 10 వేలు నగదు బహుమతి అందించారు. సంకస్ జువెలరీస్ సంక నారాయణరావు రాజకుమారి దంపతుల పేరిట సంకా రంగా కుమారులు పాఠశాల 6 నుండి 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఒకటి రెండు మూడు ప్రైజ్ లు చొప్పున ఒక్కొక్కరికి మూడు వేలు చొప్పున తొమ్మిది వేలు అందజేశారు.ఇక్కడ గతంలో పనిచేసిన ప్రధానోపాధ్యాయులు సరోజిని దంపతులు వారి తల్లిదండ్రుల పేరిట రూ 5000 రూపాయలు అందించారు.వై సుధారాణి వారి తల్లిదండ్రుల పేరిట నగదు పురస్కారాన్ని అందజేశారు. ఆటల పోటీలు వ్యాసరచన లలో గెలుపొందిన వారికి మెడల్స్ అందించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా పంద్రాగష్టు వేడుకలు..

**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...** మండపేట ముస్లిం %జీూజ% ఆధ్వర్యంలో జమియా మస్జిద్ ప్రాంగణంలో పంద్రాష్టు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పట్టణంలోని నాలుగు మస్జిద్ ల ఇమామ్ లు జెండా వందనం చేశారు.అనంతరం శాంతి కపుతాలను ఎగరవేశారు.ఈ సందర్భంగా జెఎసి కన్వీనర్ ఇబ్రాహీం షరీఫ్ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగలను గుర్తు చేసుకున్నారు.ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యన్ని కుల,మతాలకు అతీతంగా అందరు కలసికట్టుగా స్వతంత్ర భారతవని సాధించుకోవడం జరిగిందని ఈ స్వతంత్ర ఫలాలను దేశ ప్రజలందరికీ అందించాలని దేశ యువత దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జమియా మస్జిద్ అధ్యక్షులు అతావుర్ రెహమాన్,అల్-ఆమీన్ మస్జిద్ అధ్యక్షులు %వీణ% రహీం,హంజా మస్జిద్ అధ్యక్షులు అర్షి,అక్సా మస్జిద్ అధ్యక్షులు మౌలాలీ, జె ఎ సి కో-కన్వీనర్ మౌలానా,జె ఎ సి అధికార ప్రతినిధిని ఎండీ కరీం, జేఏసీ సభ్యులు సయ్యద్ రబ్బానీ,షేక్ ఇబ్రాహీం,సయ్యద్ హుస్సేన్,షేక్ గౌస్,మెకానిక్ కరీం,వహిద్ అధిక సంఖ్యలో హిందూ,ముస్లిం,క్రైస్తవులు పాల్గొన్నారు.



## స్థానిక కామనగరువు ఆదిత్య స్కూల్ నందు 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** అంబేద్కర్ కోమసీమ జిల్లా కేంద్రం అమలాపురం లో స్థానిక కామనగరువు ఆదిత్య స్కూల్ నందు 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రిన్సిపాల్ రామ ప్రసాద్ అధ్యక్షతన అంగరంగ వైభవంగా జరిగాయి. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఏ పీ బాస్కెట్ బాల్ సెలక్షన్ కమిటీ చైర్మన్ ఎన్ .అప్పలరాజు పాల్గొన్నారు. ఈకార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు చేసిన పోరాటాలు, త్యాగాలు, కృషి ఫలితంగా మనకు స్వాతంత్రము లభించిందని అందుకే వారిని మరువకూడదని చెప్పారు. మనం కూడా సమాజ శ్రేయస్సు, కుటుంబం కోసం విద్యార్థులు తమ పెద్ద వాళ్ళు చెప్పిన మంచి విషయాలు వినాలని, వారి పట్ల వినయంగా ఉంటూ, వారి ఆశలను, ఆశయాలను నెరవేర్చాల న్నారు. జరిగిన హర్ ఘర్ తిరంగా ర్యాలీని ఆదిత్య స్కూల్ కామనగరువు నుండి ఎర్రవంతెనవరకు నినాదాలతో హోరెత్తింది. స్కూల్ ఆవరణలో సుమారు 300 మంది పిల్లలతో భారతదేశం జండా ఆకృతిలో పిల్లలంతా నిలబడి దేశభక్తి చాటారు. ఈకార్యక్రమం లో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులను ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డా. నల్లమిల్లి శేషారెడ్డి, డైరెక్టర్ ఎన్. శృతి రెడ్డి, కాలేజీ ప్రిన్సిపాల్ చలపతిరావు, స్కూల్ ప్రిన్సిపాల్ రామ ప్రసాద్, మరియు వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మి సుధా అభినందించారు.



## తాజా ప్రెస్ క్లబ్ భవనంలో ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు

**అంబాజీపేట విశ్వం వాయిస్ న్యూస్** ది అసోసియేషన్ ఆఫ్ జర్నలిస్ట్ అంబాజీపేట (తాజా) ప్రెస్ క్లబ్ భవనంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పళ్ళ సూర్యప్రకాశరావు (బాబ్జి) ఆవిష్కరించారు. సభ్యులు వందేమాతర గీతం ఆలపించి మువ్వన్నెల జెండాకు సాల్యూట్ చేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బాబ్జి మాట్లాడుతూ మహోన్నతులు చేసిన త్యాగాల ఫలితమే నేడు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించుకుంటున్నామన్నారు. తాజా కుటుంబ సభ్యులందరూ కలిసికట్టుగా ప్రతీ కార్యక్రమంలోనూ పాల్గొని విజయవంతం చేస్తున్నందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జుత్తుక రాంప్రసాద్, సీ.ఎన్.మూర్తి, ఇసుక పూడి ప్రఫుల్ కుమార్, మాలే వెంకట దుర్గాప్రసాద్, మట్టపర్తి శ్రీనివాస్, దంగేటి సోమేష్, గోసంగి శ్రీను, కోనా సత్తిబాబు, జల్లి విక్టర్ కుమార్, మైపాల నాగరాజు పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న మంత్రి సుభాష్



**అంబాజీపేట విశ్వం వాయిస్ న్యూస్** అంబాజీపేట మండలం ముక్కామల గ్రామంలో దళిత (యస్సీ మాదిగ) యువకుడు నేదునూరి నాగరాజు ఇంటిదగ్గర తనకు తానే ముందుకు పడి అక్కడికక్కడే మరణించారు. ఈ విషయం ముక్కామల తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ముషిణి మణికంఠ ద్వారా మృతుడు నాగరాజు కడు దళిత పేదవాడని తండ్రిలేడని, వివాహం కావలసిన ఒక చెల్లెలు ఉన్నదని ఆ కుటుంభానికి మృతుడే ప్రధాన సంపాదనా పరుడనే విషయం తెలుసుకుని మృతిని ధహన సంస్కారాలకు కుడా ఆర్ధిక ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారని తెలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మికశాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ మృతుని తల్లి సత్యవతి, చెల్లెలు మౌనిక, మృతుని మరో సోదరి దుర్గ ను పరామర్శించి ధైర్యంగా ఉండమని చెప్పి తీవ్ర సంతాపం తెలియపర్చి అంతిమ సంస్కార కార్యక్రమానికి 15000 వేల రూపాయలు ఆర్ధిక సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సుభాష్ వెంట రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు గందం పల్లంరాజు , రాష్ట్ర తెలుగుదేశం పార్టీ హెచ్ ఆర్ డి సభ్యుడు దళిత రత్న నేదునూరి వీర్రాజు, ఇందుగుల ఆనంద్ , రాష్ట్ర బ్రాహ్మణ కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ దువ్వూరి సురేష్, ముషిని మణికంఠ, గ్రామశాఖ మాజీ అద్యక్షులు బొంతు లక్ష్మినారాయణ, వాసంశెట్టి ప్రభాకర్, పిల్లి చినబాబు, గుత్తుల సుబ్రహ్మణ్యం, మట్టపర్తి లోవరాజు, కాగిత వీరవెంకటసత్య నారాయణ యంఆర్పీయస్ నాయకులు, ఖండవల్లి సుధాకర్, ఖండవల్లి అన్నపండు, బొమ్ము బాలరాజు, ఖండవల్లి వీరవెంకట సత్యనారాయణ, ఉందుర్తి సత్యనారాయణ,తదితుర్లు పాల్గొన్నారు.

## రైతులు ను ఘనంగా సన్మానించిన రావులపాలెం సర్వేసాయి ఎడిబుల్ ఆయిల్స్ ప్రైవేట్ లిమిటెడ్



**విశ్వం వాయిస్ న్యూస్ రావులపాలెం** స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంగా ఆయిల్ పామ్ లో అధిక దిగుబడులు సాధించిన రైతులు ను ఘనంగా సన్మానించిన సర్వేసాయి ఎడిబుల్ ఆయిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, రావులపాలెం ఏరియా కార్యాలయం, కపిలేశ్వరపురం. 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భగా సర్వే సాయి ఎడిబుల్ ఆయిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఏరియా ఆఫీస్ రావులపాలెం నందు జెండా ఆవిష్కరణ జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మిలటరీ లో జాయింట్ డైరెక్టర్ గా సేవలందించి పదవి విరమణ పొందిన శ్రీ బలుసు రామతారకం పాల్గొన్నారు. బలుసు రామతారకం మాట్లాడుతూ రైతుల అభ్యున్నతే దేశ ప్రగతికి సోపానం అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కంపెనీ %ూ+వీ% శ్రీ పి వీరభద్రరావు , అసిస్టెంట్ మేనేజర్ శ్రీ బి వెంకట కృష్ణంరాజు , రైతు సోదరులు మరియు కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అత్యుత్తమ దిగుబడి సాధించిన రైతులు శ్రీ నెక్కంటి సత్యనారాయణ , శ్రీఘాకోల్లపు సునీల్ గుప్త , శ్రీ కొవ్వూరి ఆనందరెడ్డి మరియు శ్రీ పడాల కృష్ణరెడ్డి ని సన్మానించడం జరిగింది.

విశ్వం వాయిస్
అవినీతిపై-అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY
కాకినాడ జిల్లా ఎడిషన్
శనివారం 16 ఆగస్టు 2025
www.viswamvoice.com


## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ఉత్తమ డిప్యూటీ ఎంపిడిఓ అవార్డు అందుకున్న ఐ ఎన్ శ్రీనివాసు



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా గండేపల్లి మండల డిప్యూటీ ఎంపీడీఓ ఐ ఎన్ శ్రీనివాసు ను శుక్రవారం కాకినాడలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ఉత్తమ డిప్యూటీ ఎంపీడీవో అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానికులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా 79 వ స్వతంత్ర దినోత్సవం వేడుకలు

ఎందరో స్వతంత్ర సమరయోధుల త్యాగఫలం స్వతంత్ర దినం రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్తకొండ బాబు



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా జగ్గంపేట స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) హాజరై జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం చిన్నారులు దేశభక్తి గీతాలు ఆలపించి జండా వందనం చేశారు. చిన్నారులకు బిస్కెట్స్ చాక్లెట్స్ పంపిణీ చేసిన కొండబాబు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో స్వతంత్ర సమరయోధులు త్యాగఫలం వల్లే ఈరోజు మనం స్వతంత్ర దినోత్సవం జరుపుకుం టున్నామని అందులో ముఖ్యంగా మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, పొట్టి శ్రీరాములు వంటి మహాత్ములు రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్నినుంచి ఇండియాని విముక్తి చేసి మనం స్వేచ్ఛావాయులు తీసుకునే విధంగా స్వాతంత్రాన్ని అందించారని కొండబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో బోండా నూకబాబు, బోండా వీరసత్య, కంచర్ల శ్రీనివాసరావు, కొత్త శ్రీరామకృష్ణ, వి శ్రీరామ్మూర్తి, పి శంకర్, బొండాడ జగన్, మానేపల్లి రామానుజ, దుర్గపు ప్రకాష్, బోండా అయ్యప్ప, మాతంశెట్టి నారాయణ జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## దళిత నాయకుడు ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు.



**కాకినాడ రూరల్( కాకినాడ సిటీ), విశ్వం వాయిస్** భీమ్ ఆర్మీరాష్ట్ర ప్రధాన కార్యదర్శి దళిత నాయకుడు డైనమిక్ లీడర్ అయినా పిల్లి శివకుమార్ ఆధ్వర్యంలో 79 వ స్వతంత్ర వేడుకలు పిల్లల భవిష్యత్తు కోసం నూతనంగా కాకినాడ సిటీ కుంతిదేవి కాలనీ మెయిన్ రోడలో అయన నిర్వహించినటువంటి అంబేద్కర్ రమాబాయి విద్యాన కేంద్రం ట్యూషన్ సెంటర్ వద్ద స్కూల్ పిల్లలు మరియు ఆయన సన్నిహితులు సమక్షంలో డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి, జాతీయ జెండానుఆవిష్కరించారు. పిల్లలకు మన జాతీయ జెండా కోసం ప్రాణాలు విడిచిన నాయకులు గురించి వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న పిల్లలందరికీ బహుమతులను అందజేశారు.

# జగ్గంపేటలో అంగరంగ వైభవంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

పలు కాలేజీలలో, స్కూల్స్ లో, ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా జగ్గంపేటలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ స్వతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై ముందుగా పంచాయతీ కార్యాలయంలోనూ, ప్రభుత్వ హైస్కూల్లోనూ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనూ, జగ్గంపేట మండల పరిషత్ కార్యాల యంలోనూ, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలోనూ, ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలోనూ, బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలోనూ, జగ్గంపేట టౌన్ హాల్ లోను జాతీయ జెండా ఆవిష్కరించి విద్యార్థులకు చాక్లెట్లు స్వీట్స్ బిస్కెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఎందరో స్వతంత్ర సమరయోధుల త్యాగఫలం వల్ల భారతదేశానికి స్వతంత్రం సిద్ధించిందని అన్నారు. పిల్లలు తమ బంగారు భవిష్యత్తు కోసం చక్కగా చదువుకుని ఉన్నత ఉద్యోగాలు సాధించి దేశాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని 100 సంవత్సరాల స్వతంత్ర దినోత్సవ నాటికి భారతదేశం ప్రపంచ అగ్ర దేశంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్, ఎంపీపీ అత్తులు నాగబాబు, మండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంకి రాంబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి శ్రీనివాస్, సర్పంచ్ బచ్చల నాగరత్నం, వేములకొండ జోగారావు, రాయి సాయి, ఎంపీడీవో కేవీఎస్ చంద్రశేఖర్, స్కూల్స్ కాలేజీ ల ప్రిన్సిపాల్ లు పాల్గొన్నారు.

# దేశ సమగ్రతను కాపాడేందుకు ప్రజలంతా ఏకమవ్వాలి

డిప్యూటీ సీఎం పవన్..

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...



**కాకినాడసిటీ: విశ్వం వాయిస్ న్యూస్** 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించి కాకినాడలో జిల్లా స్థాయి వేడుకలు శుక్రవారం స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, పర్యావరణం, అడవులు, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ముఖ్య అతిధిగా హాజరై, జాతీయ పతాకావిష్కరణ చేసారు. అనంతరం పోలీస్, ఎన్సిసి దళాల గౌరవ వందనాలు స్వీకరించారు. అనంతరం ఆయన ప్రజలనుద్దేశించి ప్రసంగించి, ముందుగా జిల్లా, రాష్ట్ర ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభకాంక్షలు తెలియజేశారు.

దేశ స్వేచ్ఛ కోసం నాటి సమరయోధులు అనుభవించిన కష్టాలను, దేశ విభజన కారణంగా నిర్వాసిత ప్రజలు ఎదుర్కొన్న హింసను మరిచి పోవద్దని, ఏటా జరుపుకునే స్వాతంత్ర్య దినోత్సవాలను ఒక ఆనవాయితీలా కాకుండా దేశాన్ని పదిల పరచుకొని జరుపుకోవాలని పిల్లలను, పెద్దలను ఆయన కోరారు. నేడు దేశ సమగ్రతను, సుస్థిరతను దెబ్బతీసేందుకు ఇంటా, బయటా ప్రచ్ఛన్న శక్తులు కుయుక్తులతో పొంచి ఉన్నాయని, వాటిని త్రిప్పి కొట్టేందుకు ప్రజలు అప్రమత్తం కావాలని కోరారు. ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబుల నేతృత్వంలో దేశం, రాష్ట్రం ప్రగతి పథంలో శరవేగంగా ముందుకు సాగుతున్నాయని తెలుపుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్రం, జిల్లాలో అమలౌతున్న వివిధ కార్యక్రమాలను పవన్ కళ్యాణ్ వివరించారు. అలాగే కాకినాడ జిల్లాలో అమలౌతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ, అన్నదాత సుఖీభవ %-% పీఎం కిసాన్ పథకం ద్వారా లక్షా 50 వేల 475 మంది రైతులకు 102 తొలివిడత సహాయాన్ని జమచేసామన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పిస్తూ187 బస్సులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. తల్లికి వందనం పథకం ద్వారా 2,79,312 మంది విద్యార్థుల తల్లులకు ఒక్కొక్కరికీ 13 వేల రూపాయలు వారి ఖాతాలకు జమ చేసామన్నారు. జిల్లాలో ఏ ఆసరా లేని 2,69,158 మంది ప్రజలకు ప్రతి నెలా 116 కోట్లు ఎన్టీఆర్ పింఛన్లుగా పంపిణీ చేస్తున్నామన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా 118 కోట్లు వేతనాల కొరకు, 93 కోట్లు మెటీరియల్ కొరకు ఖర్చు చేసి గ్రామాల్లో అభివృద్ధి పనులు నిర్వహించామని తెలిపారు.107 జాబ్ మేళాలు నిర్వహించి 7 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజక వర్గాన్ని మోడల్ నియోజక వర్గంగా మలిచే లక్ష్యంతో ఇప్పటి వరకూ 308 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులు నిర్వహించామని, వచ్చే నాలుగేళ్లలో మరింత అభివృద్ధికి కృషి చేస్తామని ఆయన తెలిపారు. అనంతరం ఆయన పోలీస్ దళాల మార్చ్ పాస్టు, వేడుకల సందర్భంగా వివిధ శాఖలు ప్రదర్శించిన శకటాలను, స్టాళ్లను పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి, ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బంది, ప్రతిభా విశిష్ట వ్యక్తులు, స్వచ్ఛంద సేవకులకు పురస్కారాలను, ప్రశంసా పత్రాలను అందజేశారు. అలాగే కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో 6 కోట్లు సిఎస్ఆర్ నిధులతో రెడ్ క్రాస్ కేన్సర్ బ్లాక్ నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో పవన్ సతీమణి అన్నా లెజినోవా, జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి సగిలి, కాకినాడ ఎంపి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ), పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్, డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, మాజీ ఎమ్మెల్యేలు ఎస్వీఎస్ఎన్ వర్మ, పెండెం దొరబాబు, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ జి బిందుమాధవ్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, కాకినాడ మున్సిపల్ కమీషనర్ భావన, రెడ్ క్రాస్ రాష్ట్ర విభాగ చైర్మన్ వైడి రామారావు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..

## జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి



**కాకినాడ కలెక్టరేట్:విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ కలెక్టరేట్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ ఆవరణలోని వంద అడుగుల జాతీయ జెండాను జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, ట్రైనీ కలెక్టర్ మానీషా డీఆర్వో వెంకటరావులతో కలిసి మీట నొక్కి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికీ 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర దినోత్సవం కాంక్షను యువత, విద్యార్థులు, చిన్నారుల్లో రగిలించేలా ఘనంగా నిర్వహిస్తున్నమన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరిలోనూ జాతీయ స్ఫూర్తిని పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జేసీ రాహుల్ మీనా, ట్రైనీ కలెక్టర్ మానీషా, జిల్లా రెవిన్యూ అధికారి వెంకటరావు పూలమాలవేసి నివాళులర్పించారు. అదేవిధంగా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, చిన్నారులకు చాక్లెట్స్ పంచిపెట్టారు. అదేవిధంగా అటల్ టింకరింగ్ ల్యాబ్ పథకం కింద ఎంపికైన గాంధీనగర్ మున్సిపల్ పాఠశాల, తూరంగి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులతో ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సెల్ఫ్ ఫ్లాగ్ హొయిస్టింగ్ చేయించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో రామ్మోహన్, డీఎస్వో సత్యనారాయణ రాజు, వికాస పీడీ కె.లచ్చారావు, గ్రౌండ్ వాటర్ డీడీ రాధాకృష్ణ, కలెక్టరేట్ వివిధ విభాగాల అధిపతులు ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర ఉద్యమ నాయకుల స్ఫూర్తిని ప్రతి ఒక్కరు ఆచరణలో పెట్టాలి..

..... కమిషనర్ భావన...




**కాకినాడసిటీ :విశ్వం వాయిస్ న్యూస్** స్వాతంత్రోద్యమ నాయకుల స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టి, తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించడంతో పాటు దేశ సేవ, ప్రజా సేవలో ముందుండాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఆకాంక్షించారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని, కాకినాడ శారదదేవి గుడి సమీపంలోని నగరపాలక సంస్థ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్పొరేషన్ మేనేజర్ సీతరామరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కమిషనర్ భావన పాల్గొన్నారు. ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కమిషనర్ భావన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశాభివృద్ధిలో ప్రతి అధికా%ౌ

## ఆదిత్య పాఠశాలల్లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు....



**కాకినాడ సిటీ:విశ్వం వాయిస్ న్యూస్** స్థానిక శ్రీనగర్ ఆదిత్య పాఠశాలలో 79వ స్వాతంత్ర్యదినోత్సవ సంబరాలు అంబరాన్నంటాయి. ప్రిన్సిపాల్ టి. రమేష్, వైస్ ప్రిన్సిపాల్ విజయ ఉమాపతి ఆధ్వర్యంలో ఆదిత్య విద్యాసంస్థల వ్యవస్థాపక చైర్మన్ ఎన్. శేషారెడ్డి, ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎన్. శృతి రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా విచ్చేసిన డా. శశి కిరణ్ (అసిస్టెంట్ ప్రొఫెసర్, రంగరాయ వైద్య కళాశాల) శివ స్రవంతి (అడ్వకేట్, కాకినాడ జిల్లా కోర్టు) లు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సభలోని వారంతా వందేమాతరం గీతాన్ని ఆలపించారు. తదుపరి ముఖ్య అతిథులు జెండా ఎగురవేసి జెండా వందనం చేశారు.

## ఉప ముఖ్యమంత్రి కొణెదల పవన్ కళ్యాణ్ చేతులు మీదుగా ఉత్తమ ఉద్యోగిగా ప్రశంస పత్రం అందుకున్న జగ్గంపేట సి ఐ వై ఆర్ కె శ్రీనివాస్




**జగ్గంపేట : విశ్వం వాయిస్ న్యూస్** విధి నిర్వహణలో విశిష్ట సేవలందించిన జగ్గంపేట సిఐ వై.ఆర్.కె. శ్రీనివాస్‌కు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ఉత్తమ సేవా ప్రశంస పత్రం లభించింది. కాకినాడలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా, కాకినాడ జిల్లాలో ప్రతిభ కనబరిచిన ఉత్తమ ఉద్యోగులకు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో పాటు జిల్లా ఎస్పీ బిందు మాధవ్, ఐపీఎస్ హాజరై, జగ్గంపేట సిఐ వై.ఆర్.కె. శ్రీనివాస్‌కు ప్రశంస పత్రాన్ని అందజేశారు.

## జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు జీను మణి బాబును ఘనంగా సత్కరించిన జగ్గంపేట ముస్లిం సోదరులు



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా జగ్గంపేట స్థానిక కాకినాడ రోడ్ లోని చున్ని జామియా మసీదులో నూతనంగా జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన జీను మణి బాబును మసీదు గౌరవాధ్యక్షులు సయ్యద్ అబ్దుల్ గఫూర్ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు పూలమాలలో సాల్వలతో ఘనంగా సత్కరించారు. అనంతరం జీను మణి బాబు మాట్లాడుతూ దేశానికి స్వతంత్ర సిద్ధించిన రోజున ముస్లిం పెద్దలు నన్ను గౌరవించి ఆశీస్సులు అందించడం చాలా ఆనందంగా ఉందని ముస్లిం సోదరులు సమస్యలు ఏమైనా ఉంటే ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కి, నియోజవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కి తెలియజేసి పరిష్కరిస్తానని ప్రభుత్వం ద్వారా సంక్షేమ కార్యక్రమాలను చేపడతామని తెలియజేశారు. రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్తకొండ బాబు, నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు దేవరపల్లి మూర్తి, కొత్త ప్రసాద్, పిలా మహేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ వల్లి, నండ్ల చిరంజీవి మసీదు కమిటీ పెద్దలు సభ్యులు పాల్గొన్నారు.

## తామరాడ జడ్పీ హై స్కూల్‌లో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ముఖ్య అతిథిగా హాజరైన జనసేన జగ్గంపేట నియోజకవర్గ ఇంచార్జ్ తుమ్మల పల్లి రమేష్



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం తామరాడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ప్రాణత్యాగం చేసిన నాయకులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరికీ గర్వకారణం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ చైర్మన్ ఎలుగుబంటి శ్రీను, సర్పంచ్ తోట అయ్యన్న, ఎంపీటీసీ గోకేడ రాజా, గోకేడ రాంబాబు, కాయల మణికంఠ, కాయల శ్రీను, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కృష్ణ, టీచర్స్ సెక్రటరీ నూకరాజు, గోకేడ ప్రసాద్, గోకేడ సత్యనారాయణ, పంచాది నానాజీ, మాదారపు వీరబాబు, హై స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థి%-%విద్యార్థినులు పాల్గొన్నారు.



# ఆదిత్యలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక ఎ.వి.ఎస్.ఆర్టీసీ కాంప్లెక్స్ పక్కన ఉన్న ఆదిత్య స్కూల్ ఆఫ్ యానిమేషన్,ఆదిత్య బిజినెస్ స్కూల్,ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాల ఫర్ ఉమెన్, ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ మరియు యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు మువ్వన్నెల జెండా దినోత్సవానికి ముందుగా 100 మంది వాలంటీర్లచే"హర్ ఘర్ తిరంగ్ "ర్యాలీని ఏపీఎస్ ఆర్టీసీ కాంప్లెక్స్ మీదుగా వి.ఎల్ పురం మరియు తిలక్ రోడ్డు వైపుగా సాగించారు.ఈర్యాలీలో దేశభక్తికి సంబంధించిన నినాదాలు మిన్ను ముట్టాయి. బోలో స్వతంత్ర భారత్ కి జై, మహాత్మా గాంధీజీకి జై, వంటి నినాదాలతో చూపరులను ఆకర్షించారు. రాజమండ్రి ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్పీ. గంగి రెడ్డి ఆశీస్సులతో డాక్టర్ జివిఎస్ నాగేశ్వరరావు నేతృత్వంలో జరిగిన ర్యాలీ తదుపరి ఉదయం 8:15 నిమిషాలకు డిసెంబర్లో ఆర్డి కి వెళ్లాలని శిక్షణ పొందుతున్న విద్యార్థినీ, విద్యార్థులతో గత 20 రోజులుగా శిక్షణ పొందుతున్న ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు ఆదిత్య కళాశాల ముందు మార్చింగ్ చేశారు. సీనియర్ ఎన్ఎస్ఎస్ నాయకుడు చరణ్,వినయ్, మనోజ్,సూర్య, సందీప్,జ్ఞానేశ్వరి నేతృత్వం లో శిక్షణ పొందిన వాలంటీర్లు క్రమశిక్షణతో కవాతు చేయడం జరిగింది. అనంతరం ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ ఫణికుమార్ పతాకావిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో కాంపిటేటివ్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి, ఆదిత్య మహిళా అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. కె. ఎన్ రెహమాన్, యానిమేషన్ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, వైస్ ప్రిన్సిపాల్స్ ఎస్వీవి ప్రసాద్, ఆనంద్, డా.జీవీఎస్ నాగేశ్వరరావు తదితర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. డాక్టర్ బి హెచ్ వి రమాదేవి తెలుగులో ప్రతిజ్ఞ చెప్పారు. తదుపరి పూర్తి వందేమాతర గీతాన్ని అస్మిత, కిరణ్మయి, రిచే, ఎన్.ఎస్.ఎస్.పి. ఓ,. బి. విమల ఆలపించారు. ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల థర్డ్ బీకాం కి చెందిన పల్లవి హిందీలో ఉపన్యాసం ఇవ్వగా, ఉభయ కళాశాలలకు చెందిన ఇరువురు దివ్య లు, స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను ఆంగ్లంలో వివరించారు. డేటా సైన్స్ కి చెందిన ఆకాష్ తన ఉపన్యాసం



తెలుగులో కొనసాగించారు. ఈనెల 28వ తేదీ ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థలో ఎంపికై,కురుక్షేత్ర కు వెళ్లనున్న ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ కు చెందిన ప్రవీణ్ కూడా తెలుగులో ఉపన్యసించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ సిహెచ్ ఫణి కుమార్ శాస్త్ర పరిజ్ఞానాన్ని క్రమశిక్షణతో వాడుకోవాలని దేశభక్తిని క్రమశిక్షణను కలిగి ఉండాలని చెప్పారు.కాంపిటేటివ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల కాలం చాలా విలువైనదని ఉద్యోగ సాధనలోను చదువులను క్రమశిక్షణతో ఉంటే అద్భుత ఫలితాలు సాధిస్తారని తెలియజేశారు, ఆదిత్య మహిళా కళాశాల ప్రిన్సిపాల్ ఎస్కేయన్.రెహమాన్ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల క్రితం పనితో పోలిస్తే ఇప్పుడు ఆదిత్యలో ప్రతి ఉద్యోగి క్షణం కూడా తీరిక లేకుండా ఉన్నారని, ఒక ప్రక్కన ఒత్తిడిని ఎదుర్కొంటూ అద్భుత ఉద్యోగ విజయాలు సాధిస్తున్నారని తెలియజేశారు. విద్యార్థులకు తల్లిదండ్రులు గురువుల, విలువతో పాటు,దేశభక్తి సమాజసేవ యొక్క ఆవశ్యకతను తెలియజేశారు.ఆదిత్య యానిమేషన్ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న ఊహాశక్తిని , సృజనను వెలికి తీసే అద్భుతాలు చేయడంలో యానిమేషన్ రంగం అత్యున్నత స్థాయిలో ఉన్నదని, బాహుబలి,అవతార్, హనుమాన్ వంటి అనేక చిత్రాలకు బాలలకు కార్టూన్ చానెల్స్ ను అందించడంలో ఈ రంగం ముందున్నదని భవిష్యత్తులో దీనికి ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉంటుందని తెలియజేశారు. అదేవిధంగా సేవ, మానవత్వం, దేశభక్తి, క్రమశిక్షణ ప్రతి విద్యార్థికి అవసరమని ఈ సందర్భంగా తెలిపారు. ఆఫీస్ ఇంచార్జి సాగర్ మాట్లాడుతూ దేశభక్తితో నున్న పలువురు నాయకులను ప్రస్తుతిస్తూ, నిర్దేశించారు. ఒక వ్యక్తి సమాజంలో ఎలా ఉండాలో తెలియజేశారు. సమాజం పట్ల మనకున్న బాధ్యతను గుర్తు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బి హెచ్.వి.రమాదేవి మాట్లాడుతూ సమకాలీన విషయాలపై తమ ఆదిత్య కళాశాల మువ్వన్నెల జెండా రంగులతో పోల్చి,తమ కళాశాల సేవా సాంస్కృతిక రంగాలలో సర్వసమున్నతి ని సాధించిన విధానాన్ని కవిత్వీకరించి చెప్పారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా ఆమె పలు రచయితల కవుల మాటలను ఉటంకిస్తూ చెప్పడం అందరినీ ఆకర్షించింది. డాక్టర్ జీ.వీ.ఎస్ నాగేశ్వరరావు మాట్లాడుతూ 2003 నుండి నేటి వరకు ఎన్.ఎస్.ఎస్.లో అనేక కార్యక్రమాలు చేస్తూ ఆర్డీకీ, యోగాకు తాను శిక్షణ ఇచ్చి ఇప్పటికే 27 మందిని ఆర్డి పెరేడ్కు పంపానని, ఢిల్లీలో మార్చింగ్ చేసి గవర్నర్ రాష్ట్రపతి తో విందులు చేసుకొని మంచి ఉన్నత స్థాయిలో వారందరూ స్థిరపడ్డారని తెలిపారు. అనంతరం ఫస్ట్ బీఎస్సీ కి చెందిన పూజిత, సెకండ్ బిఎస్సి కి చెందిన వర్షిణి,బి సి.ఎ- సి కి చెందిన లీలా వినీల భరతమాత పై దేశభక్తి గీతాన్ని జెండాల రంగులతో నున్న వస్త్రాలు ధరించి అత్యద్భుతంగా నర్తించారు. మార్చింగు మరియు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న వారందరికినీ పసిడి రంగు పతకాలను, ధ్రుపత్రాలను, వేదిక మీదనున్న ప్రిన్సిపాల్స్ తదితర ఉపాధ్యాయులు అందజేశారు. కార్యక్రమంలో మహా నాయకుల గురించి డైరెక్టర్ ఎస్పి గంగిరెడ్డి మాట్లాడుతూ తాను 76వ జెండా వందనాలకు హాజరైనట్లు తెలిపారు. విజేతలైన ,విద్యార్థులకు ఆశీస్సులు ఇచ్చి అభినందించారు.ఈ కార్యక్రమం లో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ ఎన్. మహేశ్వరి,ఎ. శిరీష,బి. విమల,పోలు కొండసాయి తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ ఇచ్చిన స్వాతంత్ర్య స్ఫూర్తి..ఆత్మగౌరవాన్ని ఇచ్చింది..

**- మరో స్వాతంత్ర్య పోరాట ఉద్యమ నిర్మాణంతోనే దేశానికి ప్రగతి సాధ్యం..**
**- జాతీయ జెండాను ఆవిష్కరించిన మేడా శ్రీనివాస్**
**- నగరంలో ఆర్పిసి ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు,పలు సమాజసేవలు**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** 79వ స్వాతంత్రాన్ని పురస్కరించుకుని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ నగర శాఖ ఆధ్వర్యంలో జాతీయ జండా ఆవిష్కరణ వేడుకలకు ముఖ్య అతిథిగా అర్పిసి అధినేత మేడా శ్రీనివాస్ పాల్గొన్నారు.ముందుగా అర్పిసి ప్రధాన కార్యాలయం వద్ద మేడా శ్రీనివాస్ జాతీయ జండాను ఆవిష్కరించారు. అనంతరం నేతాజీ చిత్రపటానికి పూల మాల వేసి ఆ మహాయోధుడుకు జోహార్లు అర్పించారు.వారికి గౌరవ వందనతో ఘన నివాళిలు సమర్పించారు.అనంతరం స్వీట్లు పంపిణి చేసి దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా మేడా శ్రీనివాస్ పార్టి సెక్యులర్స్ ను ,శ్రేణులను ఉద్దేశిస్తు మాట్లాడాతూ బ్రిటిషోళ్లు మన సంపదను, ఆత్మగౌరవాన్ని దోచుకున్నారు. మన భారత పాలకులు భయాన్ని,బానిసత్వాన్ని , పేదరికాన్ని వారాసత్వంగా పాలిస్తున్నారు. స్వాతంత్ర్యం భారతీయులకు స్వాతంత్ర్యం ఉన్నట్టా ! లేనట్టా ! నేటి స్వాతంత్ర్యం గాంధీ - నెహ్రులు ప్రకటించుకున్నది. నిజమైన స్వాతంత్ర్యం నేతాజీ సుభాష్ చంద్రబోస్ సాధించినది.బ్రిటిష్ వాళ్ళు మనం ఎన్నటికీ బానిసలమే నంటు గుర్తు చేసే స్వాతంత్ర్యన్ని నేడు బలవంతంగా జరుపుకుంటు న్నాము.సమ సమానత్వం , అన్ని వర్గాలకు భద్రత, సంక్షేమం, సంపద పొందే స్వాతంత్ర్యం " నేతాజీ " ప్రకటించినది మాత్రమే. ఆ స్వాతంత్ర్యమే భారతీయులు ఆత్మ బలిదానాలతో సాధించుకున్నది.నేటి పాలన ప్రజల కోసం కాదు. పెత్తందారుల కోసం..పెట్టుబడి దారుల కోసం.. మాత్రమే సామాన్యులకు, అతి సామాన్యులకు నేటి పాలనలో హక్కులు లేవు.స్వేచ్ఛ లేదు. పేదరికాన్ని,అస్పృష్యతను, నిరంతర దరిద్రయాన్ని జీవిత కాలం భుజాన్న , నెత్తిన పెట్టుకుని మోయాల్సిదే,ఇదే నేటి స్వాతంత్ర్య స్వేచ్ఛ అంటు సంబర పడుతున్నాము.మన తరం కొనసాగిస్తున్న మురికి జీవితాలు,ఆ తరువాత తరం పొందే మురికి జీవితాలు,ప్రతి భారతీయుడు నేటి పెత్తందారి పాలకులకు వ్యతిరేకంగా నడిచే ఈ మహోన్నత పోరాటంలో భాగస్వాములుగా చేరి స్వాతంత్ర్య పోరాట కీర్తిని పొందాలని ఆయన పిలుపునిచ్చారు. గాంధీ - నెహ్రుల స్వాతంత్ర్యం వద్దు..నేతాజీ సాధించిన స్వాతంత్ర్యం ముద్దు అని ప్రతి భారతీయుడు నినందించాలని అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ పార్టి సెక్యులర్స్ ను, శ్రేణులను,ప్రజలను ఉద్దేశిస్తు ప్రసంగించారు."రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్" నగర శాఖ ఆధ్వర్యంలో తొలిగా ఆర్యాపురంలో గల పార్టి ప్రధాన కార్యాలయం వద్ద జాతీయ జెండాలను ఆవిష్కరించి అనంతరం జిల్లా కోర్టు ఎదుట,సీతంపేట, తుమ్మలావ,తాడితోట,క్వారి సుబ్బారావునగర్ తదితర ప్రాంతాల్లో అర్పిసి అధినేత,మరో స్వాతంత్ర్య పోరాట ఉద్యమ స్ఫూర్తి ప్రదాత మేడా శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించి దేశభక్తిని స్ఫూర్తిని నింపారు. స్థానిక మూలగొయ్యి వద్ద సిమ్మా దుర్గారావు ఆధ్వర్యంలో పిల్లలకు పెన్నులు, పుస్తకాలు పంపిణి చేసారు.తాడితోట వద్ద అలజంగి రాజు ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణి చేసారు. మేడా శ్రీనివాస్ జాతీయ జండా ఆవిష్కరించిన ప్రతి చోట పిన్నలు, పెద్దలు దారి పొడుగునా పూలతో స్వాగతం పలికి,తీన్ మార్ ల సందడితో వారి ఆనందాలను పంచుకున్నారు. క్వారి ప్రాంతం లో "మేడా" రాకను చూసి యువతి,యువకులు పులకరింపులతో నాట్యం చేస్తు స్వతంత్రోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్పిసి సెక్కులర్స్,కార్యకర్తలు, పాల్గొన్నారు.





## రఘుదేవపురం రవీంద్ర కాలనీ పాఠశాలలో ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవవేడుకలు



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రఘుదేవపురం లోని రవీంద్ర కాలనీ పాఠశా లలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో మండల టిడిపి సోషల్ మీడియా కోఆర్డినేటర్ పుక్కాల శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు ఎస్. విజయలక్ష్మి,స్కూలు సిబ్బంది పాల్గొన్నారు.

## "స్త్రీశక్తి"తో మహిళలకు ఉచిత బస్ ప్రయాణం - బత్తుల.

**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా "స్త్రీశక్తి"తో మహిళలందరూ రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణం చేయవచ్చని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ సతీమణి జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి అన్నారు. శుక్రవారం సాయంత్రం కోరుకొండ ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి రాజమహేంద్రవరం వెళ్లే ఉచిత బస్ సర్వీస్ను వెంకటలక్ష్మి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల్లో సూపర్ సిక్స్ హామీలలో భాగంగా నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్ సర్వీస్ను ప్రారంభించడం శుభ పరిణామం అన్నారు. ఎన్నికల ఇచ్చిన హామీలనే కాకుండా పెద్ద ఎత్తున అభివృద్ధితో పాటు సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టిందన్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి ధ్యేయంగా ఎన్డీఏ ప్రభుత్వం ముందుకు వెళుతుందని, ప్రజలు ఎల్లవేళలా ఎన్డీఏ ప్రభుత్వానికి బాసటగా నిలవాలన్నారు. బస్సులో ప్రయాణించిన మహిళలకు బత్తుల వెంకటలక్ష్మి బొట్టుపెట్టి, జాకెట్ ముక్కలు అందజేశారు. అనంతరం మహిళా ప్రయాణికులతో



వెంకటలక్ష్మి బస్సులో ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ సర్పంచ్ కర్రి లక్ష్మిసరోజ గణేష్, బదిరెడ్డి తులసి దొర, కృష్ణవేణి, ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## గోదావరి ఎలక్ట్రికల్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** గోదావరి ఎలక్ట్రికల్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో విక్రమహాల నందు ఉదయం తొమ్మిది గంటలకు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిపించారు.ఈ కార్యక్రమంలో భాగంగా గౌరవ అధ్యక్షులు ఎంవిజివి ప్రసాద్ చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేయడమైనది,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాడు ఎంతోమంది త్యాగాల ఫలితంగా ఈరోజు స్వాతంత్రం వచ్చినదని తెలియజేసారు. ప్రెసిడెంట్ బొజ్జ రామకృష్ణ మాట్లాడుతూ మన ట్రేడ్ యూనియన్ లో ఎలక్ట్రికల్ సోదరులు అనేక ఇబ్బందులు పడుతున్న ఏడుగురు కార్మిక కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి నెల కిరాణం సరుకులు, బియ్యం యూనియన్ నాయకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సహకరించినటువంటి వీరవల్లి గంగాచార్యులు,కోటా చంద్రశేఖర్ దాసరి సత్తిబాబు వీరందరికీ కూడా యూనియన్ తరపున అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు వైస్ ప్రెసిడెంట్ వీరవల్లి గంగా ఆచార్యులు, ట్రెజరర్ సారవకొండ లక్ష్మణరావు, షణ్ముఖం,స్టాండింగ్ కమిటీ చైర్మన్ ఆముదాలపల్లి కామేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ గోవకొండ బాబు, గౌరవ సలహాదారులు మీడియా ప్రతినిధి కాకి రవిబాబు, గౌరవ సలహాదారులు బోరా వెంకట గోపాలకృష్ణారెడ్డి,ఆర్గనైజర్ చీమల వీరభద్రరావు, కమిటీ మెంబర్స్ జెనిపీ పూర్ణచంద్రరావు, నిమ్మలపూడి రవివర్మ, ఉత్తరాల సోమేశ్వరరావు, ఎడ్ల శేఖర్, పోలిపల్లి విజయ్ కుమార్, ఎలక్ట్రికల్ సోదరులు పాల్గొన్నారు.

## తెదేపా కార్యాలయంలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.

**- ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి.**



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** ప్రతి ఒక్కరు స్వాతంత్ర సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకొని దేశభక్తిని పెంపొందించుకోవాలని రాజానగరం నియోజకవర్గ తెదేపా ఇన్చార్జి రాజమహేంద్రవరం రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి అన్నారు. శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా బూరుగుపూడి గేటు వద్ద ఉన్న తెదేపా కార్యాలయం వద్ద బొడ్డు వెంకటరమణ చౌదరి జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ బొడ్డు మాట్లాడుతూ యువతీ యువకులు స్వాతంత్ర సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని, ప్రతి ఒక్కరు దేశభక్తిభావం పెంపొందించుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఘర్ సూర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపై మొవ్వన్నెల జాతీయ జెండా రెపరెపలాడాలన్నారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు వుల్లి సూర్యకుమారి బుజ్జిబాబు, పశ్చిమ గోనగూడెం సచివాలయంలో ఎంపీటీసీ రొంగల లక్ష్మి సెక్రెటరీ నదీషా, గాదరాడ సచివాలయంలో సర్పంచ్ దూది కాంతారావు, శ్రీరంగపట్నం సచివాలయం వద్ద సర్పంచ్ మద్దాల పెద్దమ్మజీ రమణ, నరసాపురం సచివాలయంలో సర్పంచ్ కడియాల పాపారావు, కోటి సచివాలయం వద్ద సర్పంచ్ వెంటపాటి దుర్గారావు, గుమ్ములూరు సచివాలయం వద్ద సర్పంచ్ నక్కా రాంబాబు, జంబుపట్నం సచివాలయం వద్ద సర్పంచ్ వుల్లి అప్పన్న దొర, మండలంలో వివిధ సచివాలయాల్లో సర్పంచులు, ప్రభుత్వ పాఠశాలలలో ప్రధానోపాధ్యాయులు, ప్రైవేటు పాఠశాలల్లో కరస్పాండెంట్లు, జాతీయ జెండా ఆవిష్కరించారు. విద్యార్థులు జాతీయ గీతాన్ని ఆలపించగా పలువురు స్వాతంత్ర సమరయోధులను స్మరించుకొని, వారి త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో ప్రతాప్, ఎంఈఓ టి కుశలోవ దొర, జనసేనపార్టీ మండల అధ్యక్షులు అడ్డాల శ్రీను, బదిరెడ్డి దొర, కోరుకొండ పిఎసిఎస్ అధ్యక్షులు బత్తుల గోపాలకృష్ణ, పశ్చిమ గోనగూడెం సర్పంచ్ రొంగల దేవిక శ్రీనివాస్, కంటే నాగకేశవరావు, నూనె వెంకన్న, చిట్టిప్రోలు పద్దరాజు, పలువురు ఎన్డీఏ నాయకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## దేవారం గ్రామలో సర్పంచ్ తుర్రం రమాదేవి చేతులమీదుగా జాతీయ జెండా ఆవిష్కరణ.



**దేవీపట్నం, విశ్వంవాయిస్ న్యూస్:** దేవీపట్నం మండల పరిధిలోని దేవారం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15 స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ మూడు రంగుల మువ్వన్నెల జెండాను దేవారం గ్రామ పంచాయతీ సర్పంచ్ తుర్రం రమాదేవి చేతుల మీదుగా ఎగురవేశారు.ఈ సందర్భంగా ఎంపిటిసి తుర్రం జగదీష్ దొర మాట్లాడుతూ భారతదేశానికి 200 సంవత్సరాలు పరిపాలించిన బ్రిటిష్ వారిని భారతదేశం నుండి తరిమి కొట్టడానికి లక్షలాది మంది భారతీ యులు ప్రాణాలు అర్పించి భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చారు. ముఖ్యంగా మహాత్మా గాంధీ,సర్దార్ వల్లభాయ్ పటేల్,సుభాష్ చంద్రబోస్,భగత్ సింగ్,చంద్రశేఖర్ ఆజాద్,జైపాల్ సింగ్ ముండా,కారం తమ్మన్న దొర,గాం గంటన్న దొర,గాం మల్లు దొర,ఝాన్సీ లక్ష్మీబాయి,గోండు రాణి దుర్గావతి,మొదలైన వారి పోరాట ఫలితమే స్వేచ్ఛ స్వాతంత్రం అన్నారు.ఆ పోరాట స్ఫూర్తిని నేటి తరం యువతీ యువకులు కొనసాగించాలని విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.అలాగే ఇదే రోజు దేవారం గ్రామపంచాయతీ పరిధిలోని పోతవరం గ్రామంలో గ్రామ పెద్దలు మరియు ఏపీ ఆదివాసీ జేఏసీ నాయకులు ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించామని ఏపీ ఆదివాసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ తెలిపారు. ఆగస్టు 15 సందర్భంగా జాతీయ జెండాను కారం రంగారావు దొర, ఇందుకూరుపేట సొసైటీ మాజీ చైర్మన్ తుర్రం రామకృష్ణ దొర చేతులు మీదుగా జాతీయ జెండాను ఎగురవేశారు.ఆగస్టు 15 సందర్భంగా ముఖ్య అతిథులుగా దేవారం గ్రామ పంచాయతీ సర్పంచ్ తుర్రం రమాదేవి,ఎంపీటీసీ తుర్రం జగదీష్ దొర పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కారం రంగారావు దొర,రామకృష్ణ దొర విద్యార్థులను ఉద్దేశించి ఉపన్యాసించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తెల్లం కామన్నదొర,వార్డు మెంబర్లు,పెసా ఉపాధ్యక్షులు, గ్రామ పంచాయతీ సెక్రెటరీ మణికంఠ,సచివాలయం సిబ్బంది,అంగన్వాడి సిబ్బంది,ఫీల్డ్ అసిస్టెంట్, ఎస్ఎంసి చైర్మన్,మహిళలు, యువతీ యువకులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే స్వాతంత్ర దినోత్సవం.

**సర్పంచ్ మల్లాడి మంగయ్యమ్మ ఉమామహేశ్వరరావు.**



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్:** అల్లవరం మండల ఓడలరేవు సచివాలయం వద్ద నందు 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది.ముందుగా గ్రామ సర్పంచ్ మల్లాడి మంగయ్య ఉమామహేశ్వర రావు మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలతో స్మరించుకుని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. సర్పంచ్ భర్త ఉమామహేశ్వర మాట్లాడుతూ మాట్లాడుతూ దేశ స్వతంత్రం ఎంతోమంది నాయకుల ప్రాణ త్యాగాలకు నిదర్శనం అని అటువంటి రోజున దేశ నాయకులు నుస్మరిస్తూ స్వతంత్ర వేడుకలు జరుపుకోవడం ఆనందం ఇస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు నెంబర్లు నల్లి వెంకటరమణ, రేవు సత్యనారాయణ, గొర్ల సత్యనారాయణ, వైసీపీ నాయకులు పెచ్చెట్టి బాబ్జి, మధుర శేఖర్, తెలుగుదేశం పార్టీ నాయకులు కొళ్ళు విష్ణుమూర్తి ,నాతీ లెనిన్ బాబు, కలిగితి సత్యనారాయణ, కొల్లు త్రిమూర్తులు, పోతుల మురళి, రేకాటి శేషగిరి ,చిలకలపూడి ఏసుబాబు, పంచాయతీ సెక్రటరీ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ లైన్మెన్ అవార్డు అందుకున్న నున్న కిషోర్



**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :-** 79 వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ లైన్మెన్ ప్రతిభ అవార్డుకు ఎంపిక చేశారు.అందులో భాగంగా రామచంద్రపురం రూరల్ మలపాడు గ్రామానికి చెందిన నున్న కిషోర్ కు ఉత్తమ లైన్మెన్ రామచంద్రపురం డివిజన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఏపిఈపిడిసిఎల్ సూపరిండెంట్ ఇంజనీర్ బి.రాజేశ్వరి చేతుల మీదగా అవార్డు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డివిజనల్ ఇంజనీర్ కే రత్నాల రావు,ఏడిఈ సిహెచ్ శ్రీధర్ మరియు సహ ఉద్యోగులు,స్నేహితులు, గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు.

## కిరాణా అసోసియేషన్ అధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురం లో ది కిరాణా అండ్ జనరల్ మార్చంట్స్ అస్సోసియాషన్ అధ్వర్యంలో లో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి అస్సోసియాషన్ ప్రెసిడెంట్ తిక్కిరెడ్డి రాంబాబు అధ్యక్షత వహించారు ముందుగా కిరాణా అస్సోసియేషన్ బిల్డింగ్ వద్ద జాతీయా జెండా ఎగురవేసి అసోసియేషన్ సభ్యులకు ప్రత్యేకంగా రాంబాబు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు అనంతరం గడియార స్తంభం సెంటర్ వద్ద ఉన్న జాతి పిత మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం పోలీస్ స్టేషన్ ప్రక్కనే ఉన్న తెలుగుదేశం పార్టీ వ్యస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి కూడా పూలమాలలు వేసి జెండా పండుగను జరుపుకున్నారు తదుపరి రాంబాబు మాట్లాడుతూ ఈరోజు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ జీవితం ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగం ఫలితమేనని ఎంతో మంది వీరులు తుపాకీ గుళ్ళకు ఎదురొడ్డి అమరవీరులైన వీరుల నడుమ మనకు ఈ స్వాతంత్ర్యం లభించిందని, దేశభక్తి అనే ఒక మహోత్తరమైన ఆయుధంతో భారతీయులందరూ ఈరోజున స్వాతంత్ర్య దినోత్సవ పండుగను జరుపుకుంటున్నామని రాంబాబు అన్నారు ఈకారర్యక్రంలో కిరాణా అసోసియేషన్ సెక్రటరీ తటవర్తి సూరిబాబు కుప్పాల రామకృష్ణ ఇంకా అధిక సంఖ్యలో కిరాణా అస్సోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు

# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ ఫలితమే స్వేచ్ఛా,సంతోషం

ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందచేత
అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండల కేంద్రమైన రాయవరంలో గల శ్రీ రామయ్య జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విప్పర్తి శాంతి సునీత అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చాణిక్య నర్సింగ్ హోామ్ అధినేత డాక్టర్ జి ఎస్ ఎన్ రెడ్డి, లక్ష్మీ గణపతి రైస్ మిల్ అధినేత మల్లిడి రుద్రా రెడ్డి పాల్గొన్నారు. పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ దేవిశెట్టి కోటేశ్వరరావు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జి.ఎస్.ఎన్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన ఎందరో అమరవీరుల త్యాగమే ఈ స్వేచ్ఛా వాయువులు అని సందేశమిచ్చారు. అనంతరం ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు ప్రధమ ద్వితీయ తృతీయ స్థానాల సాధించిన విద్యార్థిని,విద్యార్థులకు బహుమతులను పాఠశాల తరఫున అతిథుల ద్వారా అందజేశారు, ముఖ్యఅతిథిగా పాల్గొన్న మల్లిడి రుద్రారెడ్డి మరణించిన తన సోదరి మంజువాణి జ్ఞాపకార్థం, పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభను కనబరిచి పాఠశాలలో ప్రథమ,ద్వితీయ,తృతీయ స్నానాలను సాధించిన సాయి దీపిక, భవ్యశ్రీ, ప్రీతి అమ్రుష లకు రూ.10,000,6,000,4,000 లు బహుమానంగా అందించారు. అనంతరం పాఠశాల రిటైర్డ్ హిందీ ఉపాధ్యాయులు పడాల సత్యనారాయణ రెడ్డి హిందీలో 95 మార్కులు సాధించిన పాలింగి భవ్య శ్రీ, ముందూరి ఈశ్వరి సాయి శరణ్య లకు రూ.10,000 చొప్పున ఇరువురికి బహుకరించారు. పాఠశాల లో 1989-94 మధ్య విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు, 6-10 వ తరగతి వరకూ జరిగిన పరీక్షా ఫలితాల్లో ప్రథమ,ద్వితీయ,తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు సుమారు రూ.52,500 విలువగల షీల్డ్, నాలెడ్జ్ బుక్, నగదు బహుమానాలను అందించి, భోజన వసతులు చేసారు. మహేంద్రవాడ గ్రామానికి చెందిన దాత కర్రి సతీష్ రెడ్డి రూ10,000 విలువగల బ్యాండ్ ను పాఠశాలకు బహుకరించారు. అనంతరం విద్యార్థిని,విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, కోఆప్టెడ్ మెంబర్లు పోతంశెట్టి శ్రీనివాస రెడ్డి, కోణాల వెంకట రెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ జూనియర్ కళాశాల లో స్వాతంత్ర్య వేడుకలు**

మండల కేంద్రమైన రాయవరంలో గల శ్రీ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎం.రామారావు అధ్యక్ష, సారథ్యంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు తదుపరి జాతీయ జెండాను ఆవిష్కరించి, విద్యార్థులకు స్వాతంత్ర సంగ్రామం నాటి సంగతులను వివరిస్తూ, దేశం కోసం ప్రాణాలు అర్పించిన నాయకుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని దేశ రక్షణ కొరకు ముందుకు సాగాలి అని విద్యార్థులలో స్ఫూర్తి నింపారు. అనంతరం నిర్వహించిన క్రీడ,సాంస్కృతిక పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసి, ప్రోత్సహించారు అనంతరం విద్యార్థులకు స్వీట్లు అందించిమ సంతోషాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, ఆధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పసలపూడి హైస్కూల్లో పసందుగా స్వాతంత్ర్య వేడుకలు



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాయవరం మండలం పసలపూడి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూలు ఆదినారాయణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. తొలుత స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు నివాళులర్పించి అనంతరం జాతీయ జెండాను విద్యా కమిటీ చైర్మన్ కొవ్వూరి వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. పసలపూడి గ్రామానికి చెందిన దాత చింతా సుబ్బారెడ్డి పాఠశాలకు సుమారుగా రూ.50,000 విలువ గల సౌండ్ సిస్టం బహుకరించగా, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు వల్లూరి సత్యమూర్తి గత సంవత్సరం 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతిని అందించారు. ఈ కార్యక్రమంలో మరొక దాత ద్వారంపూడి రామచంద్రారెడ్డి పాఠశాలలోని అన్ని తరగతుల లోనూ, చదువులో రాణిస్తూ ప్రతిభను కనబరుస్తున్న విద్యార్థులలో ప్రధమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు మెమెంటోలు, బహుమతులు అందించి విద్యార్థులను ప్రోత్సహించారు. వ్యాసరచన, వ్యక్తిత్వ వికాసం, ఆటల పోటీల్లో గెలిచిన విద్యార్థులకు అతిథులు బహుమతులు అందించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, వ్యాఖ్యానాలతో కార్యక్రమం ఆద్యంతం అలరించింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కదలి పద్మావతి,చింతా కృష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్ ఎస్ వి.కృష్ణారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# రాజేంద్రనగర్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** 79వ స్వాతంత్ర్యదినోత్సవం ను పురస్కరించుకుని శుక్రవారం స్థానిక రాజేంద్రనగర్ భగత్ సింగ్ విగ్రహం వద్ద సీపీఐ సీనియర్ నాయకులు నల్లా రామారావు, నల్లా బ్రమరాంభ దంపతుల ఆధ్వర్యంలో మువ్వన్నెల జెండా ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో పీఎంపీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితమే ఈరోజు భారతీయులు స్వేచ్ఛ గా జీవిస్తున్నారని అన్నారు.నల్లా రామారావు మాట్లాడుతూ నేడు స్వాతంత్ర్యం వచ్చి 79సంవత్సరాలు వచ్చిన ఇంకా బానిస బ్రతుకుల కింద ఉన్నామని ప్రజల్లో చైతన్యం వచ్చినప్పుడే సంపూర్ణంగా స్వాతంత్ర్యం వచ్చినట్లని అన్నారు. తొలుత భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో అల్లంకి మణికంఠ, కడలి సత్యనారాయణ, కాలేపు నాగేశ్వరరావు, అజీమ్,కొడమటి బవర్రాజు,పేర్ని నూకరాజు,గుత్తి నాగు,కేఎస్ఎస్ఎన్ రెడ్డి,నల్లా లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

## క్వారీ ఏరియాలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** శుక్రవారం ఉదయం స్థానిక క్వారీ ఏరియా లో మాసా రామ్ జోగ్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పలు చోట్ల ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా త్రివర్ణ పతాకాలను ఎగురావేసి, కేక్ కటింగ్ చేసి,అనంతరం స్వీట్లు పంచిపెట్టారు మరియు స్వాతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత ను వివరించారు. కార్యక్రమం లో ఆశపు సత్యనారాయణ, కువ్వల కొండబాబు, పితాని వెంకటేశ్వర రావు,వారా కృష్ణ,సాధనల ఇస్సాకు,గుడాల శ్యాంసుందర్, ఆశపు త్రిమూర్తులు,దొంతుమల్ల నాని, ముత్తా సత్తిబాబు, సాధనల యాకోబు, చెక్కా సుజాత, గుడాల సత్యవతి, తోటకూర లక్ష్మి,గుడాలకృష్ణ, కాళ్ల రవి, దడాల భద్రి,వారా సురేష్, త్రిపురాల చిన్ని, త్రిపురాల షాన్ డేవిడ్, కువ్వల బాలు,తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ మెమోరియల్ హాలులో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక గోకవరం బస్టాండ్ సమీపంలోని డా బి ఆర్ అంబేద్కర్ మెమోరియల్ వెల్ఫేర్ హాలు దగ్గర 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు బి జార్జి ఆంథోని మాట్లాడుతూ ఎంతోమంది త్యాగధనుల త్యాగఫలితమే స్వాతంత్ర్యం రావడానికి కారణమని అన్నారు. ఆ మహనీయులను ఎల్లవేళలా స్మరించుకోవాలన్నారు. గౌరవ అధ్యక్షుడు నక్కా సోమేశ్వరరావు, ఉపాధ్యక్షుడు కుసుమ సాయిబాబు, టి రఫాయేలు, జి శేషగిరిరావు, సిహెచ్ సరస్వతిరావు, యు చంద్రరరావు, ఫ్రాన్సిస్ రాజకుమార్, నేతల అశోక్,బి రంగారావు, ఎం రాజబాబు,డి రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ బొమ్మ ఇజ్రాయిల్..



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్.** భారతదేశ 79 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం గోడి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ క్యాంప్ కార్యాలయం నందు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇజ్రాయిల్ జాతీయ జెండా ను ఎగురవేసి భారత దేశ పౌరులకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర్య%శీ% కోసం ప్రాణాలర్పించిన అమరవీరులను స్మరించుకుంటూ వారికి నివాళులర్పించి, భారతదేశం ముమ్ముందు ప్రపంచాన్ని శాసించే స్థాయికి ఎదగాలని కోరుకున్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కలలగన్న సామాజిక న్యాయం కోసం అన్ని పార్టీలు కృషి చేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా పిల్లలకు పుస్తకాలు, పెన్స్,పెన్సిల్లు, చాక్లెట్స్,స్వీట్స్ పంచి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బొమ్మి మహేష్,ఉందుర్తి ప్రసాద్,బొమ్మి చంటి, బొమ్మి నాగేంద్ర,బొమ్మి దావీదు,బొమ్మి రాజేష్, డాక్టర్ రామకృష్ణ, ముమ్మిడివరపు రాజేష్, ముమ్మిడివరపు రత్నరాజు, బొమ్మి అభి తదితరులు పాల్గొన్నారు.

## ఓడలరేవు కూటమి పార్టీ కార్యాలయం వద్ద స్వాతంత్ర దినోత్సవ వేడుకలు....

**జెండా ఆవిష్కరణ చేసిన రిటైర్డ్ స్కూల్ మాస్టర్ అర్జునరావు.**



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్:** అల్లవరం మండలం ఓడలరేవు గ్రామం లో మరిడమ్మ సెంటర్ వద్ద ఉన్న టీడీపీ , జనసేన, బీజేపీ కూటమి కార్యాలయం వద్ద 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పినుపోతు రామకృష్ణ, అంకాని మోహన్, కలిగితీ సత్యనారాయణ, గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలలో రిటైర్డ్ మాస్టర్ కోలా అర్జున్ రావు మాస్టర్ జెండా ఆవిష్కరణ చేయడం చేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ జాతీయ నాయకుల కృషి ఫలితమే మనం జీవిస్తు అనుభవిస్తున్న ప్రజాస్వామ్య భారతదేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పినపోతు రామకృష్ణ, అంకాని మోహన్, పేచ్చేటి రామక్రిష్ణ,కలిగితి సత్యనారాయణ , కలిగితి యేసుబాబు, నల్లి ఆకాశరావు, సోమాని వేంకటరమణ, జనసేన నాయకురాలు కామాడి గంగా భవాని,పొన్నమండ కనకరాజు,పొన్నమండ యేసుబాబు, పొన్నమండ శ్రీను, బడుగు సత్యనారాయన, దాసరి వెంకటలక్ష్మి, కోలా అర్జునరావు, డీలర్ గోపి, ఆచంట కన్నబాబు, అవనిగడ్డ తాతయ్య, తాడి కమలనాభం, కొల్లు ఏడుకొండలు, గొర్రెల సత్యనారాయణ, పొన్నమండ శ్రీను, తారాడి బుజ్జి, గుబ్బల శ్రీను, అవనిగడ్డ సత్తిరాజు, అయినగడ్డ రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్:** అల్లవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు యిళ్ళ శేషగిరిరావు, మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలతో స్మరించుకుని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. మండల అధ్యక్షులు మాట్లాడుతూ దేశ స్వతంత్రం ఎంతోమంది నాయకుల ప్రాణ త్యాగాలకు నిదర్శనం అని అటువంటి రోజున దేశ నాయకులు నుస్మరిస్తూ స్వతంత్ర వేడుకలు జరుపుకోవడం ఆనందం ఇస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వడ్డిగంగా , ముత్యాల వెంకట రామకృష్ణ , మండల అభివృద్ధి అధికారి బి.లక్ష్మణరావు , ఎంపిటిసి సభ్యులు ముత్తబత్తుల రాంబాబు , కాంద్రేగుల వాణి అచ్యుతం , పెచ్చేటి వెంకటేశ్వరరావు,మాకే కృష్ణమూర్తి , పులుసుగంటి రాజేశ్వరి, దొమ్మేటి శాంతి భవాని,జేమ్స్ రాజు పల్లి ,మండలనాయకులు కర్రీ శ్రీను , చికిలే చిట్టిబాబు , మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ 1%a%2, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# త్యాగధనుల స్ఫూర్తితో దేశభక్తితో ముందుకు వెళ్దాం

- ప్రధాని మోదీ కాంక్షిస్తున్న 2047 నాటికి భారత్ విశ్వగురువు కావాలి
- ఇందులో మనందరం భాగస్వాములవ్వాలి
- దండి మార్చ్ విగ్రహాలు, పార్లమెంట్ భవన నమూనా స్ఫూర్తిదాయకం
- ఆపరేషన్ సిందూర్ తో భారత్ సత్తా చాటిచెప్పగలిగాం
- స్వాతంత్ర్య స్ఫూర్తివేళ పులివెందులలో ప్రజాస్వామ్యం ఖూనీ
- పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికలు రద్దు చేసి మళ్ళీ నిర్వహించాలి
- పోరాటం డా వైఎస్ , జగన్ కు కొత్తకాదు .. పోరాట స్ఫూర్తితో వెళదాం
- 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మాజీ ఎంపీ భరత్



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించిందని. ఆ త్యాగధనులు స్మరిస్తూ, వారి స్ఫూర్తితో అడుగులు ముందుకు వేద్దామని మాజీ పార్లమెంట్ సభ్యులు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ పిలుపు నిచ్చారు. స్థానిక వివిఎల్ పురం మార్గాని ఎస్టేట్ లోని రాజమండ్రి సిటీ వైసిపి కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. జెండా ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ 2047నాటికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తిచేసుకోబోతున్నామని అన్నారు.ఆ సమయానికి భారత్ విశ్వగురువు కావాలని ప్రధాని మోదీ ఆకాంక్షకు అనుగుణంగా ఈ యజ్ఞంలో మనందరం భాగస్వాముల వ్వాలని, తద్వారా భారత్ ను విశ్వగురువు గా చూడాలని భరత్ అన్నారు.పాకిస్తాన్ ఉగ్రవాదులను మనదేశంలోకి పంపించి హింసను ప్రేరేపిస్తోందని, అందులో భాగంగానే పహల్గమ్ లో పర్యాటకులను దారుణంగా కాల్చి చంపేశారని భరత్ అన్నారు. దీనికి ధీటుగా చేపట్టిన ఆపరేషన్ సింధూర్ లో మన సైన్యం సత్తా చాటిందని, ఉగ్రవాదుల శిబిరాలను ధ్వంసం చేయడంతో పాటు పాకిస్తాన్ ప్రయోగించిన క్షిపణులను సమర్ధవంతంగా తిప్పికొట్టారని ఆయన గుర్తుచేసారు. భారత సార్వభౌమత్వానికి విఘాతం కల్గిస్తే ఊరుకోబోమని త్రివిధ దళాలు చాటిచెప్పాయని అన్నారు. స్వాతంత్ర్య స్ఫూర్తిని కొనసాగిస్తూ, ప్రతి ఒక్కరూ దేశభక్తితో ముందుకు నడవాలని భరత్ అన్నారు. కంబాలచెరువు దగ్గర ఢిల్లీ తరహాలో దండి మార్చ్ విగ్రహాలను ఏర్పాటు చేసుకున్నామని, అలాగే పార్లమెంట్ నమూనా భవనం నిర్మించి డా బి ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసుకున్నామని ఆయన గుర్తుచేశారు. అయితే ఈ స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు పులివెందుల, ఒంటిమిట్టలో జరిగిన ఎన్నికలు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశాయని భరత్ పేర్కొన్నారు. యథేచ్ఛగా రిగ్గింగ్ చేసుకున్నది కాకుండా తామే నెగ్గేసామని టీడీపీ వాళ్ళు గొప్పగా చెప్పడం శోచనీయమన్నారు. అధికారులు ఉండికూడా అడ్డుకోలేక పోయారని ఆయన అన్నారు. ఇక పోలింగ్ జరపకుండా నేరుగా నెగ్గేసినట్లు ప్రకటించుకుంటే సరిపోయేది కదా అని ఆయన ఎద్దేవా చేసారు.ఎన్నికల సంఘం సుమోటోగా తీసుకుని అక్కడ ఎన్నిక రద్దుచేసి , తాజాగా పోలింగ్ జరపాలని భరత్ కోరారు. పోరాటం అనేది డా వైఎస్ రాజశేఖర్ రెడ్డికి, జగన్మోహన్ రెడ్డికి కొత్తకాదని భరత్ అన్నారు. 15ఏళ్లుగా జగన్ పోరాటం చేస్తున్నారని ఆయన అన్నారు. మనం కూడా పోరాట స్ఫూర్తితోనే ముందుకు వెళ్ళాలని ఆయన పిలుపు నిచ్చారు. మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, ఉభయ రాష్ట్రాల బిసి జెఏసీ చైర్మన్ మార్గాని నాగేశ్వరరావు, వైసిపి సిటీ కమిటీ కార్యవర్గం, జిల్లా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశానికి స్వాతంత్ర తెచ్చిన మహనీయుల త్యాగాలు మరువలేము

బిజెపి నాయకురాలు కే హారిక

మాజీ సైనికుల ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న బిజెపి నాయకురాలు కే హారిక



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** దేశానికి స్వాతంత్ర తెచ్చిన మహనీయుల త్యాగాలు మరువలేము,దేశ రక్షణలో సైనికుల త్యాగాలు మరువలేనివని బిజెపి నాయకురాలు కే. హారిక పేర్కొన్నారు.శుక్రవారం 79వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా మాజీ సైనికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాజమండ్రి గోరక్షణ పేట వద్ద మాజీ సైనికుల సంక్షేమ సంఘం కార్యాలయం వద్ద స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కే. హారిక జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశానికి ప్రాణత్యాగం చేసి స్వాతంత్రన్నీ తీసుకొచ్చిన దేశభక్తులకు మనమంతా రుణపడి ఉండాలని అన్నారు. అలాగే దేశ సరిహద్దులలో నిరంతరం కాపలా ఉంటూ దేశాన్ని రక్షిస్తున్న సైనికులు కూడా దేశభక్తులేనని కొనియాడారు. సైనికులుగా సేవలందించి, రిటైర్డ్ అయిన తర్వాత కూడా సమాజానికి ఉపయోగపడాలని సదుద్దేశంతో 3,600 మంది మాజీ సైనికులు సంక్షేమ సంఘం ఏర్పాటు చేసి సమాజానికి ఉపయోగపడుతు న్నారని అన్నారు. దేశాన్నిభారత ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్తాన్ పై ఆపరేషన్ సింధూర్ కార్యక్రమంను ఇద్దరు మహిళల నేతృత్వంలో విజయవంతంగా నిర్వహించి దేశ సమగ్రత కాపాడారని అన్నారు. ప్రతికూల వాతావరణంలో సైతం దేశ రక్షణకు సైనికులు అందిస్తున్న సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా ఆపరేషన్ సింధూరం లో మృతి చెందిన సైనికులకు నివాళులర్పించారు. దేశం సురక్షితంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


# స్త్రీ శక్తి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకంను ప్రారంభించిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

మహిళా సాధికారతయే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది -ఎమ్మెల్యే ముప్పిడి




**విశ్వం వాయిస్ న్యూస్ - కొవ్వూరు** మహిళా సాధికారతయే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్త్రీ శక్తి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకంను శుక్రవారం కొవ్వూరు పట్టణంలోని బస్టాండ్ నందు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మహిళల అభివృద్ధి లక్ష్యంగా అన్న నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని ప్రారంభించి మహిళలకు రిజర్వేషన్లు కల్పించారన్నారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డ్వాక్రా సంఘాలను ప్రవేశపెట్టి మహిళలకు ఆర్థిక భరోసాను కల్పించారన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందించడంతోపాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అందించడం జరిగిందన్నారు ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయడం జరుగుతుందన్నారు మహిళా పక్షపాతి ప్రభుత్వమని అన్నారు ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ద్వి సభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణ, కొవ్వూరు మార్కెటింగ్ కమిటీ అధ్యక్షులు నాదెండ్ల శ్రీరామ్, తెదేపా కొవ్వూరు నియోజకవర్గం పరిశీలకులు గొర్రెల శ్రీధర్,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరపనేని చిన్ని, సూర్యదేవర రంజిత్ కుమార్, కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ అధ్యక్షులు మద్దిపట్ల శివరామకృష్ణ, కొవ్వూరు పట్టణ టిడిపి అధ్యక్షులు దాయన రామకృష్ణ, కొవ్వూరు మండల టిడిపి అధ్యక్షులు వట్టికూటి వెంకటేశ్వరరావు,మాజీ జెడ్పిటిసి గారపాటి శ్రీదేవి, భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా రాష్ట్ర నాయకులు గోపిశెట్టి భువనేశ్వరి, కొవ్వూరు పట్టణ జనసేన మహిళా అధ్యక్షురాలు కడదారి నవ్య, జనసేన కొవ్వూరు పట్టణ అధ్యక్షులు దేగల రాము, కొవ్వూరు మండల జనసేన అధ్యక్షులు సుంకర సత్తిబాబు, చాగల్లు మండల జనసేన అధ్యక్షులు ఉప్పులూరి చిరంజీవి తాళ్లపూడి జనసేన అధ్యక్షులు గంట కృష్ణ, తదితర ఎన్డీఏ కూటమి నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ముప్పిడి వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలు



**విశ్వం వాయిస్ న్యూస్, కొవ్వూరు** అభిమానుల ఆనందోత్సవాల మధ్య ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కొవ్వూ రు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కొవ్వూరు పట్టణంలోని లిటరరీ క్లబ్ నందు కొవ్వూరు నియోజకవర్గం లోని నాయకులు కార్యకర్తలు అభిమానులు విశేషంగా పాల్గొని అభిమాన నాయకుడు ముప్పిడి వెంకటేశ్వరరావు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అభిమానుల సమక్షంలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు కేకును కట్ చేసి అందరికీ అందించారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ద్వి సభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణ జొన్నలగడ్డ సుబ్బయ్య చౌదరి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరపనేని చిన్ని సూర్యదేవర రంజిత్ కుమార్ మార్కెటింగ్ కమిటీ అధ్యక్షులు నాదెండ్ల శ్రీరామ్, కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ అధ్యక్షులు మద్దిపట్ల శివరామకృష్ణ, ఒట్టికూటి వెంకటేశ్వరరావు ,దాయన రామకృష్ణ, కొవ్వూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## కొవ్వూరు డీఎస్పీ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**విశ్వం వాయిస్ న్యూస్, కొవ్వూరు** ఎందరో భారతీయ అమరవీరుల త్యాగాల ఫలితం మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వాతంత్రియమని డిఎస్పి డి దేవకుమార్ అన్నారు. 79 వ భారత స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కొవ్వూరు పట్టణంలోని డిఎస్పీ కార్యాలయం నందు జాతీయ పతాక ఆవిష్కరణ నిర్వహించారు ఈ కార్యక్రమంలో కొవ్వూరు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి విశ్వం కొవ్వూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయబాబు, కొవ్వూరు రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ కె శ్రీహరి, ఏఎస్ఐ శ్రీనివాసరావు. డివిజన్ పరిధిలోని పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## కొవ్వూరు మున్సిపాలిటీలో 79 వ భారత స్వతంత్ర దినోత్సవ వేడుకలు




**విశ్వం వాయిస్ న్యూస్, కొవ్వూరు** స్వాతంత్ర ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలను ప్రతి భారతీయుడు గుర్తు చేసుకోవాలని కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. 79 వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం కొవ్వూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి అధ్యక్షతన జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బ్రిటిష్ వారి పాలన తరిమి కొట్టేందుకు ఎందరో భారతీయులు రక్తాన్ని చిందించి ప్రాణ త్యాగాలను చేసి భారతదేశానికి స్వాతంత్రయాన్ని అందించారని అటువంటి మహనీయులను ప్రతి భారతీయుడు గుర్తు చేసుకోవాలన్నారు. తోటి వారికి సహాయ పడాలనే సంకల్పం ప్రతి మనిషిలోనూ కలగాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పి ఫోర్ విధానం తీసుకువచ్చి లేని వారిని ఉన్నవారు ఆదుకునే ఆలోచనను తీసుకువచ్చి అందరిలో సేవ భావాన్ని పెంపొందించడం జరుగుతుందన్నారు. సమాజంలో పేదరికాన్ని నిర్మూలించి రాష్ట్రాన్ని ఆర్థిక అభివృద్ధి పదంలో నడిపించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారు అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరపనేని చిన్ని కౌన్సిలర్లు భక్తి నాగరాజు ,బొండాడ సత్యనారాయణ, పాలూరి నీలిమ, కిలాని వెంకటలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ గ్రంథి సందీప్ కుమార్, మున్సిపల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది మున్సిపల్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్నకొండేపూడి అంబేద్కర్ నగర్‌లో జాతీయ పతాకావిష్కరణ



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం చిన్నకొండేపూడి గ్రామం అంబేద్కర్ నగర్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.స్థానికుల ఆహ్వానంపై సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ పతాకాన్ని ఎగరవేశారు.తర్వాత కొత్తపేటలో బాబు జగజీవన్ రావ్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని ఎగరవేశారు.ఆ తరువాత పిల్లలు, యువకులతో కలిసి చాక్లెట్లు, బిస్కెట్లు పంచి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పరస్పరం స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## నేడు ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో టాక్టర్ల ర్యాలీ- బొడ్డు.



**కోరుకొండ విశ్వం వాయస్ న్యూస్:** ఎన్డీఏ ప్రభుత్వం ఏడాది పాలనకు అన్నదాత సుఖీభవ పథకానికి మద్దతుగా రైతులు రాజానగరం నియోజకవర్గంలో ఎన్డీఏ నాయకుల ఆధ్వర్యంలో భారీ టాక్టర్ల ర్యాలీ నిర్వహిస్తున్నట్లు రాజానగరం నియోజకవర్గ తెదేపా ఇన్చార్జ్ రాజమహేంద్రవరం రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి తెలిపారు. శుక్రవారం ఆయన బూరుగుపూడి గేటు వద్ద ఉన్న తెదేపా కార్యాలయంలో మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకానికి మద్దతుగా రైతులందరూ ఎన్డీఏ ప్రభుత్వానికి సంఘీభావంగా స్వచ్ఛందంగా ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాజానగరం నియోజకవర్గంలోని యావన్మంది రైతులు స్వచ్ఛందంగా తమ టాక్టర్లను తీసుకువచ్చి, ర్యాలీని జయప్రదం చెయ్యాలని పిలుపునిచ్చారు. శనివారం మధ్యాహ్నం మూడు గంటలకు కోరుకొండ జనసేనపార్టీ కార్యాలయం వద్ద నుండి గాడాల వరకు ఈ ర్యాలీ నిర్వహిస్తామని బొడ్డు తెలిపారు. ఈ కార్యక్రమానికి యవన్మంది ఎన్డీఏ నాయకులు, రైతులు రావాలన్నారు.

## ఇన్నిస్ పేట కోపరేటివ్ బ్యాంకులో 79వ స్వాతంత్ర దినోత్సవ సంబరాలు




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక ఇన్నిస్ పేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ప్రధాన కార్యాలయము వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.బ్యాంక్ వ్యవస్థాపకుల విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం జాతీయ జెండాను బ్యాంకు చైర్మన్ కోళ్ళ అచ్యుత రామారావు ఆవిష్కరించారు. జాతీయ జెండాకు గౌరవ వందనం చేసి స్వాతంత్ర కొరకు బలిదానం అయిన అమరుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు డైరెక్టర్లు గేడి పోతురాజు, కురుమిల్లి స్వరూప్, అందనాపల్లి సత్యనారాయణ ,నారపరెడ్డి సన్నీ,పొడిపి రెడ్డి శివ,పంచకట్ల శివప్రసాద్,దాది సత్య నారాయణ,గుత్తుల భాస్కరరావు, రెడ్డి సూర్య సుబ్రహ్మణ్యం, బిఓఎం సభ్యులు బివివి సత్యనారాయణ, నందూరి సూర్యనారాయణ, మూర్తి, ఇన్చార్జి సీఈవో ఆశాలతాదేవి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## సాధన సేవా సంస్థ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న సినీ డైరెక్టర్ యనమదల కాశీ విశ్వనాథ్





**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం పురుషోత్తపట్నం గ్రామంలో సాధన స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహించిన 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ప్రముఖ సినీ డైరెక్టర్ యనమదల కాశీ విశ్వనాధ్ విశిష్ట అతిథిగా పాల్గొని పతాకావిష్కరణ గావించారు. అనంతరం మహాత్మా గాంధీ చిత్రపటమునకు పుష్పమాలతో అలంకరించారు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మదర్ తెరిసా చిత్రపటాలకు నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగముల వలన మనం స్వాతంత్ర్యం పొందగలిగామని ప్రజాస్వామ్యం ద్వారా మనలను మనమే పరిపాలించుకుంటూ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతున్నామని, పేదరిక నిర్మూలన కార్యక్రమాల్లో చిత్తశుద్ధితో పనిచేస్తున్న సాధన సేవా సంస్థ సేవలు అభినందనీయమని ఆయన అన్నారు. తెలుగుదేశం నాయకులు మండ రాంబాబు మాట్లాడుతూ పురుషోత్తపట్నం గ్రామంలో మారుమూల ప్రచార,ఆర్భాటాలకు దూరంగా జరుగుతున్న సాధన సేవలు అభినందనీయమని అన్నారు. వీరితో పాటు వేములపల్లి గంగరాజు ఉన్నారు.ఈ కార్యక్రమం అనంతరం వృద్ధులకు చేతి కర్రలు, స్టీల్ వాటర్ బాటిల్స్, విద్యార్థులకు చేతి గొడుగులు మరియు చిన్న పిల్లలకు స్వీట్లు బిస్కెట్లు పంపిణీ చేశారు. సాధన స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు పసలపూడి సుజ్ఞాన కుమారి ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది గ్రామ వృద్ధులు, ప్రజలు, చిన్న పిల్లలు మరియు కుటుంబసభ్యులు పసలపూడి వెంకటరత్నం, రావూరి సుధారాణి, పసలపూడి రాజీవ్ కుమార్, పసలపూడి రత్నరాజు, పసలపూడి సుందర్రావు, తాతపూడి బెంజిమెన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**విశ్వం వాయిస్ న్యూస్, కొవ్వూరు** ఎందరో మహనీయుల త్యాగ ఫలాలతో వచ్చిన స్వతంత్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పశ్చిమగోదావరి జిల్లా మాజీ అధ్యక్షులు మహమ్మద్ రఫీ ఉల్లాహ్ అన్నారు. శుక్రవారం దొమ్మేరు గ్రామంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద 79వ స్వతంత్ర వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రఫీ మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలో భారతీయులను అనేక ఇబ్బందులకు గురి చేశారని స్వతంత్రం వచ్చిన తర్వాత భారతీయులందరూ భిన్నత్వంలో ఏకత్వంగా జీవిస్తున్నారని అన్నారు. కుల మత పేదలు లేకుండా అందరూ సుఖ సంతోషాలతో జీవిస్తున్నారని దానికి కారణం జాతిపిత మహాత్మా గాంధీ చలవే అని అన్నారు.ఈ కార్యక్రమానికి చాగల్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మట్టా సుబ్బారావు , తాళ్లపూడి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొడమంచిలి చంద్రశేఖర్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు %ఖ%.బుల్లి స్వామి, కొవ్వూరు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కే లక్ష్మి ,ప్రచార కమిటీ కొవ్వూరు చైర్మన్ జనుకోటి రవికుమార్, తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు సాకే పుల్లారావు, సీత వెంకటేశ్వర్లు, కలగర్ సుబ్రహ్మణ్యం ,కే చంద్రశేఖర్, ఎస్ వల్లి, ముదునూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు కంటే సుప్రీంకోర్టు ఎక్కువ కాదు, తక్కువ కాదు

మన రాజ్యాంగం ప్రకారం, హైకోర్టు కంటే సుప్రీంకోర్టు ఉన్నతమైనది కాదు, అలా అని తక్కువ కూడా కాదని సీజేఐ బీఆర్? గవాయ్? పేర్కొన్నారు. కనుక ఒక న్యాయమూర్తి పదవికి, నిర్దిష్ట వ్యక్తి పేరు సిఫార్సు చేయమని హైకోర్టు కొలీజియంను, సుప్రీంకోర్టు కొలీజియం ఆదేశించలేదని ఆయన స్పష్టం చేశారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కోసం సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ (ఎస్‌సీబీఏ) నిర్వహించిన కార్యక్రమంలో జస్టిస్ గవాయ్ పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఎస్‌సీబీఏ అధ్యక్షుడు వికాస్ సింగ్ ఒక కీలక ప్రతిపాదన చేశారు. సుప్రీంకోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాదులను, హైకోర్టు న్యాయమూర్తుల పదవి కోసం పరిగణించాలని విజ్ఞప్తి చేశారు. నిజానికి సదరు న్యాయవాదులు హైకోర్టుల్లో ప్రాక్టీస్ చేయకపోయినప్పటికీ, వారిని న్యాయమూర్తుల పదవికి పరిగణించాలని కోరారు.

**అలా సిఫార్స్ చేయలేం!**

దీనిపై స్పందించిన భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్? గవాయ్?, "ఫలానా వ్యక్తి పేరును న్యాయమూర్తి పదవికి సిఫార్స్ చేయమని హైకోర్టు కొలీజియంను సుప్రీంకోర్టు కొలీజియం ఆదేశించలేదు. ఎందుకంటే, రాజ్యాంగం ప్రకారం, సుప్రీంకోర్టు– హైకోర్టు కంటే ఉన్నతమైన న్యాయస్థానం కాదు. అలా అని తక్కువ కూడా కాదు. అందువల్ల న్యాయమూర్తుల నియామకంపై హైకోర్టు కొలీజియమే మొదటగా



నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. వారు సిఫార్సు చేసిన పేర్లనే మేము పరిగణిస్తాం. అందులో సరైన అర్హత కలిగిన వారి పేర్లను సూచించమని చెబుతాం. వారు అన్నీ పరిశీలించి న్యాయమూర్తి పదవికి అర్హులైన వారి పేర్లను సుప్రీంకోర్టుకు పంపుతారు. మాజీ ప్రధాన న్యాయమూర్తి సంజీవ్? ఖన్నా , తన హయాంలో సుప్రీంకోర్టు కొలీజియం అభ్యర్థులతో నేరుగా సంభాషించే పద్ధతిని ప్రారంభించారు. అది నిజంగా చాలా మంచి ఫలితాలను ఇచ్చింది. 10–15 నిమిషాలు లేదా అరగంట పాటు అభ్యర్థులతో సంభాషించిన తరువాత, వారిలో న్యాయమూర్తి పదవికి ఎవరు అర్హులో తెలుసుకోవడానికి, వారు సమాజానికి ఎంత మేరకు తోడ్పడతారో అంచనా వేయడానికి వీలవుతుంది" అని స్పష్టం చేశారు.

స్వాతంత్ర్య సమరయోధుల పోరాటం

ఈ సందర్భంగా 1855 నాటి ఝార?ండ్?లోని సంతాల్? (హుల్?) తిరుగుబాటు నుంచి మహారాష్ట్రలోని జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే వరకు స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాన్ని సీజేఐ గుర్తు చేసుకున్నారు. మహాత్మాగాంధీ, రవీంద్రనాథ్ ఠాగూర్, బీఆర్ అంబేద్కర్?, మౌలానా అబుల్ కలాం ఆజాద్? మాటలను ఉటంకించారు. స్వతంత్ర పోరాటంలో న్యాయవాదులు కీలక పాత్ర పోషించారని తెలిపారు. మన ప్రజాస్వామ్య సమాజానికి పునాదిగా ఉండే స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం ఆదర్శాలను ప్రోత్సహించడం, రక్షించడం న్యాయవాదులు, న్యాయమూర్తుల బాధ్యత అని సీజేఐ బీఆర్? గావాయ్ అన్నారు.

## కిశ్త్‌వాడ్‌లో 60కు చేరిన మృతులు

దిల్లీ, కిశ్త్‌వాడ్:

జమ్మూకశ్మీర్‌లోని కిశ్త్‌వాడ్ జిల్లాలో ఆకస్మిక వరదల కారణంగా మృతిచెందినవారి సంఖ్య శుక్రవారం 60కు చేరింది. వందమందికి పైగా తీవ్రంగా గాయపడినట్లు ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా వెల్లడించారు. ఇప్పటికీ 69 మంది ఆచూకీ తెలియకపోవడంతో వారి కోసం రెండోరోజూ యుద్ధప్రాతిపదికన గాలింపు చర్యలు కొనసాగాయి. పోలీసులు, ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బంది, స్థానిక స్వచ్ఛంద సంస్థలతోపాటు దాదాపు 300 మంది సైనికులు సహాయక చర్యల్లో నిమగ్నమై ఉన్నారు. చశోతీ గ్రామ పరిస్థితిపై ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాలతో ప్రధాని మోదీ ఫోనులో మాట్లాడి ఆరా తీశారు. బాధితులను అన్నివిధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ప్రతికూల వాతావరణం కారణంగా హెలికాప్టర్ల సహాయక చర్యలను నిలిపివేశారు. శిథిలాల నుంచి వెలికితీసిన మృతదేహాలను గుర్తించేందుకు బాధిత కుటుంబాలకు వాట్సప్ ద్వారా ఫొటోలు పంపుతున్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటిదాకా 30 మందిని గుర్తించారు. క్షతగాత్రుల్లో పలువురి పరిస్థితి విషమంగా ఉంది. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు. చండీగఢ్ నుంచి ప్రత్యేక వైద్యబృందం ఇక్కడికి చేరుకోనుంది. మచైల్ మాత ఆలయాన్ని దర్శించేందుకు వచ్చిన వందలాది మంది భక్తులు చశోతీ గ్రామానికి ముందున్న హమోరీ, మచైల్ గ్రామాల్లో చిక్కుకుపోయారు. చుట్టుపక్కల గ్రామాల్లో విద్యుత్తు సరఫరా నిలిచిపోయిందని, మొబైల్ ఫోన్లు పనిచేయనందున యాత్రికులను సంప్రదించేందుకు ప్రయత్నిస్తున్నామని అధికారులు చెప్పారు. ఉగ్రరూపం దాల్చిన చీనాబ్ నదిలో కనీసం 10 మంది మృతదేహాలు తేలియాడటం తాము చూసినట్లు కొందరు గ్రామస్థులు తెలిపారు. నదీతీరంలో 8 మృతదేహాలను స్థానికులంతా కలిసి సామూహికంగా ఖననం చేశారు. "కిశ్త్‌వాడ్ ఆకస్మిక వరదల్లో 500 మందికి పైగా శిథిలాల కింద చిక్కుకొన్నట్లు భావిస్తున్నా. కొందరు అధికారులు వెయ్యి కూడా దాటొచ్చని చెబుతున్నారు. ఇది తీవ్ర విషాదకరమైన క్షణం" అని జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లా ఆవేదన వ్యక్తం చేశారు.

## నాగాలాండ్ గవర్నర్ గణేశన్ కన్నుమూత

చెన్నై

నాగాలాండ్ గవర్నర, బీజేపీ మాజీ ఎంపీ ఎల్ గణేశన్(80) కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన.. శుక్రవారం సాయంత్రం చెన్నై ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆగస్టు 8వ తేదీన తలకు తగిలిన గాయంతో ఆస్పత్రిలో చేరిన ఆయన.. కన్నుమూశారు. అప్పట్నుంచి స్పృహకోల్పోయిన గణేషన్.. తిరిగి కోలుకోలేదు. ఆయన అంత్యక్రియలు టీ నగర్‌లోని ఆయన ఇంటి వద్ద నిర్వహించనున్నారు. గణేశన్ భౌతికాయాన్ని రాజకీయ నాయకులు, బంధువులు సందర్శనార్థం రేపు(శనివారం, ఆగస్టు 16వ తేదీ) ఆయన ఇంటివద్ద ఉంచనున్నారు. 1945, ఫిబ్రవరి 16వ తేదీన తంజావూర్‌లో ఆయన జన్మించారు. ఆయన యువకుడిగా ఉండగానే ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలకు ఆకర్షితుడైన లా గణేషన్.. తండ్రి, అన్నల బాటలోనే నడిచారు. అలా 1970లో ఫుల్‌టైమ్ ఆర్ఎస్ఎస్ ప్రచారక్‌గా ఎంపికయ్యారు.

1991లో బీజేపీలో చేరిన ఆయన.. తమిళనాడు రాష్ట్ర యూనిట్‌కు ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించబడ్డారు. తమిళనాడులో బీజేపీ ఎదుగుదలలో ఆయన కీలక పాత్ర వహించారు. ఆపై 10 ఏళ్ల తర్వాత గణేశన్ బీజేపీ జాతీయ సెక్రటరీగా బాధ్యతలు చేపట్టారు. బీజేపీకి జాతీయ స్థాయిలో వైస్ ప్రెసిడెంట్‌గా కూడా ఆయన సేవలందించారు.

2016లో మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభ సభ్యునిగా ఎంపికయ్యారు. 2021, ఆగస్టు 27వ తేదీన మణిపూర్ గవర్నర్‌గా బాధ్యతలు తీసుకున్న లా గణేశన్... 2023, ఫిబ్రవరి 19వ తేదీ వరకూ పని చేశారు. అదే సమయంలో జూలై 2022 నుంచి నవంబర్ వరకూ పశ్చిమబెంగాల్ రాష్ట్ర గవర్నర్‌గా అదనపు బాధ్యతలు తీసుకున్నారు. 2023 ఫిబ్రవరి నుంచి నాగాలాండ్ గవర్నర్‌గా సేవలందిస్తున్నారు. ఈ క్రమంలోనే గాయంతో ఆస్పత్రి పాలైన ఆయన... 2025, ఆగస్టు 15వ తేదీన మృతిచెందారు.

# 2019 లోక్‌సభ ఎన్నికల్లోనూ ఓట్ల చోరీ?!

రాహుల్ గాంధీ ఆరోపణలు.. వాటిని తోసిపుచ్చుతూ ఎన్నికల సంఘం.. పరస్పర సవాళ్లతో దేశవ్యాప్తంగా ఓట్ల దొంగతనం అంశం తీవ్ర చర్చనీయాంగా మారింది. లోక్‌సభలో విపక్ష నేత మరింత స్వరం పెంచి 'ఈ చోరీ ఒక్క నియోజకవర్గానికే పరిమితం కాలేదని.. చాలా చోట్ల జరిగింది" అని అంటున్నారు. ఈ తరుణంలో 2019 లోక్‌సభ ఎన్నికల్లోనూ పలు నియోజకవర్గాల్లో 'ఓట్ చోరీ' జరిగిందంటూ ఓ ప్రొఫెసర్ చేసిన పరిశోధన మళ్లీ తెరపైకి వచ్చింది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో అనుమానాస్పద రీతిలో అధికార పార్టీ కొన్ని సీట్లు గెల్చుకుందనేది ఆ ప్రొఫెసర్ వాదన. ఆయన పేరు సవ్యసాచి దాస్. హర్యానా అశోకా యూనివర్సిటీలో ఎకనామిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. "ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామ్య వెనుకడుగు" పేరిట తన పరిశోధన పత్రాలను 2023లోనే ఆయన బయటపెట్టారు. ఆ సంచలన పరిశోధన సారాంశం ఏంటంటే.. ఆ లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ అనూహ్య విజయాలు చాలానే సాధించింది. పోటీ తీవ్రంగా ఉన్న 59 స్థానాల్లో.. 41 స్థానాలను కైవసం చేసుకుంది. ఆ ఎన్నికలల్లో బీజేపీ తక్కువ మెజారిటీతో గెలిచిన నియోజకవర్గాల్లో ఓటర్ల వృద్ధి రేటు.. ఓడిన నియోజకవర్గాలతో పోల్చితే సగటున 5% తక్కువగా ఉంది. అందుకే దీనిని వ్యూహాత్మక డాటా మేనిప్యులేషన్‌కి సంకేతంగా సవ్యసాచి తన పరిశోధనల్లో పేర్కొన్నారు. అయితే.. అప్పటి ఓటర్ డాటా, పోలింగ్ సరళి ఆధారంగా జరిగిన పరిశోధన లెక్క ప్రకారం.. బీజేపీకి ఆ 30 స్థానాలు మాత్రమే రావాల్సి ఉంది. అంటే ఆ అదనపు 11 స్థానాలు ఓట్ చోరీతోనే గెలిచిందని అనే గణాంకాలతో ఆయన ప్రస్తావించారు.

ఓట్ చోరీ– ఇలా జరిగి ఉండొచ్చు..

ఓటర్ డాటాను ఓ పద్ధతి ప్రకారం మేనిపులేషన్ చేయడం అంటే.. ఓటర్ జాబితా నుంచి పేర్లను తొలగించడం, అందునా ప్రత్యేకించి ముస్లిం ఓట్లను తొలగించడం, అలాగే.. పోలింగ్‌బూత్‌ల వద్ద ఓటింగ్ శాతం తగ్గించే చర్యలు తీసుకోవడం లాంటి అంశాలను ఆయన ప్రధానంగా ప్రస్తావించారు. ఇక ప్రత్యేకించి.. బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనే ఇది జరిగిందనే విషయాన్ని పేర్కొన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లోని ఎన్నికల కమిషన్ విడుదల చేసిన ఓటింగ్ శాతం డేటాలో అసమానతలు గణనీయంగా ఎక్కువగా కనిపిం చడాన్ని ప్రముఖంగా ప్రస్తావించారాయన. ఆ రాష్ట్రాల సివిల్ సర్వీస్ అధికారుల బలహీనమైన పర్యవేక్షణ వల్ల ఇది జరిగిందని "ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామ్య వెనుకడుగు" పరిశోధన పత్రం పేర్కొంది. ఈ మానిప్యులేషన్ ప్రభుత్వ ఏర్పాటును మార్చకపోయినా.. (బీజేపీకి మేజిక్ ఫిగర్ కంటే ఎక్కువే సీట్లే వచ్చాయి..) ప్రజాస్వామ్య నైతికతపై తీవ్రమైన ప్రశ్నలు లేవనెత్తిందని ప్రొఫెసర్ సవ్యసాచి ఆ నివేదికలో అభిప్రాయపడ్డారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ 303 లోక్‌సభ సీట్లు గెలిచి సింగిల్ డిజిట్ అతిపెద్ద పార్టీగా అవతరించింది. మిత్రపక్షాల సీట్లతో కలిపి 353 కాగా.. రెండోసారి వరుసగా నరేంద్ర మోదీ నేతృత్వంలో ఎన్డీయే సర్కార్‌ను బీజేపీ ఏర్పాటు చేసింది. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేవలం 52 సీట్లతో సరిపెట్టుకుంది. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పేల్చిన ఆటంబాంబ్‌తో ఓట్ల దొంగతనం తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. గతేడాది ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో(ప్రత్యేకించి కర్ణాటక మహదేవ్‌పురలో లక్ష నకిలీ ఓట్లు), మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లను మోసం చేయడానికి బీజేపీతో ఎన్నికల కమిషన్‌తో కుమ్మక్కైందని..ఇప్పుడు బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా అదే వ్యూహాన్ని అమలు చేయడానికి ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపిస్తున్నారు.

# దేశానికి రక్షణగా.. 'మిషన్ సుదర్శన్ చక్ర'

న్యూఢిల్లీ

రక్షణ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకొంది. భారత్‌ను ఎలాంటి ముప్పు నుంచైనా రక్షించేందుకు వీలుగా మిషన్ సుదర్శన్ చక్రను ప్రధాని మోదీ ప్రకటించారు. వచ్చే పదేళ్లలో దేశీయ సాంకేతికతతో అభివృద్ధి చేయనున్న ఈ వ్యవస్థ కీలక ప్రదేశాలను కాపాడనుంది. ప్రతి పౌరుడు దీని కింద సురక్షితంగా ఉన్నట్లు భావిస్తారని ప్రధాని భరోసా ఇచ్చారు. మహాభారతంలోని శ్రీ కృష్ణుడి స్ఫూర్తితో ఈ నిర్ణయం తీసుకొన్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో దేశంలోని కీలకమైన మౌలిక వసతులను ముప్పు నుంచి రక్షించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో సాంకేతికత అభివృద్ధి విదేశాలపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గిస్తోందన్నారు. 2008 ముంబయి దాడులు సమీకృత భద్రతా ప్రణాళిక అవసరాలను పెంచాయన్నారు. దేశంపై దాడులు జరిగినప్పుడు మాత్రమే స్పందించేలా కాకుండా.. ముందే సంసిద్ధతతో ఉండాలన్నారు. పదేళ్ల క్రితం రక్షణరంగంలో స్వయంసమృద్ధిపై మన దేశం దృష్టిపెట్టిందని.. ఇప్పుడు దాని ఫలితాలను చూస్తోందని ప్రధాని మోదీ తెలిపారు. ప్రసంగం ముగిసిన అనంతరం ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాలలను కలిశారు. సుదర్శన్ చక్రను బహుళ అంచెల భద్రతా వ్యవస్థగా భావిస్తున్నారు. అత్యాధునిక నిఘా, సైబర్, పలు కీలక ప్రదేశాల రక్షణలు ఇందులో ఉండనున్నాయి. దీనిలో ప్రభుత్వ రక్షణ పరిశోధన సంస్థలు, ప్రైవేటు కంపెనీల భాగస్వామ్యం ఉండనుంది. ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమాన్ని ముందుకుతీసుకెళ్లేలా ఇది ఉండనుంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న సైబర్, హైబ్రీడ్ యుద్ధ తంత్రాలు, వెన్నుపోటు వ్యూహాల అమలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రధాని ప్రకటన రావడం గమనార్హం.

**ప్రధాని ప్రసంగంలోకి కీలక అంశాలు..**

"దేశంలో హైపవర్డ్ డెమోగ్రఫీ మిషన్‌ను అమలుచేయనున్నాం. దేశంలో అవకాశాలు చొరబాటుదారులు లాక్కోకుండా చూడటమే దీని లక్ష్యం. ముఖ్యంగా ఆదివాసీల భూములను చొరబాటుదారులు లక్ష్యంగా చేసుకొంటున్నారు. ఇకపై వారి ఆటలు సాగనీయం"

"రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 100 ఏళ్లుగా దేశానికి సేవ చేస్తోంది. వారి అంకితభావానికి నా సెల్యూట్"

"తూర్పు భారత్‌లో ప్రదేశాలను దేశంలోని మిగిలిన భాగాలతో సమానంగా అభివృద్ధి చేస్తాం"

"మన రైతులకు వ్యతిరేకంగా ఉండే ఎలాంటి విధానాలకైనా నేను ఓ గోడలా అడ్డం పడతాను"

"ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన కింద ప్రైవేటు రంగంలో మొదటి ఉద్యోగం తెచ్చుకొన్నవారికి రూ.15,000 అందజేస్తాం"

"మన వ్యాపారులు దేశీయ ఉత్పత్తులను బోర్డులపై రాసి ప్రదర్శించాలని కోరుకుంటున్నాను"



"సముద్రంలో సహజవనరులు, గ్యాస్, చమురు అన్వేషణకు వీలుగా నేషనల్ డీప్ వాటర్ ఎక్స్‌ప్లోరేషన్ మిషన్ ప్రారంభించనున్నాం"

"శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్ర దేశానికి గర్వకారణం. గగన్‌యాన్ మిషన్ కోసం భారత్ వేగంగా సిద్ధం అవుతోంది. భవిష్యత్తులో సొంతంగా స్పేస్ స్టేషన్ కూడా ఏర్పాటుచేసేందుకు ప్లాన్ చేస్తోంది"

**ప్రపంచ మార్కెట్‌ను పాలించాలి..**

**టారిఫ్‌ల వేళ మోదీ కీలక వ్యాఖ్యలు**

దేశవ్యాప్తంగా ప్రజలు 79వ స్వాతంత్ర్య వేడుకలు జరుపుకుంటున్నారు. ఈసందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఎర్రకోటపై జాతీయజెండాను ఆవిష్కరించారు. అమెరికా సుంకాల బెదిరింపుల నేపథ్యంలో పౌరులను ఉద్దేశిస్తూ మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. నాణ్యమైన ఉత్పత్తులతో ప్రపంచ మార్కెట్‌లో మన సామర్థ్యం నిరూపించుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. 'చరిత్రను లిఖించాల్సిన సమయం ఇది. మనం ప్రపంచ మార్కెట్‌ను పాలించాలి. ఉత్పత్తి ఖర్చులను తగ్గించుకోవాలి. నాణ్యమైన ఉత్పత్తులతో ప్రపంచ మార్కెట్‌లో మన సామర్థ్యం నిరూపించుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. తక్కువ ధర, అధిక నాణ్యత అని లక్ష్యంగా పెట్టుకోవాలి. ఆర్థిక స్వార్థం పెరుగుతోంది. మన లక్ష్యాలను చేరుకోవడానికి ముందుకుసాగాల్సిన సమయం ఇది' అని మోదీ పేర్కొన్నారు. మన శక్తిని ఇతరులను తక్కువ చేసి మాట్లాడటంలో వృథా చేయకూడదని సూచించారు. మనల్ని మనం బలోపేతం చేసుకోవడంపై దృష్టిసారించాలన్నారు. దేశంలోని వ్యాపారులు, దుకాణదారులు స్వదేశీ ఉత్పత్తుల అమ్మకాలపై దృష్టిపెట్టాలన్నారు. ప్రపంచం మన పురోగతిని గమనిస్తుందన్నారు. ప్రభుత్వ విధానాలతో మార్పులు అవసరమైతే తెలియజేయాలని పిలుపునిచ్చారు. రైతు వ్యతిరేక విధానాలను సహించేది లేదన్నారు. రైతులు మన ఆర్థిక వ్యవస్థకు ఎంతో తోడ్పడతారన్న మోదీ.. అన్ని సందర్భాల్లో వారికి అండగా నిలబడతానని హామీ ఇచ్చారు.

**అణు ఇంధనంలో ప్రైవేటు పెట్టుబడులు**

ఇంధనం విషయంలోనూ దేశాన్ని స్వయంసమృద్ధి వైపు నడిపించాల్సి ఉందని మోదీ పేర్కొన్నారు. సోలార్, గ్రీన్ హైడ్రోజన్ వైపు దేశం నడవాల్సి ఉందన్నారు. అణుఇంధనం వైపు కూడా దేశం వేగంగా అడుగులు వేస్తోందని తెలిపారు. అణు విద్యుత్‌లో ప్రైవేటు పెట్టుబడులను కూడా ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు. డీజిల్, పెట్రోల్ దిగుమతులపై రూ.లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నామని, కొత్త ఇంధనాల అభివృద్ధితో పెట్రోలియం దిగుమతులు తగ్గించాలనేది లక్ష్యమన్నారు. దిగుమతులు తగ్గితే స్వయంసమృద్ధి సాధ్యమని, నేడు ప్రపంచమంతా కీలక ఖనిజాల చుట్టే తిరుగుతోందన్నారు.

**స్వాతంత్ర్య ప్రసంగాల్లో.. మోదీ మరో రికార్డు**

79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ అరుదైన రికార్డు సొంతం చేసుకున్నారు. అత్యధిక సమయం స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం చేసిన ప్రధానిగా మోదీ ఘనత సాధించారు. ఈ రోజు జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం.. 103 నిమిషాల పాటు ఏకధాటిగా ప్రసంగించారు. గతేడాది ఇదే రోజున 98 నిమిషాల పాటు మాట్లాడారు.

**దేశ యువత కోసం రూ.లక్ష కోట్లతో కొత్త పథకం: ప్రధాని మోదీ**

దేశ యువత కోసం రూ.లక్ష కోట్లతో కొత్త ప్రణాళిక రూపొందించినట్లు ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన కింద అమలుచేయనున్నామని చెప్పారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికగా జాతినుద్దేశించి ప్రసంగించిన ప్రధాని.. ప్రైవేటు కంపెనీల్లో కొత్తగా చేరే ఉద్యోగులకు ప్రభుత్వం తరఫున నెలకు రూ.15వేలు అందించనున్నట్లు చెప్పారు.

**ఒకప్పుడు తిండిగింజల కోసం..**

"అనేక సవాళ్లు ఎదుర్కొన్న భారత్.. నేడు స్వయంసమృద్ధి దిశగా నడుస్తోంది. తిండిగింజల కోసం ఇబ్బందిపడిన దేశం.. నేడు ప్రపంచానికి ఎగుమతి చేస్తోంది. ప్రతి రంగంలోనూ స్వయంసమృద్ధి వైపు అడుగులు వేస్తోన్న భారత్, ఎన్ని ఇబ్బందులొచ్చినా వెనకడుగు వేసేదే లేదు" అని పీఎం స్పష్టం చేశారు.

**త్వరలో మేడ్ ఇన్ ఇండియా చిప్‌లు**

"స్వయంసమృద్ధి అంటే డాలర్లు, పౌండ్లు కాదు. సమున్నతంగా నిలబడటం. ఎగుమతి, దిగుమతులు, ఆదాయ వ్యయాలే స్వయంసమృద్ధి కాదు. మేకిన్ ఇండియా ఏంటో ఆపరేషన్ సిందూర్ చాటి చెప్పింది. భారత్‌లో తయారీ నినాదం రక్షణరంగంలో మిషన్ మోడ్‌లో పనిచేస్తోంది. భారత్ సమున్నత శక్తిగా ఎదుగుతోంది. ఇవాళ ప్రపంచం భారత్‌ను విస్మరించలేదు. టెక్నాలజీ కోసమో, సాయం కోసమో భారత్ ప్రపంచాన్ని అర్థించట్లేదు. సెమీ కండక్టర్లు సహా అనేక విషయాల్లో సొంత కాళ్లపై నిలబడుతోంది. 50–60 ఏళ్ల క్రితమే వీటి తయారీ ఆలోచన ఉంది. త్వరలో మేడ్ ఇన్ ఇండియా చిప్‌లు మార్కెట్‌ను ముంచెత్తనున్నాయి" అని మోదీ వివరించారు.

**జీఎస్టీలో కొత్త తరం సంస్కరణలు**

"అన్ని రంగాల్లో సంస్కరణలు తెస్తున్నాం. జీఎస్టీపై రాష్ట్రాలతో చర్చించి మార్పులు, చేర్పులు చేస్తుం. జీఎస్టీలో కొత్త తరం సంస్కరణలు దీపావళి లోపు వస్తాయి. సామాన్యులకు కొత్త జీఎస్టీ సంస్కరణలు దీపావళి కానుకగా ఇస్తాం. సామాన్యులపై భారాన్ని తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నాం" అని మోదీ పేర్కొన్నారు.

**సింధూ జలాలపై చర్చల ప్రసక్తే లేదు.. ఎర్రకోట వేదికగా ప్రధాని మోదీ**

ఎన్నో త్యాగాల ఫలితమే స్వాతంత్ర్య దినోత్సవమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇది 140 కోట్ల మంది సంకల్ప పండుగ అన్న ఆయన.. ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా ఎగిరే సమయమన్నారు. ఎర్రకోటపై వరుసగా 12వ సారి జాతీయజెండా ఎగురవేసిన అనంతరం జాతినుద్దేశించి ప్రసంగించిన మోదీ.. సమైక్య భావనతో దేశం ఉప్పొంగే సమయం ఇది అని అన్నారు.

ఆపరేషన్ సిందూర్‌తో సమాధానం..

"ఉగ్రవాదం మానవాళి మనుగడకే ముప్పు. పహల్గాంలో మతం పేరుతో దాడి చేసిన ఉగ్రవాదులకు గట్టి గుణపాఠం చెప్పాం. యావత్ దేశం ఆగ్రహంతో రగిలిపోయింది. దానికి సమాధానంగానే ఆపరేషన్ సిందూర్ చేపట్టి శత్రువును ఊహించని రీతిలో దెబ్బకొట్టాం. శత్రుమూకలను ఎప్పుడు ఎలా మట్టుబెట్టాలో సైన్యం నిర్ణయిస్తుంది. లక్ష్యం, సమయం ఎంచుకునే స్వేచ్ఛ త్రివిధ దళాలకే ఇచ్చాం. అణుబాంబు బెదిరింపులకు భారత్ భయపడదనే విషయాన్ని తేల్చి చెప్పాం. నీరు, రక్తం కలిసి ప్రవహించవని మళ్లీ చెబుతున్నా. సింధూ జలాల ఒప్పందంపై మరో మాట లేదు. వాటిని భారత భూభాగానికి మళ్లించాలన్న ఆలోచనలో మార్పు లేదు. నీటి కొరత ఉన్న ప్రాంతాలకు వాటిని తరలిస్తాం. వాటిపై సంపూర్ణాధికారం భారత్‌ది, భారత రైతులది మాత్రమే. ఆ ఒప్పందం పునరుద్ధరణ ఇక ఎప్పటికీ జరగదు. దీనిపై ఎప్పటికీ చర్చల ప్రసక్తే లేదు" అని ఎర్రకోట వేదికగా పాకిస్థాన్‌కు ప్రధాని మోదీ స్పష్టంచేశారు.

# బిజినెస్

## జూలై ఎగుమతుల్లో 7 శాతం వృద్ధి




ఎగుమతుల రంగం రెండు నెలల క్షీణతకు స్వస్తి పలికింది. జూలైలో ఎగుమతులు 7.29 శాతం వృద్ధితో 3,724 కోట్ల డాలర్లుగా (రూ.3.24 లక్షల కోట్లు) నమోదయ్యాయి. ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్, వజ్రాభరణాలు, ఫార్మా, కెమికల్స్ రంగాలు ఈ వృద్ధికి ఊతం ఇచ్చాయి. అదే సమయంలో వాణిజ్య లోటు మాత్రం 8 నెలల గరిష్ఠ స్థాయి 2,735 కోట్ల డాలర్లకు (రూ.2.38 లక్షల కోట్లు) దూసుకుపోయింది. గత ఏడాది నవంబరులో నమోదైన వాణిజ్య లోటు 3,177 కోట్ల డాలర్ల (రూ.2.76 లక్షల కోట్లు) తర్వాత నమోదైన గరిష్ఠ స్థాయి ఇదే. గురువారం వాణిజ్య శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం దిగుమతులు 8.6% వృద్ధితో 6,459 కోట్ల డాలర్లకు (రూ.5.62 లక్షల కోట్లు) చేరాయి. ట్రంప్ సుంకాల నేపథ్యంలోనూ భారత్–అమెరికా దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం పెరుగుతోంది. జూలైలో మన దేశం అమెరికాకు 801 కోట్ల డాలర్ల విలువైన సరుకులు ఎగుమతి చేసి,..ఆ దేశం నుంచి 455 కోట్ల డాలర్ల విలువైన సరుకులు దిగుమతి చేసుకుంది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే జూలైలో భారత ఎగుమతులు 19.94 శాతం పెరగగా, దిగుమతులు 13.78 శాతం పెరిగాయని కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి నాలుగు నెలల్లోనూ అమెరికాకు మన ఎగుమతులు 21.64 శాతం పెరిగి 3,353 కోట్ల డాలర్లకు చేరాయి. ఆ దేశం నుచి మన దేశానికి వచ్చే దిగుమతులూ 12.33 శాతం పెరిగి 1,741 కోట్ల డాలర్లకు చేరాయి.

## ఫుడ్ డెలివరీ రంగంలో కొత్త పోటీదారు




దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఫుడ్ డెలివరీ రంగంలోకి కొత్త పోటీదారు అడుగుపెట్టింది. బైక్ టాక్సీ సేవలకు పేరుగాంచిన రాపిడో, ఇప్పుడు రాపిడో ఓన్లీ అనే ప్రత్యేక ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ అనే యాప్‌ను ప్రారంభించింది.బుధవారం ఈ యాప్‌ను అధికారికంగా లాంచ్ చేస్తూ, తొలి దశలో బెంగళూరులో సర్వీసులు ప్రారంభిస్తున్నట్లు కంపెనీ ప్రకటించింది. ర్యాపిడో ఓన్లీ సేవలు ప్రారంభ దశలో బైరసంద్ర, తవరేకేరి, మడివాలా లేఅవుట్, హెూసూర్–సర్జాపుర రోడ్, కోరమంగళ ప్రాంతాల్లో టెస్టింగ్ రూపంలో అందుబాటులో ఉంటాయి. ఈ సేవలను అమలు చేయడానికి ర్యాపిడో ఙతీశ్రీఇ టెక్నాలజీస్ పేరుతో అనుబంధ సంస్థను ఏర్పాటు చేసింది.కంపెనీ ప్రకారం, ర్యాపిడో ఓన్లీ డెలివరీ ఛార్జీలు ప్రస్తుతం మార్కెట్‌లో అగ్రస్థానంలో ఉన్న జొమాటో, స్విగ్గీ కంటే సుమారు 15% తక్కువగా ఉంటాయి. అదేవిధంగా రెస్టారెంట్లపై ఎక్కువ కమీషన్ వసూలు చేయకుండా, స్థిరమైన తక్కువ ఫీజుతో సేవలను అందించనున్నట్లు తెలిపింది. ఘుజూఅఎశీ ాఝఅశ్రీఎ యాప్ ఇప్పటికే గూగుల్ ప్లే స్టోర్లో అందుబాటులో ఉంది. ర్యాపిడోకు ప్రస్తుతం ఉన్న 10 మిలియన్ వాహనాలను ఈ సేవలకు వినియోగించనుంది. సమయాన్ని, ఖర్చును తగ్గించేందుకు సమీప ప్రాంతాల ఆర్డర్లను మాత్రమే డ్రైవర్‌లకు కేటాయించే విధానం అమలు చేయనుంది.

# ఈటీఎఫ్ మార్గంలో కొత్త పెట్టుబడులు




దీర్ఘకాలంలో సంపదను సృష్టించాలనుకునే వారు ఎక్కువగా ఎంచుకునేది ఇదే. మదుపు చేసి, కొన్నాళ్లపాటు వేచి చూసే మదుపదురులు.. అప్పటికప్పుడే లాభాలు రావాలనుకునే ట్రేడర్లు అందరూ మంచి లాభాల కోసమే ప్రయత్నిస్తుంటారు. ఇటీవలి కాలంలో చాలామంది తమ అదృష్టాన్ని పరీక్షించు కుంటూ పెట్టుబడులు పెడుతున్నారు. కొత్త మదుపరులు నేరుగా ఈక్విటీల్లో మదుపు చేయాలంటే.. ఎంతో అవగాహన అవసరం. కాస్త అనుభవం వచ్చే వరకూ పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న మరో మార్గం ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్లు (ఈటీఎఫ్).కొవిడ్ అనంతరం భారతీయ మదుపరుల ఆలోచనా విధానం మారిందనే చెప్పొచ్చు. 2020లో దాదాపు 4 కోట్ల వరకూ ఉన్న డీమ్యాట్ ఖాతాలు.. 2025 నాటికి సుమారు 20 కోట్లకు చేరుకున్నాయి. మ్యూచువల్ ఫండ్లలో మదుపు చేస్తున్న వారి సంఖ్యా తక్కువేమీ కాదు. ఎప్పటికప్పుడు ఫండ్లలోకి పెద్ద మొత్తంలో పెట్టుబడులు ప్రవహిస్తున్నాయి. ఒకప్పుడు పెట్టుబడులు ప్రథమ శ్రేణి నగారాల నుంచే వచ్చేవి. ఇప్పుడు రెండు, మూడో శ్రేణి నగరాలు, చిన్న పట్టణాల నుంచీ మదుపరులు పెట్టుబడులు పెడుతున్నారు. ఈక్విటీ మార్కెట్లో హెచ్చుతగ్గుల ప్రభావం తగ్గించుకొని, మార్కెట్లో నిలదొక్కుకోవాలంటే.. కొత్త మదుపరులు నేరుగా ఈక్విటీల్లో మదుపు చేయకుండా ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్లను (ఈటీఎఫ్) పరిశీలించవచ్చు. ఈటీఎఫ్‌లు మ్యూచువల్ ఫండ్ల మాదిరిగానే పనిస్తాయి. కానీ, ఇవి స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదవుతాయి. సాధారణంగా చాలా ఈటీఎఫ్‌లు సూచీల ప్రామాణికంగానే పనిచేస్తాయి. వీటిని ఇండెక్స్ ఫండ్లుగానూ చెప్పొచ్చు. ఇందులో స్టాక్ మార్కెట్ ఆధారంగా, కొన్ని బాండ్ మార్కెట్, మరికొన్ని బంగారం ఇండెక్స్ ఆధారంగా ఉంటాయి. సూచీల ఆధారంగా పనిచేస్తాయి.. కాబట్టి, ఫండ్లు అన్నీ దాదాపుగా ఒకే విధమైన రాబడినిస్తాయి. ఉదాహరణకు నిఫ్టీ 50 ఇండెక్స్ ఈటీఎఫ్‌నే తీసుకుంటే.. నిఫ్టీ సూచీలోని 50 షేర్లలోని నిష్పత్తి ప్రకారం ముదుపు చేస్తుంది. అంటే, నిఫ్టీ సూచీ ఇచ్చే రాబడులను ఈ ఫండ్ ప్రతిబింబిస్తుంది. బీఎస్ఈ 500 ఈటీఎఫ్.. 500 కంపెనీల్లో మదుపు చేస్తుంది. అంటే, ఈ 500 కంపెనీలను ఎంచుకునే బదులు బీఎస్ఈ 500 ఈటీఎఫ్‌లో మదుపు చేస్తే చాలన్నమాట. ఈటీఎఫ్‌లో మదుపు చేయడం ద్వారా నేరుగా ఈక్విటీ మార్కెట్ లాభాలను సొంతం చేసుకునే అవకాశం ఉంటుంది. ఈటీఎఫ్‌లు స్టాక్ ఎక్స్ఛేంజీల్లో ట్రేడ్ అవుతాయి. కాబట్టి, ఎప్పుడు కావాలంటే అప్పుడు కొనొచ్చు. విక్రయించొచ్చు. పైగా తక్కువ ఖర్చుతో ఈక్విటీల్లో మదుపు చేసే వీలు కల్పిస్తాయి. మీ డీమ్యాట్ ఖాతా నుంచి లావాదేవీలు నిర్వహించుకోవచ్చు. కొత్త మదుపరులు తమ పెట్టుబడుల్లో వైవిధ్యం ఉండేలా చూసుకునేందుకు వీటిని వినియోగించుకోవచ్చు. నేరుగా ఈక్విటీల్లో మదుపు చేస్తే వచ్చే నష్టభయం వీటిలో అంతగా ఉండదు.

# ఎనిమిది నెలల గరిష్టానికి వాణిజ్య లోటు



భారతదేశ ఎగుమతుల కంటే దిగుమతులు ఎక్కువగా ఉండటంతో వాణిజ్య లోటు అమాంతం పెరిగింది. ప్రస్తుత ఏడాది జులైలో సరుకుల ఎగుమతులు 7.29 శాతం పెరిగి 37.24 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. గతేడాది ఇదే కాలంలో 34.71 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. కాగా.. గడిచిన జులైలో దిగుమతులు 8.6 శాతం పెరిగి 64.59 బిలియన్ డాలర్లకు చేరాయి. గతేడాది జులైలో 59.49 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. గడిచిన నెలలో ఎగుమతుల కంటే దిగుమతులు ఎక్కువగా ఉండటంతో వాణిజ్య లోటు 27.35 బిలియన్లకు పెరిగింది. ఇది 8 నెలల గరిష్ఠ స్థాయి కావడం గమనార్హం. 2024 ఇదే జులైలో 24.77 బిలియన్ల లోటు చేసుకుంది.జూన్ 2025లోని 35.14 బిలియన్ల డాలర్ల ఎగుమతులతో పోల్చితే జులైలో పెరిగాయి. ఇందుకు ప్రధానంగా ఎలక్ట్రానిక్స్, ఫార్మాస్యూటికల్స్, ఇంజనీరింగ్ గూడ్స్, సముద్ర ఉత్పత్తులు, మాంసం, డైరీ ఉత్పత్తులు మద్దతును అందించాయని వాణిజ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ రంగాల్లో బలమైన పనితీరు ఎగుమతులను పెంచిందని పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి జులైలో కాలంలో సరుకుల ఎగుమతులు 3.07 శాతం పెరిగి 149.2 బిలియన్ డాలర్లుగా చోటు చేసుకున్నాయి. దిగుమతులు 5.36 శాతం పెరిగి 244.01 బిలియన్ డాలర్లుగా చోటు చేసుకున్నాయి. దీంతో ఈ కాలంలో వాణిజ్య లోటు 94.81 బిలియన్ డాలర్లకు చేరింది. అమెరికా అధిక టారిఫ్‌లు ప్రస్తుత, వచ్చే మాసాల్లో ఎగుమతులపై తీవ్ర ప్రభావం చూపనున్నాయని నిపుణులు సహా ఆ పరిశ్రమ వర్గాలు తీవ్ర ఆందోళనలో ఉన్న విషయం తెలిసిందే.

# స్పోర్ట్స్

## ప్రతీకారం తీర్చుకున్న టీమిండియా..

# ఆస్ట్రేలియా గడ్డపై సిరీస్ కైవసం



భారత ఏ మహిళల క్రికెట్ జట్టు ఆస్ట్రేలియా గడ్డపై సంచలనం సృష్టించింది. మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలుండగానే 2–0 తేడాతో కైవసం చేసుకుంది. తద్వారా ఈ సిరీస్‌కు ముందు టీ20 సిరీస్‌లో (ఆసీస్ చేతిలోనే) ఎదురైన క్లీన్ స్వీప్ (0–3) పరాభవానికి ప్రతీకారం తీర్చుకుంది. బ్రిస్బేన్ వేదికగా ఇవాళ (ఆగస్ట్ 15) జరిగిన రెండో వన్డేలో భారత్ 2 వికెట్ల తేడాతో ఆసీస్‌ను మట్టికరిపించింది. దీనికి ముందు ఇదే వేదికగా జరిగిన తొలి వన్డేలోనూ భారత్ ఇదే తరహాలో ఆసీస్‌పై విజయం సాధించింది. రెండో వన్డేలో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన ఆసీస్.. అలైస్సా హీలీ (91), కిమ్ గార్త్ (41 నాటౌట్) సత్తా చాటడంతో నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 265 పరుగులు చేసింది. భారత బౌలర్లలో మిన్ను మణి (10–1–46–3), సైమా ఠాకోర్ (8–1–30–2) ఆసీస్ బ్యాటర్లను ఇబ్బంది పెట్టారు. రాధా యాదవ్, టైటాస్ సాధు, ప్రేమా రావత్, తనుజా కన్వర్ తలో వికెట్ తీశారు. అనంతరం 266 పరుగుల లక్ష్య ఛేదనకు దిగిన భారత్.. మరో బంతి మాత్రమే మిగిలుండగా 8 వికెట్లు కోల్పోయి విజయాన్ని అందుకుంది. 193 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి ఓటమి దిశగా సాగుతున్న దశలో తనూజా కన్వర్ (50), పేమా రావత్ (32 నాటౌట్) అద్భుతమైన పోరాటపటిమ కనబర్చి భారత్‌ను గెలిపించారు. అంతకుముందు యస్తికా భాటియా (66), కెప్టెన్ రాధా యాదవ్ (60) అర్ధ సెంచరీలతో రాణించారు. ఆసీస్ బౌలర్లలో జార్జియా, యామీ ఎడ్గర్, హేవర్డ్ తలో 2 వికెట్లు తీయగా.. కిమ్ గార్త్ ఓ వికెట్ దక్కించుకుంది. ఈ సిరీస్‌లో నామమాత్రపు మూడో వన్డే ఇదే వేదికగా ఆగస్ట్ 17న జరుగనుంది. ఈ మ్యాచ్ అనంతరం భారత్ ఆసీస్‌తోనే ఓ అనధికారిక టెస్ట్ మ్యాచ్ కూడా ఆడనుంది. ఈ మ్యాచ్ ఆగస్ట్ 21న ప్రారంభమవుతుంది.

## చప్పగా ప్రారంభమైన విండీస్ క్రికెట్ పండగ.. విధ్వంసకర వీరులున్నా మెరుపుల్లేవు!




కరేబియన్ ప్రీమియర్ లీగ్ 2025 ఎడిషన్ భారతకాలమానం ప్రకారం ఇవాళ (ఆగస్ట్ 15) తెల్లవారు జామున ప్రారంభమైంది. ఆరంభ మ్యాచ్‌లో ఆంటిగ్వా అండ్ బార్బుడా ఫాల్కన్స్, సెయింట్ కిట్స్ అండ్ నెవిస్ పేట్రియాట్స్ జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్ ఎలాంటి మెరుపులు లేకుండా చప్పగా సాగింది. ఇరు జట్లలో విధ్వంసకర బ్యాటర్లున్నా ఒక్కరూ బ్యాట్‌ను ఝులిపించలేదు. బౌలర్ల ఆధిపత్యం నడుమ సాగిన ఈ మ్యాచ్‌లో పేట్రియాట్స్‌పై ఫాల్కన్స్ 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఫాల్కన్స్.. వకార్ సలాంఖిల్ (4–0–22–4), నసీం షా (3.1–0–20–2), ఫజల్ హక్ ఫారూకీ (4–0–30–2), కైల్ మేయర్స్ (2–0–12–1) ధాటికి 17.1 ఓవర్లలో 121 పరుగులకే ఆలౌటైంది. ఫాల్కన్స్ ఇన్నింగ్స్‌లో కరీమా గోరె (61) ఒక్కడే అర్ధ సెంచరీతో రాణించాడు. ఇతను కూడా రాణించకపోయుంటే ఫాల్కన్స్ 100 పరుగుల లోపే ఆలౌటయ్యేది. ఫాల్కన్స్ జట్టులో రకీమ్ కార్న్‌వాల్, బెవాన్ జాకబ్స్, ఫేబియన్ అలెన్, షకీబ్ అల్ హసన్ లాంటి విధ్వంసకర బ్యాటర్లున్నా ఒక్కరూ బ్యాట్ ఝులిపించలేకపోయారు. అనంతరం స్వల్ప లక్ష్య ఛేదనకు దిగిన పేట్రియాట్స్ 15 ఓవర్లలోనే 4 వికెట్లు కోల్పోయి విజయతీరాలకు చేరింది. పేట్రియాట్స్ బ్యాటర్లు తలో చేయి వేసి తమ జట్టును గెలిపించుకున్నారు. ఎవిన్ లూయిస్ 25, ఆండ్రీ ఫ్లెచర్ 19, కైల్ మేయర్స్ 15, అలిక్ అథనాజ్ 37 నాటౌట్, జేసన్ హెూల్డర్ 18 నాటౌట్ పరుగులు చేశారు. విధ్వంసకర బ్యాటర్ రిలీ రొస్సో డకౌటై నిరాశపరిచాడు. ఈ జట్టులో కూడా అందరూ మెరుపు వీరులే ఉన్నా ఒక్కరు కూడా స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేదు. ఫాల్కన్స్ బౌలర్లలో కార్న్‌వాల్ 2, ఘజన్‌ఫర్, మెక్‌కాయ్ తలో వికెట్ తీశారు.

## 'యాడ్స్ చేయడానికే పనికివస్తారు.. కోచ్‌ల మాట అస్సలు వినరు'



పాకిస్తాన్ స్టార్ క్రికెటర్లు బాబర్ ఆజం మహ్మద్ రిజ్వాన్‌లపై విమర్శల వర్షం కురుస్తోంది. గత కొన్ని నెలలుగా వీరిద్దరి చెత్త ఆట తీరే ఇందుకు కారణం. స్థాయికి తగ్గట్లు ఆడటంలో విఫలమవుతున్న బాబర్, రిజ్వాన్ జట్టు పరాజయాలకు పరోక్ష కారణం అవుతున్నారు. వన్డే వరల్డ్‌కప్ 2023, టీ20 ప్రపంచకప్–2024, ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ–2025లో బాబర్, రిజ్వాన్ వైఫల్యాల కారణంగా పాక్ భారీ మూల్యమే చెల్లించాల్సి వచ్చింది. 2023, 2024 ప్రపంచకప్ టోర్నీల తర్వాత బాబర్ ఆజం కెప్టెన్ పదవికి రాజీనామా చేయగా.. రిజ్వాన్ సారథిగా ఎంపికయ్యాడు.

### టీ20ల నుంచి ఉద్వాసన

అయితే, ఆ తర్వాత కొన్నాళ్లకే టీ20 జట్టు నుంచి బాబర్‌తో పాటు రిజ్వాన్‌ను తప్పించిన పాక్ క్రికెట్ బోర్డు యాజమాన్యం.. సల్మాన్ ఆఘాకు పగ్గాలు అప్పగించింది. ఇక వన్డేల్లోనూ బాబర్– రిజ్వాన్ జోడీ ఫెయిల్ అవుతోంది. తాజాగా వెస్టిండీస్‌తో మూడో వన్డేల్లో వీరిద్దరు చెత్త ప్రదర్శన కనబరిచారు. ఆతిథ్య విండీస్ విధించిన 295 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో బాబర్ ఆజం 23 బంతులు ఎదుర్కొని కేవలం 9 పరుగులే చేయగా.. కెప్టెన్ రిజ్వాన్ తొలి బంతికే డకౌట్‌గా వెనుదిరిగాడు. వీరితో పాటు మిగతా ఆటగాళ్లు కూడా విఫలం కావడంతో 92 పరుగులకే ఆలౌట్ అయిన పాకిస్తాన్.. ఏకంగా 202 పరుగుల తేడాతో ఘోర ఓటమిని చవిచూసింది. 34 ఏళ్ల తర్వాత వన్డే సిరీస్‌ను 1–2తో వెస్టిండీస్‌కు కోల్పోయింది.

### యాడ్స్ చేయడానికే పనికివస్తారు

ఈ నేపథ్యంలో మాజీ క్రికెటర్ బసిత్ అలీ బాబర్ ఆజం, మహ్మద్ రిజ్వాన్‌ల ఆట తీరుపై మండిపడ్డాడు. "కెరీర్ ఆరంభంలో ఎంతో గొప్పగా ఆడిన వీరిద్దరు.. ఇప్పుడు స్థాయికి తగ్గట్లు ఆడటంలో విఫలమవుతున్నారు. వాళ్లు కేవలం యాడ్స్ చేయడానికే పనికివస్తారు. వాళ్లను అలా వదిలేస్తేనే మంచిదేమో!.. కోచ్‌ల మాట వినరు. బ్యాటింగ్ కోచ్‌లు ఏదైనా చెప్తే.. విన్నట్లు నటిస్తారంతే. పోనీ.. ఇంజమామ్ ఉల్ హక్, యూసఫ్, యూనిస్ ఖాన్ లాంటి వాళ్లు సలహాలు ఇస్తేనైనా బాగుపడతారనుకుంటే.. అందుకు బాబర్, రిజ్వాన్ అందుకు అస్సలు సమ్మతించరు. ఎవరు ఏం చెప్పినా వారు చెవినపెట్టరు" అంటూ బసిత్ అలీ ఆగ్రహం వ్యక్తం చేశాడు.



## బ్లాక్ డ్రెస్సులో కుర్రకారుని పిచ్చెక్కిస్తున్న దిశా పటానీ

తన హాట్ గ్లామర్‌తో కుర్రకారును ఎప్పటికప్పుడు ఆకర్షిస్తూనే ఉండే హీరోయిన్‌లలో దిశా పటానీ ఒకరు. తన మూవీకి సంబంధించిన అప్‌డేట్‌లతో పాటు తన ఫొటోషూట్‌లను అభిమానులతో సోషల్ మీడియాలో అప్పుడప్పుడు పంచుకుంటుంది ఈ అమ్మడు. ఇవి చూసి ఫ్యాన్స్ పిచ్చిక్కిపోవడమే కాకుండా.. వైరల్ చేస్తుంటారు. ఇదిలావుంటే తాజాగా ఈ అమ్మడు బ్లాక్ డ్రెస్‌లో తాజాగా ఫొటోలను పంచుకుంది. ఈ డ్రెస్‌లో తన గ్లామరస్ పోజులతో కుర్రకారు హృదయాలను కొల్లగొడుతోంది. కాగా ఇందుకు సంబంధించిన ఫొటోలను మీరు కూడా చూసేయండి.



## బెల్లంకొండ, అనుపమ హర్రర్ సినిమా టీజర్ ఎలా ఉంది?

బెల్లంకొండ సాయి శ్రీనివాస్ కొత్త సినిమా 'కిష్కింధపురి' టీజర్‌ను విడుదల చేశారు. కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తుంది. మిస్టరీ అండ్ హారర్ థ్రిల్లర్ మూవీగా 'కిష్కింధపురి' రానుంది. ఇటీవల విడుదలైన ఈ సినిమా గ్లింప్స్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు రిలీజైన టీజర్ కూడా అంతే స్థాయిలో అలరించేలా ఉంది. అర్చన సమర్పణలో సాహు గారపాటి నిర్మిస్తున్న ఈ సినిమా ఈ ఏడాది సెప్టెంబర్ 12న విడుదల కానుంది. అలాగే బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా 'హైందవ' అనే మూవీ రూపొందుతోంది. లుధీర్ బైరెడ్డి దర్శకత్వంలో మహేశ్ చందు ఈ సినిమాను నిర్మిస్తున్నారు. నాలుగువందల ఏళ్ల క్రితం నాటి గుడి నేపథ్యంలో ఈ సినిమా కథనం సాగుతుందట. ఈ రెండు సినిమాలు కూడా ఫారెస్ట్ ఎపిసోడ్స్ నేపథ్యంలోనే కొనసాగనున్నాయని తెలుస్తోంది.

## 'సంక్రాంతికి వస్తున్నాం' తర్వాత హిట్ కాంబినేషన్‌లో సినిమా


ఈ ఏడాదిలో 'సంక్రాంతికి వస్తున్నాం' వంటి బ్లాక్‌బస్టర్ మూవీ తర్వాత వెంకటేష్ కొత్త సినిమాను ప్రారంభించారు. నేడు దర్శకుడు త్రివిక్రమ్‌తో వెంకీ సినిమా షూటింగ్ ప్రారంభమైంది. తాజాగా కొబ్బరికాయ కొట్టి షూటింగ్ ప్రారంభించారు. మరికొద్దిరోజుల్లోనే రెగ్యులర్ షూటింగ్ కూడా మొదలు కానుంది. వెంకటేశ్, త్రివిక్రమ్ కాంబినేషన్‌లో ఇప్పటికే రెండు సినిమాలు వచ్చాయి. నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరిలకు త్రివిక్రమ్ రైటర్‌గా పనిచేసిన విషయం తెలిసిందే. అయితే, ఈసారి త్రివిక్రమ్ దర్శకత్వంలోనే వెంకీ నటిస్తున్నారు. ఇందులో హీరోయిన్స్‌గా త్రిష, రుక్మిణీ వసంత్, నిధి అగర్వాల్, మీనాక్షి చౌదరి పేర్లు పరిశీలనలో ఉన్నాయి. వారిలో ఇద్దరు నటించనున్నారు. హారిక అండ్ హాసినీ క్రియేషన్స్ పై ఎస్.రాధాకృష్ణ నిర్మించనున్న ఈ మూవీ వచ్చే ఏడాది సమ్మర్‌లో విడుదల కానుంది. వెంకటేష్ చేతిలో చాలా సినిమాలు ఉన్నాయి. మీనాతో కలిసి ఓ సినిమా (దృశ్యం 3) చేయనున్నారు. 'సంక్రాంతికి వస్తున్నాం' తర్వాత అనిల్ రావిపూడి దర్వకత్వంలోనే మరో సినిమా ఉంది. ఈ చిత్రాలతో పాటు మెగాస్టార్ చిరంజీవి మూవీలో అతిథి పాత్రలో కనిపించనున్నారు. ఇక అనిల్ రావిపూడి దర్శకత్వంలోనే వెంకటేష్ చేయబోయే సినిమా 'సంక్రాంతికి వస్తున్నాం' సీక్వెల్ 'మళ్లీ సంక్రాంతికి వస్తున్నాం' కూడా ఉంది. ఇలా వరుస సినిమాలతో ఆయన ఫుల్ బిజీగా ఉన్నారు.



## రూ.84 కోట్ల లగ్జరీ ఇల్లు కొన్న హీరోయిన్.. రేంజ్ మాములుగా లేదుగా..

ప్రస్తుతం బాలీవుడ్ ఇండస్ట్రీలోని అగ్ర హీరోయిన్లలో ఆమె ఒకరు. తక్కువ సమయంలోనే హిట్ చిత్రాల్లో నటించిన ఈ అమ్మడు.. ఇటీవలే లగ్జగీ పెంట్ హౌస్ కొనుగోలు చేసినట్లు సమాచారం. ఆమె మరెవరో కాదండి.. హీరోయిన్ కృతి సనన్. మిమి సినిమాకుగానూ ఉత్తమ నటిగా జాతీయ చలనచిత్ర అవార్డ్ అందుకుంది. ఈ ఒక్క సినిమా ఆమె కెరీర్ ను మలుపు తిప్పింది. దీంతో హిందీ సినిమా ప్రపంచంలోని స్టార్ హీరోయిన్లలో ఆమె ఒకరిగా నిలిచింది. తాజాగా ఈ అమ్మడు ముంబైలోని నాగరిక పాలి హిల్ ప్రాంతంలో సముద్రానికి ఎదురుగా ఉన్న డ్యూప్లెక్స్ పెంట్‌హౌస్‌ను కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. నివేదికల ప్రకారం కృతి సనన్ కొనుగోలు చేసిన రెసిడెన్షియల్ టవర్‌లోని ఈ లగ్జరీ పెంట్‌హౌస్‌ను రూ. 78.20 కోట్లు అని తెలుస్తోంది. ది ఎకనామిక్ టైమ్స్ ప్రకారం కృతి కొత్త ఇల్లు 14వ , 15వ అంతస్తులలో విస్తరించి ఉంది. ఇది 6,636 చదరపు అడుగుల వైశాల్యం కలిగి ఉంది. పై అంతస్తుతో పాటు 1,209 చదరపు అడుగుల టెర్రస్ కూడా ఉంటుంది. చదరపు అడుగు ధర దాదాపు రూ. 1.18 లక్షలు. ఈ ఒప్పందంలో 6 కార్ పార్కింగ్ స్లాట్లు కూడా ఉన్నాయి. ఈ డీల్ కోసం కృతి సనన్ రూ.3.91 కోట్ల స్టాంప్ డ్యూటీ, %+ూ%, ఇతర ఛార్జీలతో సహా మొత్తం రూ.84.16 కోట్లకు పైగా చెల్లించింది. అరేబియా సముద్రానికి దగ్గరగా కృతి కొనుగోలు చేసిన ఇల్లు ఉన్నట్లు సమాచారం. కృతి సనన్ రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడి పెట్టడం ఇదే మొదటిసారి కాదు. 2023లో అలీబాగ్‌లో 2,000 చదరపు అడుగుల ప్లాట్‌ను కొనుగోలు చేసింది. అమితాబ్ బచ్చన్ కూడా ఇక్కడ ఒక ప్లాట్‌ను కొనుగోలు చేశారు. మీడియా నివేదికల ప్రకారం కృతి 2024లో బాంద్రా వెస్ట్‌లో 4-%దీఎఖ% అపార్ట్‌మెంట్‌ను కొనుగోలు చేసింది, దీని విలువ రూ. 35 కోట్లు. ఇక సినిమాల విషయానికి వస్తే.. కృతి సనన్ ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వంలో ధనుష్ తో కలిసి 'తేరే ఇష్క్ మే' సినిమాలో కనిపించనుంది.






## హిందుస్థాన్ కోసం మళ్లీ పోరాడదాం.. సన్నీడియోల్ 'బోర్డర్ 2' ఫస్ట్ లుక్ రిలీజ్

గదర్ 2తో బ్లాక్ బస్టర్ అందుకున్న బాలీవుడ్ నటుడు సన్నీడియోల్ ఇప్పుడు మరో బ్లాక్ బస్టర్ సినిమాకు సీక్వెల్‌ను తీస్తున్న విషయం తెలిసిందే. ఆయన ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం బోర్డర్ 2. ఈ సినిమాకు సినిమాకు అనురాగ్?సింగ్? దర్శకత్వం వహించనుండగా.. భూషణ్?కుమార్?, కృష్ణన్?కుమార్?, జేపీదత్తా, నిధిదత్తా కలిసి నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో వరుణ్ ధావన్, దిలిజిత్ దోసాంజే, అహాన్ శెట్టి, సోనమ్ బజ్వా తదితరులు కీలక పాత్రల్లో నటించబోతున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం వచ్చే ఏడాది జనవరి 22న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే నేడు ఇండిపెండెన్స్ డేని పురస్కరించుకొని మూవీ నుంచి ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ ఫస్ట్ లుక్‌లో సన్నీ డియోల్ గన్ పట్టుకుని శత్రువులను కాల్చుతున్నట్లు కనిపిస్తుంది. "మళ్ళీ ఒకసారి మన హిందుస్థాన్ కోసం పోరాడదాం" అంటూ ఈ పోస్టర్‌కి క్యాప్షన్ ఇచ్చాడు సన్నీ.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com